ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం, జూన్ 23, 2014

ఇరవయ్యవ సమావేశము, సంపుటము I, నంబరు. 1

జయనామ సం. జ్యేష్ఠ బ 11.

**MONDAY, THE 23RD JUNE, 2014**

**TWENTIETH SESSION, VOLUME I, NO.1**

**2ND ASHADH, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **మార్షల్** | : | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## సోమవారం,   జూన్  , 2014

## అధికార నివేదిక

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం –  వాయిదా తీర్మాన అనుమతి గురించి .
2. సభా కార్యక్రమం – ప్రకటన.
3. సభా సమక్షంలో ఉంచే పత్రం.
4. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ.

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## 2014, జూన్ 23వ తేది, సోమవారం
## ఇరవయ్యవ సమావేశము మొదటి రోజు
**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

మిస్టర్ ఛైర్మన్ ః సభ్యులందరికీ నమస్కారములు. సభ్యులకు స్వాగతం, సుస్వాగతం. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి అందరం కలిసి ముందుకు పోదాం. నూతన రాష్ట్ర మొదటి సమావేశం ఇది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, Andhra Pradesh Re-organisation Act, 2014 వచ్చిన తరువాత యాక్చ్యువల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం bifurcate కావడం అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా ఏర్పడడం, ఆ విధంగా ఏర్పడిన తరువాత రెండు రాష్ట్రాల శాసన సభలు, అలాగే శాసన పరిషత్తు కూడా రెండుగా ...

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. అంతా మారినట్లు మాకు కనబడుతోంది. ఎవరెవరు మారారో, ఎటునుండి మారారో చెబితే మాకు అర్థమవుతుంది. లేకపోతే confusing గా ఉంటుంది. I am not blaming anybody.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, మా పార్టీ నుండి అయితే ఎవరూ అటు, ఇటు మారలేదు. బహుశా ఎవరన్నా మారి ఉంటే గౌరవ సభ్యుల పార్టీ నుండే మారుంటారు. డీటైల్స్ సర్క్యులేట్ చేస్తే బాగుంటుంది. ఏదేమైనప్పటికీ, గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని విధాన పరిషత్తు సచివాలయం ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఆన్ రికార్డు ఎవరు మారారు, ఆఫ్ ది రికార్డు ఎవరు మారారని తెలుసుకునే హక్కు సభ్యులకు ఉంది కాబట్టి ఆ వివరాలను తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః వెంకట్రావు గారూ.. ఇప్పుడు ఆ విషయాలు ఎందుకు? కొత్త రాష్ట్రంలో ఇది మొదటి రోజు మొదటి సమావేశం. రెండు మంచి మాటలతో ప్రారంభిద్దామనే ఉద్దేశ్యం. వాటి గురించి తరువాత మాట్లాడుకుందాం.

SRI PALADUGU VENKAT RAO ః When the House started.....

MR. CHAIRMAN : It is not the appropriate time. Venkat Rao garu, please, take your seat.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, ఇంతకు ముందు విడిపోయిన చాలా రాష్ట్రాలలో ఒక రాష్ట్రానికే కౌన్సిల్ ఉండేది. మరొక రాష్ట్రానికి కౌన్సిల్ లేని సందర్భం ఉంది. కాని, ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి రెండు రాష్ట్రాలుగా ఏర్పడిన తరువాత రెండు రాష్ట్రాలలోనూ శాసన పరిషత్తులు ఏర్పడ్డాయి. దానిలో భాగంగానే ఈనాడు ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రప్రథమంగా మీట్

కావడం జరిగింది. అయితే, అనుకోకుండా ఛైర్మన్ గారు ఇటు (ఆంధ్ర రాష్ట్రం వైపు) వచ్చారు. డెప్యూటీ ఛైర్మన్ గారు అటు (తెలంగాణ వైపు ) వెళ్లారు. ఏదేమైనప్పటికీ, మనందరమూ ఈరోజు కలిసే అవకాశం వచ్చింది. ముఖ్యంగా, లెజిస్లేటివ్ కౌన్సిల్ అంటే పెద్దల సభ అని అందరికి తెలుసు. గలాటాలకు తక్కువ సమయాన్ని, డిస్కషన్స్‌కు ఎక్కువ సమయాన్ని కేటాయించుకుంటే, ఫ్రూట్‌ఫుల్‌గా డిస్కషన్స్ జరగడం ద్వారా ఈనాడు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చు. AP Re-organisation Act, 2014 వచ్చిన తరువాత దానిలో ఉన్న impactను చూస్తే ఎక్కువ ఆంధ్రప్రదేశ్‌కే అన్యాయం జరిగినట్లుగా కన్పిస్తోంది. ఆ అన్యాయాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత ఒకవైపు ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, కౌన్సిల్ యొక్క సహకారం కూడా అవసరముంటుంది. అందుచేత, దానికి సంబంధించి ఏవైనా ఇష్యూలు వచ్చినప్పుడు కౌన్సిల్లో ఏకగ్రీవంగా ఆమోదింపచేసుకుంటే తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. అందుచేత, on behalf of the Government, I request all the Members to co-operate with the Government in order to develop new State into Swarna Andhra Pradesh. Thank you very much.

(హర్షధ్వానాలు)

**ANNOUNCEMENTS**

MR CHAIRMAN: There are four announcements.

1. I have to acquaint the House that on 21st June, 2014, the Governor was pleased to Address the Members of both the Houses of Legislature and a true copy of the Address has been laid on the Table of the House.

2. I am to announce to the House that the Hon'ble Chief Minister has nominated Sri Yanamala Ramakrishnudu, Minister for Finance and Legislative Affairs as the Leader of the House in the Andhra Pradesh Legislative Council.

3. I am to announce to the House that I have received a communication from the President, Andhra Pradesh Congress Committee that Sri C. Ramachandraiah, M.L.C, has been chosen as the Leader of Congress Party in Andhra Pradesh Legislative Council. I recognize Indian National Congress Party in the Legislative Council and its Leader Sri C. Ramachandraiah as the Leader of Opposition in the House.

4. I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 2 P.M. today.

Now, we will take-up Item No.I.

**PAPER TO BE PLACED ON THE TABLE**:

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 21st June, 2014.

Now, we will take-up Item No.II.

**MOTION ON ADDRESS BY THE GOVERNOR**:

MR. CHAIRMAN: Now, I request Sri S.V. Satish Kumar Reddy to move the Motion of Thanks on Governor's Address to be seconded by Smt. Nannapaneni Rajakumari.

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twentieth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 21-06-2014."

SRI S.V.SATISH KUMAR REDDY : Chairman Sir, I bag to move:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twentieth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 21-06-2014."

MR. CHAIRMAN: Motion moved.

(Then the Address was mooted for discussions.)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, 21.06.2014 వ తేదీన శాసన పరిషత్తు సభ్యులనుద్దేంచి గవర్నర్ గారు దయతో చేసిన ప్రసంగానికి ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు 20 వ సమావేశానికి హాజరైన సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతలు కలిగి ఉన్నారని చెప్పి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా, 10 సంవత్సరాల తరువాత తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారంలో రావడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసినటువంటి అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాల మీద పోరాటం చేశాం. ఎన్నో అవినీతి కార్యక్రమాలపైన పోరాటం చేశాం. అప్రజాస్వామ్య విధానాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటి మీద అలుపెరుగని పోరాటాన్ని తెలుగుదేశం పార్టీ తరఫున మేమందరం చేశాం. ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తీరు, Residuary State of Andhra Pradeshకు ఉన్నటువంటి ఇబ్బందులు, ఈ రాష్ట్రాన్ని గట్టుకు చేర్చగల సామర్థ్యం ఉన్న నాయకుడు మొదలైనవన్నీ ఈ ఎన్నికలలో చర్చనీయాంశాలుగా మారాయి. ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్న తరువాత ప్రజలందరిలో ఈ రాష్ట్ర పరిస్థితులను సరిదిద్దడానికి ఒక మంచి నాయకుడు కావాలనే ఒక ఆకాంక్ష వచ్చింది. వారికున్నటువంటి ఆకాంక్షలలో ఈ రాష్ట్రాన్ని కాపాడగల సామర్థ్యం ఒకే ఒక్కడికి ఉంది. ఆ ఒకే ఒక్కడు నారా చంద్రబాబునాయుడు గారని, ఆయనే ఈ రాష్ట్రాన్ని సరిదిద్ద గలరనే దృఢ నమ్మకంతో ఈ రోజు మా పార్టీని గెలిపించిన ప్రజలందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీరు గమనించినట్లయితే, గడచిన 10 సంవత్సరాలు కూడా ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, ఎన్నో దోపిడీలు, ఏ స్కీం పెట్టినా ప్రతి ఒక్క స్కీం వెనుక ఒక స్కాం అనే విధంగా ప్రభుత్వం నడిచింది. కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారు. కొన్ని వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ప్రజాభివృద్ధి కోసం కేటాయిస్తే ఒక్క కార్యక్రమం కూడా సవ్యంగా ప్రజలకు చేరువ కాలేకపోయింది. జల యజ్ఞం ధన యజ్ఞంగా మారింది. దాదాపు కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం ఖర్చు పెట్టినప్పటికీ అదనంగా కొన్ని ఎకరాలకు కూడా సాగునీటిని అందించడంకాని, వ్యవసాయానికి అనుకూలంగా మలిచే పరిస్థితులుకాని లేకుండా పోయాయి. ఈ పరిస్థితులన్నింటిని చూసి, ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలన్నా, ఈ రాష్ట్రం సస్యశ్యామలం కావాలన్నా

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోనే ఇవన్నీ సాధ్యమవుతాయనే ఒకే ఒక్క లక్ష్యంతో తెలుగు దేశం పార్టీకి అధికారాన్ని ఇవ్వడంలో ప్రజలందరూ కూడా తమ విజ్ఞతను చాటుకున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక్క అవినీతే కాదు. ఎన్నో అరాచకాలు జరిగాయి. రాజకీయంగా తమను వ్యతిరేకిస్తున్న వ్యక్తులపైన దాడులు చేయడం, హత్యలు చేయడం, కేసులలో ఇరికించడం వంటి ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను గత ప్రభుత్వం చేపట్టింది. దీనివల్లనే వారందరూ కూడా ప్రజాగ్రహానికి గురయ్యారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈరోజు ప్రజా సేవే పరమావధిగా, ఈ కొత్త రాష్ట్రాన్ని ఆదుకునే లక్ష్యంగా, ఈ కొత్త రాష్ట్రంలో మంచి పరిస్థితులు వచ్చే విధంగా నిన్న గవర్నర్‌గారు చేసిన ప్రసంగం తెలుగుదేశం పార్టీకి ప్రజల పట్ల ఉన్న నమ్మకాన్ని, చిత్తశుద్ధిని రుజువుచేస్తుందనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో అనేకమైన పథకాలను పొందుపరచడం జరిగింది. వాటన్నింటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే ఈ రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యల నుండి ప్రజలు విముక్తులవుతారనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలన్నింటిని ఎంతో సిన్సియర్‌గా చేపట్టాలనే భావనతో మేమందరం ఉన్నాం.

ముఖ్యంగా, రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ. పంట రుణాలను మాఫీ చేయాలని రైతులు ఎన్నో సంవత్సరాల నుండి కోరుకుంటున్నారు. గడచిన 10 సంవత్సరాలలో రైతులంతా ఎంతో చితికిపోయారు. విత్తనాల ధరలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇన్‌పుట్స్ కాస్ట్ అంతా పెరిగిపోయింది. తీరా పండించిన పంటను అమ్మాలనుకున్నప్పుడు గిట్టుబాటు ధర రావడం లేదు. అనేక సందర్భాలలో ప్రభుత్వాలు ప్రకటించిన మినిమమ్ సపోర్ట్ ప్రైస్ (ఎంఎస్‌పి) కి కొనుగోలు చేయకపోయినా కూడా ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి పోయింది. దానికోసం, చితికిపోయిన ఈ రైతుల కోసం ఎటువంటి పరిస్థితులలోనైనా రైతుల రుణాలన్నింటిని మాఫీ చేయాలనే ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని ఈరోజు తెలుగుదేశం పార్టీ చేపడుతుందంటే, దీనికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని మనస్ఫూర్తిగా మేము అభినందిస్తున్నాము. మేమే కాదు, అందరూ కూడా అభినందించాల్సిన అవసరముంది. ఈరోజు కొన్ని లక్షల మంది రైతులలో ఈ రుణాల మాఫీ ఎప్పుడొస్తుందా అనే ఆందోళన కూడా ఉంది. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అవుతూనే ఈ రైతుల రుణమాఫీపైన ఒక కమిటీని వేస్తూ మొట్టమొదటి సంతకం చేశారు. రాత్రికి రాత్రి కూర్చుని ఒక్క రోజులోనే ఆ లెక్కలన్నింటిని తేల్చాలంటే చాలా కష్టసాధ్యం అధ్యక్షా. కాని, ఈ ప్రభుత్వానికి ఒక చిత్తశుద్ధి ఉంది. ఎటువంటి పరిస్థితులలోనైనా రైతులను ఆదుకోవాలనేది మా కృతనిశ్చయం. ఆ ఉద్దేశ్యంతో ఎంత వీలైతే అంత త్వరగా అంటే 40-45 రోజులలోపు నివేదిక ఇవ్వమని కమిటీని ఆదేశించడం జరిగింది. నివేదిక అందిన వెంటనే ఆ రుణాలన్నింటిని ఏ ఏ పరిధిలో మాఫీ చేయాలనే విషయంపై నిర్ణయం తీసుకొని, రైతుల రుణాలను మాఫీ చేసి, ఈ రాష్ట్రంలో ఉన్న రైతులందరినీ ఆదుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, రాష్ట్రంలో ఉన్న పేద మహిళలందరూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి డ్వాక్రా రుణాలను కూడా మాఫీ చేయడం జరుగుతుందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

క్లోరిన్ సమస్య కారణంగా ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజానీకం చాలా అనారోగ్యానికి గురవుతుంది. సురక్షితమైన త్రాగు నీరు లేకపోవడం వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. ముఖ్యంగా ఎముకలకు సంబంధించి అనేక రకాలైన వ్యాధులు వారికి వస్తున్నాయి కాబట్టి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క గ్రామంలో కూడా 20 లీటర్ల నీటిని కేవలం రూ.2లకే అందించాలనే ఉద్దేశ్యంతో ఈరోజు ఎన్టీఆర్ సుజలధార పేరుతో గ్రామీణ ప్రజానీకానికి త్రాగునీటిని అందించే కార్యక్రమం గురించి గవర్నర్ అడ్రస్‌లో ఉంది కాబట్టి దీనికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఇదే కాదు, ఈ రాష్ట్రం విడిపోయినప్పుడు అన్నీ కోల్పోయాము, ఒక మహానగరాన్ని కోల్పోయాము, ఒక రాజధానిని కోల్పోయాము. ఈ రాజధాని నగరంలో ఉన్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్యా సంస్థలు మొదలైనవాటన్నింటిని కోల్పోయినప్పటికీ ఒకే ఒక్క కారణం, ఒకే ఒక్క ఆశ మనలను సజీవంగా ఉంచుతుంది. ఆ ఆశ ఏమిటంటే, పోలవరం ప్రాజెక్టు వస్తుందనే ఆశ. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ రాష్ట్రమంతా సస్యశ్యామలమైపోతుంది. దాదాపు 500 టిఎంసిల నీరు ఈ రాష్ట్ర ప్రజలందరూ వాడుకునే అవకాశముంటుందనే ఆశ ఇంకా మనందరిని బ్రతికిస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అటువంటి పెద్ద ప్రాజెక్టును పూర్తి చేయాలంటే అనేక ఇబ్బందులున్నాయి. ముఖ్యంగా 7 మండలాలకు సంబంధించినటువంటి ముంపు మండలాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా ఈ రాష్ట్రానికి వచ్చే అంశం. ఈ విషయంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేయకముందే, ముఖ్యమంత్రిగా అధికారికంగా సంతకం చేయకముందే అతనికున్న చతురతను ప్రదర్శించి ఆ 7 మండలాలు మునక ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా తిరిగి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చేటట్లు ఆర్డినెన్స్‌ను జారీ చేసే విధంగా చేసినటువంటి ప్రయత్నాన్ని కాని, ఆయన సాధించిన విజయాన్ని కాని మనమెవ్వరం కూడా మరచిపోకూడదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆ ఆర్డినెన్సే కనుక రాకుండా ఉంటే భవిష్యత్తులో ఈ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. ఒక దూరదృష్టితో, ఒక విజన్‌తో ఈరోజు చంద్రబాబునాయుడుగారు చేసినటువంటి ఈ ప్రయత్నాన్ని, ఈ విజయాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అటువంటి విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాను. ఇదేకాకుండా, residuary State of Andhra Pradesh లో ఉన్న మూడు ప్రాంతాలు, అంటే ఉత్తరాంధ్ర, సర్కారు, రాయలసీమ మూడు ప్రాంతాలను కూడా సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో decentralisation of Industries, decentralisation of economic distribution వంటివన్నీ కూడా అన్ని ప్రాంతాలలో సమానంగా పెట్టాలని గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్నటువంటి దానిని మేము చాలా బలంగా నమ్ముతున్నాము. దాని వల్ల అన్ని ప్రాంతాలకు కూడా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గత ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులన్నీ ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే కేంద్రీకృతం కావడం వల్ల ఎదురైన ఇబ్బందులు భవిష్యత్తులో పునరావృతం కాకూడదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. ఇటువంటి పరిస్థితి తిరిగి రాకూడదని చెప్పి ఈ డీసెంట్రలైజేషన్‌కు పూనుకోవడం , మూడు మెగా సిటీలు.. తిరుపతి, విశాఖపట్టణం, గుంటూరు-విజయవాడ మధ్య ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పాన్ని కూడా మేమందరం అభినందిస్తున్నాము.

ముఖ్యంగా, ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి వృద్ధులకు నెలకు రూ.200లు పెన్షన్ మాత్రమే ఇస్తున్నారు. వాళ్ల పిల్లలు సరిగా చూడకపోవడం, వాళ్లకు సరైన వసతలు లేకుండా ఉండడం వల్ల వారు చాలా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వాళ్ల గోడును ఎవరికి చెప్పకోవాలన్నా విధి లేని పరిస్థితి ఉంది. వాళ్ల పరిస్థితిని గమనించి అక్టోబరు, 2 వ తేదీ నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వృద్ధునికిచ్చే వృద్ధాప్యపు పెన్షన్‌ను నెలకు రూ.1000లకు పెంచుతున్నందున ఈ ప్రభుత్వాన్ని ఎంతగానో మేము అభినందిస్తున్నాము.

అదేవిధంగా, వికలాంగులకు నెలకు ఇచ్చే రూ.500ల పెన్షన్‌ను రూ.1500లకు పెంచే విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని కూడా మేము స్వాగతిస్తున్నాము. దీనివల్ల చాలామంది వికలాంగులకు ప్రయోజనకరంగా ఉంటుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ను పెట్టి దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా రైతులందరికీ గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో స్వామినాథన్ కమిషన్ రిపోర్టును పూర్తిగా అమలు చేయాలనే లక్ష్యాన్ని కూడా మేము మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము.

రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల వారందరూ కూడా చాలా దీన పరిస్థితులలో ఉన్నారు. వీరందరిని ఆదుకునేందుకు ప్రణాళికా బద్ధంగా ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్‌ను కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సంపూర్ణంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి ఒక ఫండ్‌ను ఏర్పాటుచేసి చేతివృత్తుల వారందరికి సరైన పరిశ్రమలను నెలకొల్పడానికి, వారి జీవనంలో మెరుగైన ప్రమాణాలను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో బీసీ వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్న అంశంలో కూడా ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము.

అధ్యక్షా, ఇన్ని కార్యక్రమాలు ఒక ప్రక్కన ఉన్నా, మన రాష్ట్రం ఇప్పటికే రూ.15వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఉంది. మనం చేయవలసిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలి. రాష్ట్రంలో అన్ని ఆధునిక వసతులను తీసుకు రావాలి. మన పిల్లలు ఉన్నతమైన విద్యను అభ్యసించేలాగా చేయాలి. ప్రజలకు, ముఖ్యంగా పేదవారికి మంచి మంచి పనులు చేయాలి. దీని కోసం విజ్ఞులైన ప్రజలు ఈ రోజు ఇక్కడ తెలుగుదేశం పార్టీని బలపరుస్తూనే కేంద్రంలో కూడా మంచి ప్రభుత్వం, సుస్థిరమైన ప్రభుత్వం రావాలనే ఉద్దేశ్యంతో నరేంద్ర మోడీగారి నాయకత్వంలో ఉన్నటువంటి బిజేపీకి మద్దతునిచ్చి గెలిపించారు. ఈ రెండు ప్రభుత్వాలు కూడా ఒక జోడీగా పనిచేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రజలు ఇచ్చినటువంటి ఈ తీర్పును వమ్ము చేయకుండా మేము నిలబెట్టుకుంటామనే మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇద్దరు నాయకులు మోడీగారైతేనేమీ, చంద్రబాబునాయుడుగారైతేనేమి చాలా విశాలమైన అనుభవమున్న వ్యక్తులు. ఈరోజు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలెవరూ కూడా భయభ్రాంతులకు గురి కావవలసిన అవసరం లేదు. ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సురక్షితమైన చేతుల్లో ఈరోజు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పెట్టాము. మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు, ఈ దేశ ప్రజలందరికీ కూడా నిజంగా మేలు జరుగుతుంది.

ఈ రాష్ట్రంలో ఇంకా ఎన్నో పరిశ్రమలను నెలకొల్పాలి. ఎక్కడెక్కడైతే పరిశ్రమలకు అనుకూలంగా ఉందో, ఎక్కడెక్కడైతే నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారో అక్కడ పరిశ్రమలు నెలకొల్పే విధంగా సెజ్‌లను అభివృద్ధి చేయడం, ఎక్కడైతే వ్యవసాయానికి అనుకూలంగా ఉందో అక్కడ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలన్నింటిని కూడా ఈ ప్రభుత్వ ప్రాధాన్యతలుగా ఉన్నాయని ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగంలో మనం చూస్తున్నాము. ఇవన్నీ చిత్తశుద్ధితో చేయవలసిన కార్యక్రమాలు. మనసైతే మాకు చాలా గట్టిగా ఉంది. We have a will. Definitely, where there is a will there is a way. కాని, ప్రతిపక్షాలలో ఎన్నో అనుమానాలు కలగవచ్చు. ఇవన్నీ చేయడానికి డబ్బులు ఎక్కడ నుండి వస్తాయనే అనుమానాలు కలుగవచ్చు. కాని, ఒక్కటి మాత్రమ మేము చెప్పుతున్నాం. మాకున్నటువంటి ఈ పట్టుదల, ఈ చిత్తశుద్ధి ఏ కార్యక్రమమైనా విజయవంతం కావడానికి దోహదపడుతుంది. తప్పకుండా మేము ఇచ్చినటువంటి హామీలు కాని, ఈరోజు గవర్నర్ గారి ప్రసంగంలో ఇచ్చినటువంటి ప్రణాళికను కాని తప్పకుండా అమలుచేస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ప్రతిపాదించినటువంటి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమానికి సపోర్ట్ చేస్తూ, మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మేము గౌరవింపబడేటటువంటి స్థానంలో ఉన్న గౌరవనీయులైన మీరు మాట్లాడేందుకు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

పవిత్రమైనటువంటి, ప్రజలకు ఆశాజ్యోతి అయినటువంటి ఈ సభలో అధికారపక్షం వైపు వచ్చి కూర్చొని మాట్లాతున్నందుకు ఆనందంగా ఉంది. కాని, ఒక ప్రక్క ముల్లులాగా నిన్నటివరకు కలిసి కూర్చున్న మన సోదరులు... ఎంతో ఆప్యాయంగా పలుకరించుకునేవాళ్లం. ఆవేశకావేషాలతో పోట్లాడుకున్నా, బయట కాని, ఇక్కడ కాని మరల చక్కగా మాట్లాడుకునే వాళ్లం. వారెవ్వరూ ఇక్కడ కనిపించకుండా వేరు కుంపటి పెట్టుకోవడమనేది నాకు ఎంతో బాధగా ఉంది. ఎందుకో నేను ఆ బాధను మరచిపోలేకపోతున్నాము. ఒక్క ప్రక్క మేము అధికారంలోకి వచ్చామనే ఆనందం, మరొక ప్రక్కన వారు వేరే చోటికి వెళ్లి వేరేగా సభను పెట్టుకోవడం, వేరే ప్రాంతంలోకి వెళ్లిపోవడమనేది ఎందుకో మరచిపోలేని విధంగా ఉంది. ఎందుకంటే దశాబ్దాల కాలంపాటు కలిసి ఉన్నటువంటి మనం ఇలా విడిపోవాల్సి వస్తుందని కాని, ఇంత త్వరగా విడిపోతామని కాని ఊహించలేదు. ఇది చాలా బాధాకరమని చెప్పక తప్పదు. ఈ పరిస్థితికి కారణం ఏమిటి? ఈ రాష్ట్ర పరిస్థితికి కారణం ఏమిటి? గవర్నర్ గారి ప్రసంగంలో కూడా వారి ఆవేదన తెలియజేశారు. దానిని మీరు చదివే ఉంటారు అధ్యక్షా. చేదు జ్ఞాపకాలున్నాయని, ఆవేదన కలిగించిందని, ఇది దురదృష్టకరమని గవర్నరు గారు కూడా వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఈ దురదృష్టకర పరిస్థితి దేనికి వచ్చింది? ఎవరి స్వార్థం కోసం వచ్చింది? ఈ రాష్ట్రం ఎందుకు ఇలా చిన్నాభిన్నమైంది? తెలుగుప్రజల మధ్య ఇంకా మాటల తూటాలు ఎందుకు వస్తున్నాయి? సమస్యలు ఇంకా ఎందుకు జఠిలమవుతున్నాయి? ఇవ్వన్నీ కూడా మనం ఆలోచించాల్సిన విషయాలు. ఆశల పల్లకిలో ఉన్నప్పటికీ, అధికారం చేతికి వచ్చినప్పటికీ, ఎన్ని అవరోధాలను అధిగమించవలసి వస్తుందో, ఏ విధంగా వీటిని పరిష్కరించుకోవాలనే విషయాలలో అందరి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడున్నటువంటి సభ్యులు ఆయా పార్టీలలో ఉన్నప్పటికి, ప్రతిపక్ష

పార్టీలో కూర్చున్నప్పటికీ, ఇటు వారు అటు, అటు వారు ఇటు వచ్చినప్పటికీ, అందరి కళ్ల ముందు కొన్ని సమస్యలు మాత్రం కదలాడుతున్నాయి. మంగళంపల్లి బాలసుబ్రహ్మణ్యం గారు మంచి పాటను పాడారు. కవులన్నా, సాహిత్యమన్నా మీకు ఇష్టం ఉంటుంది కదా అధ్యక్షా. అదేమిటంటే..

10.30 am

దాంట్లో ఒక పాట ఉంది. అదేమిటంటే – "మౌనమే నీ భాష ఓ మూగ మనసా" అని మొదలుపెట్టి, ఒక చోట " ఎందుకు ఎగిసేవు–ఎందుకు వగచేవు" అని అంటాడు. ఆ పదం ఎవరికి వర్తిసుందనేది నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందరికీ తెలుసు. ఒక పొరపాటుకి యుగములు వగచేవి. అంటే ఒక పొరపాటు చేస్తే యుగాల తరబడి, దశాబ్దాల తరబడి ఏడుస్తూ ఉంటాము. ఖచ్చితంగా కాంగ్రెస్ అధిస్టానం చేసిన తప్పు వల్ల... వాళ్లు కేవలం కేంద్రంలో మాత్రమే కాదు, రాష్ట్రంలో కూడా అధికారాన్ని కోల్పోయారు. ఎంత దయనీయమైన పరిస్థితి అంటే, చరిత్రలో నాకు ఊహ తెలిసిన తరువాత.. బహుశా మీరు ఎంతో రాజకీయ అనుభవం కలిగినవారు. అటు సంజీవయ్య గారు మొదలుకొని ఎంతోమంది ముఖ్యమంత్రులను, ఎన్నో ప్రభుత్వాలను చూశారు. యూపీఏ ప్రభుత్వమైనా, నేషనల్ ఫ్రంటైనా, జనాతా ప్రభుత్వమైనా ఇలా ఎన్నో ప్రభుత్వాలను మీరు చూశారు. ఎప్పుడైనా గతంలో ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా పోయిన పరిస్థితి ఉందా? అలాంటి పరిస్థితి ఇక్కడ వచ్చిందంటే అంటే అది విచిత్రం కాదా! వాళ్లు చేసిన తప్పుకు ప్రజలు కూడా సరైన తీర్పునిచ్చారు. అక్కడొక చంద్రుడు, ఇక్కడొక చంద్రుడు వచ్చారని పత్రికలు, ఛానళ్లు కూడా ముద్దుగా చెబుతున్నాయి. నేను అనుకుంటున్నాను. సీమాంధ్ర ఏమైపోయినా ఫర్వాలేదు. తెలంగాణా వల్ల లబ్ది పొందుదామనుకున్న వాళ్లకి పెత్తనం ఇస్తే, పేనుకు పెత్తనమిస్తే తలంతా తెగ గొరిగినట్లుగా .. కాంగ్రెస్ ప్రభుత్వానికి పెత్తనమిచ్చి అక్కడ కూర్చోబెడితే, వాళ్లు తెలుగువాళ్ల మధ్య వైషమ్యాలు రేపి, తెలుగువాళ్లను విడగొట్టి, ఆనందించాలనుకున్నారు. మరి వాళ్ల పరిస్థితి ఇప్పుడేమయ్యిందో కూడా దీన్ని బట్టి మీకు అర్థమౌతుంది.

అంతేగాకుండా నిరంకుశత్వం, ఏకనిర్ణయం అనేది ఎక్కడా ఉండదు. ఒక్కటి మాత్రం గుర్తు చేస్తున్నాను. ఇది కూడా ఎందుకు చెబుతున్నానంటే – తప్పదు చెప్పుకోవాలి. మమ్మల్ని మేం పొగుడుకోవడానికి కాదు ఇక్కడ మాట్లాడుతున్నది. గవర్నర్ ప్రసంగాన్ని ఉటంకించడానికి మాత్రమే కాదు. ఈ రాష్ట్రంలో ఏ పరిస్థితులు తీసుకువచ్చారు, ఆ పరిస్థితులను అధిగమించడానికి తెలుగుదేశం పార్టీ ఇవాళ అధికారంలోకి వచ్చి ఎంత కష్టపడాలో, ఎన్ని ఇబ్బందులు పడాలో, ఎన్ని మాటలు పడాలో తెలియజెప్పడం కోసమే నేను చెబుతున్నాను.

అధ్యక్షా, నేను చాలా చిన్నపిల్లగా ఉన్నప్పుడు పాతాళ భైరవి సినిమా చూశాను. ఆ సినిమాలో భేతాళ మాంత్రికుడు, ఆయనతోబాటు పక్కనే ఒకతను ఉంటాడు. వీధుల్లోకి వచ్చినప్పుడు, ఆ శిశ్యుడు అడుగుతాడు. ఆర్యా! ప్రజలకు అనుగుణంగా మనం వెళ్లాలా, లేదా మనకు అనుగుణంగా ప్రజలు వెళ్లాలా అని అడుగుతాడు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా మనం పరిపాలన చేయాలా? లేక, మనకిష్టమొచ్చినట్లుగా మనం పరిపాలన చేయాలా అని అడుగుతాడు. నిన్నటిదాకా, అక్కడా, ఇక్కడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా, అనుకూలంగా కాకుండా, వారికి అనుకూలంగా మార్చుకోవడం కోసం, వారు లబ్ది పొందడం కోసం చేసిన తప్పిదం, పొరపాటు ఏవిధంగా జరిగిందో చూడండి.

ఆ రోజున భేతాళ మాంత్రికుడి శిష్యుడు అంటాడు. 'ఆ... ప్రజలు చెప్పినట్లు మనమెందుకు వినాలి. మనం చెప్పినట్లు ప్రజలు వినాలి' అనంటాడు. అందుకు భేతాళ మాంత్రికుడు 'కాదు.. మనం ప్రజలకు నచ్చిన విధంగా పరిపాలన చేయాలి' అనంటాడు. అంటే, ఆ రోజుల్లో దశాబ్దాల క్రితం వచ్చిన సినిమాలోనే ఆ మాటన్నప్పుడు, ఈ రోజున అటువంటివన్నీ పెడచెవినపెట్టి, ఈ విధంగా ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తే, ఎట్లా మరిచిపోతాం అధ్యక్షా? ఆ గాయం ఎట్లా మానుతుంది అధ్యక్షా? దీనిలో ముఖ్యంగా ఒకటుంది. సరే, రెండు రాష్ట్రాలు చేశారు. మీరు గానీ, ఇక్కడ కూర్చున్న సభ్యులు గానీ అనుకోవచ్చు. మరి అయిపోయిన రామాయణాన్ని గురించి రాజకుమారి ఇంకా ఎందుకు మాట్లాడుతోందని అనుకోవచ్చంతా. అంతా అయిపోలేదు అధ్యక్షా. ఏదైతే మనం అనుకుంటున్నామో, అవే మొదలౌతున్నాయి. ఒక్క పోలవరం విషయమే కాదు. ఉద్యోగులు, విద్యార్థులు, విద్యుత్తు విషయమే కాదు. అడుగడుగున అవాంతరాలు సృష్టించడం కోసం, వైషమ్యాలు రెచ్చగొట్టడం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మాటల తూటాలు పేలుస్తూనే ఉన్నారు. కానీ, ఒక్కటి మాత్రం అర్థం చేసుకోవాలి. గవర్నర్ గారి ప్రసంగంలో కూడా ఉంది. అధిగమించాల్సింది, కష్టపడాల్సింది ఇంకా ఉంది. అభివృద్ధిని సాధిస్తామనే ఆశ ఉందని వారి ప్రసంగంలో అన్నారు.

ఇక్కడ మనం ఒకటి గమనించాలి. వడ్డించిన విస్తరి ఒకవైపు ఉంటే, ఇక్కడ కనీసం విస్తరాకు కూడా లేదు. పంచభక్ష పరమాన్నాలు ఒకవైపుంటే, పచ్చడి మెతుకులు కూడా ఇక్కడ లేవు. అన్ని బంగళాలు, పరికరాలు, పరిసరాల దగ్గర నుండి మొదలుకుని, కూర్చోవడానికి అందమైనటువంటి, ఖరీదైనటువంటి అన్ని వసతులతో కూడిన భవనాలు ఇక్కడ ( హైదరాబాదులో) ఉన్నాయి. ఇవాళ తాత్కాలికంగా మనల్ని విభజించవచ్చు. ఒక పాత కౌన్సిల్ హాలు, పాత అసెంబ్లీ బిల్డింగు మనకివ్వొచ్చు. అలాగే, పరిపాలనా భవనాలు కొన్ని అద్దెకు తీసుకుని ఇవ్వొచ్చు. రేపొద్దున 10 సంవత్సరాలు గడిచిన తరువాత, మీకిచ్చిన పదేళ్ల గడువైపోయిందనప్పుడు, ఈలోపు అక్కడ వసతులు సమకూర్చుకోవడం కోసం స్థల సేకరణ చూడాల్సిన అవసరముంది. అధ్యక్షా, మనకు మహా బిల్డింగులు లేకపోతే లేకపోయాయి. పెంకుటిళ్లు లేకపోతే లేకపోయాయి. కానీ, కనీసం రేకుల షెడ్లు కూడా లేవు. చెట్ల క్రిందనో, పుట్ల క్రిందనో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది.

అంతేకాదు అధ్యక్షా. కూర్చోవడానికి ఒక జంపఖానా లేదు. కుర్చీ లేదు, బల్లా లేదు. ఇవన్నీ మొదలెత్తుకోవాలి. అసలు రాష్ట్రాన్ని విభజించినప్పుడు ఏవిధంగా విభజించారు? ఏ విధంగా సమస్యల్ని పరిష్కారం చేయాలనుకున్నారు? ఎందుకని ప్రజలు చంద్రబాబు నాయుడి గార్ని గెలిపించుకున్నారు? అందుకు కారణం... ఎవరైతే త్వరితగతిన నూతన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలరు, ఎవరైతే అనుకున్నది సాధించగలరు అన్న సందేహం రావడం, మోడీ గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా, దేశవాప్తంగా ఒక క్రేజ్ రావడం, ఒక శుభపరిణామంగా తెలుగుదేశం పార్టీకి–భారతీయ జనతా పార్టీకి మధ్య అవగాహన రావడం, ఇక్కడి పరిపాలనలోకి వాళ్లు రావడం, అక్కడి పరిపాలనలోకి మా వాళ్లు అడుగుపెట్టడం వంటివన్నీ జరగడం వల్ల, ప్రజలు ఎలక్షన్లు జరగకముందే ఇవన్నీ ముందస్తుగానే ఊహించుకుని, రెండు పార్టీల మధ్య పరస్పర సహకారముంటుంది, బిజెపి ప్రభుత్వంలో టిడిపి చేరుతుంది, టిడిపి ప్రభుత్వంలో బిజెపి చేరుతుంది, అక్కడ మోడీ గారు, ఇక్కడ చంద్రబాబు నాయుడు గారు పరస్పర సహకారంతో అభివృద్ధిని సాధిస్తారు, కొత్త రాష్ట్రం ఏర్పడుతుంది, త్వరితగతిన సమస్యలు పరిష్కారమౌతాయి, అభివృద్ధి చెందుతామనే మొదటి ఆలోచనతోనే చంద్రబాబు నాయుడి గార్ని ముఖ్యమంత్రిని చేయడం

జరిగింది. తెలుగుదేశం పార్టీకి మెజారిటీ రావడం జరిగింది, తద్వారా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మట్టికరవడం జరిగిందనే విషయాన్ని కూడా మనం ఇక్కడ అంగీకరించాలి.

అయితే అధ్యక్షా, ఈ రోజు మనం కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది. ఎందుకంటే, పెద్దల సభలో సభ్యులుగా మనం ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరముంది. ఆవేశకావేశాలకు పోనక్కర్లేదు. ఈ సభలో నువ్వెంత అనంటే, నువ్వెంత అని కాదు. నువ్వెలా చేస్తావో చూస్తాం, రైతుల రుణాలు ఎట్లా మాఫీ చేస్తావో చూస్తాం, ఇలాంటి సమాధానం కాదు కావాల్సింది. ఏదైతే తెలుగుదేశం పార్టీ హామీనిచ్చిందో, వాటిని అధిగమించాలన్నప్పుడు మిత్రపక్షాలు గానీ, ప్రతిపక్షాలు గానీ ఖచ్చితంగా సహకరించాల్సిన అవసరముంది. ఈ రోజు ఆంధ్రా, రాయలసీమ పరిస్థితులను ఆలోచించినట్లయితే, మా సోదరుడు సతీష్ కుమార్ రెడ్డి ఇంతకుముందే చెప్పడం జరిగింది. ఇవాళ వారు రాజధాని ఎక్కడో కూడా చెప్పలేదు. ఆ రాజధాని ఎక్కడో చెప్పలేకపోవడం వల్ల ఇవాళ వచ్చిన కొత్త ప్రభుత్వానికి అది సవాలుగా నిలుస్తోంది. కాబట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచనలు మీరు పత్రికల్లో చూసే ఉంటారు. గవర్నర్ గారి ప్రసంగంలో డైరెక్టుగా లేకపోయినా, ఇన్‌డైరెక్ట్‌గా అయినా అక్కడక్కడ మీరు చూసే ఉంటారు. ఈ రోజున అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగే విధంగా చూడాలనుకుంటున్నారు.

మొన్నటి దాకా సమన్యాయం అనే మాటను కొందరు ఎగతాళి చేశారు. కానీ, అదే మాటను ప్రజలు నమ్మారు. అదే ప్రజలకు కావాల్సింది. రాయలసీమ, తెలంగాణా, కోస్తాంధ్ర మూడు ప్రాంతాలకు కూడా సమ న్యాయం జరగాలని ప్రజలు కోరుకున్నారు. అంతేతప్ప, ఒక ప్రాంతం మీద ద్వేష భావం అసలు లేనే లేదు. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వానికి గాని, ముఖ్యమంత్రులకు గాని, మంత్రులకు గాని, సభ్యులకు గాని ఎవ్వరికీ లేదు. ఎందుకంటే, నందమూరి తారకరామారావు గారు మహానటులు. ఆయన అందరి హృదయాలలో రాముడిగానూ, కృష్ణుడిగానూ చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి. ఆ కారణంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, రాయలసీమ ప్రజానీకమంతా ఆయన సినిమాలు చూశారు. ఆయన నటనాచాతుర్యంతోపాటుగా, గొప్పతనంతోపాటుగా ఖచ్చితంగా ఈ మూడు ప్రాంతాల ప్రజలే వారికి అండగా ఉన్నారు. అందుకే వారు కూడా ఆనాడు తెలంగాణా నాది, రాయలసీమ నాది, సర్కారు నాది, నెల్లూరు నాది అని అన్నారు.

ఆ తరువాత ఎన్టీ రామారావు గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నా, ముఖ్యమంత్రిగా ఉన్నా, నటుడిగానే కాకుండా, ముఖ్యమంత్రిగా పని చేసినా 1985 లో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో ముఖ్యమంత్రిని చేశారు. 1995 లో ముఖ్యమంత్రిని చేశారు. ఇన్నిసార్లు ముఖ్యమంత్రిగా చేశారంటే ఖచ్చితంగా మూడు ప్రాంతాల ప్రజానీకం కూడా వారిని ఆమోదించారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని, తెలుగుదేశం పార్టీని, తెలుగుదేశం నాయకుల్ని ఆమోదించారు. సరే, ఒక్కోసారి ప్రతిపక్షాల్లోకి రావడం, పార్టీలు దెబ్బతినడం ప్రజాస్వామ్యంలో సహజం. అలాగే, పదవులు, అధికారం కూడా శాశ్వతం కాదు. అపారమైన అనుభవంతో ఏదైతే చేస్తారో, తద్వారా ఏదైతే పరపతి, పలుకుబడిని పెంచుకుంటారో ఆ పరపతి, పలుకుబడి ఒక్కసారి దెబ్బతిన్నా రెండోసారి మాత్రం మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా ఉంటుందా! అన్నది మనకు తెలిసిన నగ్న సత్యం. అదేవిధంగా చంద్రబాబు నాయుడు గారు కూడా ముఖ్యమంత్రి అయ్యారంటే, ఎన్టీ రామారావు గారి తరువాత వారిని దించేశారనో, ఇంకేదో, ఇంకేదో ఇన్ని మాటలన్నప్పటికీ కూడా ప్రజలు ఆమోదం తెలిపి, మెజారిటీ శాసన సభ్యులు ఆమోదం తెలిపి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి

అయ్యారంటే, ఆ రోజున ముఖ్యమంత్రిగా వారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించారంటే, ఎన్టీ రామారావు గారు జాతీయ స్థాయికి ఎదిగితే, చంద్రబాబు నాయుడు గారు అంతర్జాతీయ స్థాయికి ఆ రోజున ఎదిగారంటే .. అదే దృష్టిలో పెట్టుకుని మళ్లీ అటువంటి ముఖ్యమంత్రి కావాలి, ఏదైతే కేంద్రంలో చక్రం తిప్పగలిగారో, రాష్ట్రపతుల్ని, ప్రధానమంత్రుల్ని ఎవరైతే నిర్ణయం చేయగలిగారో, ఈ రాష్ట్రానికి హెచ్చు నిధులు ఎవరైతే తీసుకురాగలిగారో, హైటెక్ సిటీ ఎవరైతే నిర్మాణం చేయగలిగారో, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ఎవరైతే బీజం వేయగలిగారో, ఔటర్ రింగ్‌రోడ్డుకు ఎవరైతే ప్లాన్ చేయగలిగారో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఈ సేవా కేంద్రాలు, జన్మభూమి, శ్రమదానం, చేయూత, నీరు–మీరు వంటి అనేక కార్యక్రమాలు చేయగలిగారో, ఇవన్నీ చేయగలిగిన సత్తా మళ్లీ చంద్రబాబు నాయుడి గారికే ఉందనేది ప్రజలు ఆలోచన చేశారు గనుకనే, నువ్వు లేఖ ఇచ్చావ్, నువ్వు లేఖ ఇచ్చావ్ అని ఎత్తిపొడిచినా, తెలంగాణా రావడానికి కారణం నువ్వేనని అనేక రకాలుగా మాట్లాడినా, సమన్యాయం గురించి, చంద్ర బాబు రెండు కళ్ల సిద్ధాంతం అని ఎగతాళి చేసినా, చంద్రబాబు నాయుడి గార్ని ప్రజలు విశ్వసించారు, నమ్మారు.

ఆయన చెప్పిన మాట మాకంతా సమన్యాయం కావాలి, సమన్యాయం కావాలని కోరుతూ 64 ఏళ్ల వయస్సులో ఢిల్లీ వీధుల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే, మాలాంటి వాళ్లందరం కూడా సమైక్య రాష్ట్రం కోసం నేను గానీ, శమంతకమణి గారు గాని మీ సమక్షంలో, మీ కళ్లెదుట మాలాంటి వాళ్లందరం కూడా, అనేక మంది పార్టీలకు అతీతంగా ఇక్కడున్న వాళ్లందరం కూడా కలిసి మేమంతా గొంతు చించుకున్న సంగతి మీకు గుర్తుండే ఉంటుంది. కాబట్టి, ఆ విధంగా ప్రజలు చంద్రబాబు నాయుడు గార్ని విశ్వసించారు. ఎందుకంటే ఎన్టీ రామారావు గారి తరువాత చంద్రబాబు నాయుడు గార్ని ముఖ్యమంత్రిగా ఆమోదించినా, తదుపరి ఎలక్షన్లలో గెలిపించినా, మళ్లీ ఇప్పుడు గెలిపించినా వెరసి అప్పుడు ఎన్టీ రామారావు గార్ని మూడు సార్లు, చంద్రబాబు నాయుడు గార్ని మూడుసార్లు ప్రజలు ప్రమాణ స్వీకారం చేయించారంటే కారణమేమిటి? తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకమంతా కూడా ఆలోచన చేయడం వల్ల.

ఇప్పటికీ మాకు తెలంగాణాలో పునాదులున్నాయి. మేం తెలంగాణాలో కొన్ని సీట్లు తెచ్చుకోగలిగాం. ఒక దశలో ఫలితాలు వస్తున్నప్పుడు, మెయిన్ అపోజిషన్ తెలంగాణాలో తెలుగుదేశం అనే పరిస్థితిలోకి కూడా రాగలిగాం. తరువాత కొద్ది స్థానాల తేడాతో మేం మూడవ స్థానంలోకి వెళ్లాం. అయినప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ పునాదులు తెలంగాణాలో పదిలంగా ఉన్నాయి. దీనికి కారణమేమిటి? తెలుగుదేశం ప్రభుత్వమన్నా, ఎన్టీ రామారావు గారన్నా, చంద్రబాబు నాయుడు గారన్నా ప్రజలు మా తరఫున ఉన్నారు కాబట్టి, వాళ్ల తరఫున మాట్లాడాల్సిన అవసరముంది. అందుకని, ఈ సభలో, ఇక్కడున్న అన్ని పార్టీల వారికి చెబుతున్నాను. తెలంగాణా ప్రజలంటే మాకు ఎలాంటి ద్వేష భావం లేదు. అసూయ గానీ, జెలసీ గానీ అంతకన్నా లేదు. కాకపోతే, పోయిన ప్రభుత్వం మా అనుమతి లేకుండా, కనీసం మా వేదనను, ఉద్యమాన్ని అర్థం చేసుకోకుండా, సీమాంధ్ర ప్రజలు పడ్డ ఆవేదనను అర్థం చేసుకోకుండా, జరగబోయే పరిణామాలను అర్థం చేసుకోకుండా మా హక్కుల్ని కాలరాసింది. ఇలాంటి పరిస్థితులు వస్తాయని కూడా చెప్పాము.

మేం కన్నీళ్లు పెట్టుకుంటే కూడా ఎగతాళి చేశారు. రాజకుమారికి ఎందుకు కన్నీళ్లు వస్తాయన్నారు. ఎందుకు ఏడవాల్సి వచ్చిందన్నారు. కన్నీళ్లు ఎందుకొస్తాయి అధ్యక్షా? నా బిడ్డల కోసం, ఆస్తుల కోసం, పరిశ్రమల కోసం కాదు. ఈ రాష్ట్ర ప్రజానీకం ఎలా? హైదరాబాదుతో కూడుకున్న తెలంగాణా ఇస్తున్నప్పుడు, మేమంతా కూడా ఇదంతా అన్యాయమని గొంతెత్తి అరిచినప్పుడు, ఒక్కళ్లు గాకపోయినా ఒక్కళ్లు అయినా స్పందించారా? ఒక్కళ్లైనా అడ్డుకున్నారా? ఒక్కరైనా మాట్లాడారా? అధిష్టానం కనుసన్నల్లో మెలిగారు. అమ్మ ఏం చెబితే అదేనని ఆ రోజున అక్కడ ఇష్టం వచ్చినట్లు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రులు, ఆ రోజున ఉన్నటువంటి పార్లమెంటు సభ్యులు ఏం మాట్లాడకుండా పోయారు.

ఈ రోజున రాష్ట్రాన్ని విభజించిన తరువాత, 7 మండలాల్లో పోలవరం ముంపు గ్రామాలు సీమాంధ్రలోకి వెళుతుంటే, లక్షలాది ఆశలు పెట్టుకున్న రైతాంగం ... రైతులు అంటే ఎవరు అధ్యక్షా? అగ్రవర్ణాల వారా రైతులంటే? తెలుగుదేశం వారా రైతులంటే? కాంగ్రెస్ వారా రైతులంటే? సీమాంధ్ర వారా రైతులంటే? రైతులంటే అన్ని కులాల వారు, అన్ని ప్రాంతాల వారు ఉంటారు అధ్యక్షా. దళితుడికి, బీసీకి, మైనారిటీలకు, గిరిజనుడికి కూడా భూమి ఉంటుంది. కాబట్టి, ఆదివాసీలు, గిరిజనులు, వాళ్లకి అన్యాయం జరుగుతుందని మాట్లాడుతున్నారే! ఆదివాసీలన్నా, గిరిజనులన్నా ప్రేమ ఎవరికి లేదు? అందరికీ ఉంది. వారి దయనీయ పరిస్థితి అందరి కళ్ల ముందు కదులుతుంది. వాళ్లు తండాల్లో ఉంటారు, అడవుల్లో ఉంటారు. పురుగు, పుట్రా, పాముల మధ్యన తిరుగాడుతుంటారు. క్రూర జంతువుల మధ్యన సంచరిస్తుంటారు. చెట్ల క్రింద ఉంటారు. చిన్న, చిన్న గుడిసెల్లో ఉంటారు.

10.45 am

ఎన్ని ప్రభుత్వాలు మారినా, మరెన్నో ప్రయోగాలు చేసినా ఆదివాసీలను అడవులలోనుండి జనజీవనస్రవంతిలోకి తీసుకురాలేకపోతున్నారు. ఒకపక్క నక్సలైట్లు మరోపక్క పోలీసులు, ఇంకొకపక్క రాజకీయనాయకులు వారిని బెదిరిస్తుంటే దినదినగండంగా బ్రతికే అడవితల్లి బిడ్డలగురించి నేను కవిత రాసుకున్నాను అధ్యక్షా. ఎందుకంటే దళితులన్నా, బలహీనవర్గాలన్నా నాకు అంత ప్రేమ. అదే విధంగా రైతాంగంలో కూడా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు ఉంటారు. మనిషికి నీరు ఎంత అవసరమో మానుకు కూడా నీరు అంతే అవసరం. మనిషికి ప్రాణం ఉంటుంది, మానుకు కూడా ప్రాణం ఉంటుంది. నీరు ఉంటే తప్ప మొక్కలు బ్రతకవు. కాబట్టి, ఏడు మండలాలలో ఏదైతే నష్టపోతున్నారని అనుకుంటున్నారో వాళ్లకు ఇళ్లు, పొలాలు, స్థలాలు, వాళ్ల బిడ్డలకు ఉద్యోగాలేకాకుండా అనేక రాయితీలు ప్రకటించడానికి సీమాంధ్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ప్రతిపక్షాలను మిత్రపక్షాలను పిలుద్దాము. అందరం కూర్చుని మాట్లాడుకుందాము. అంతేగానీ, అసలు కట్టడానికే వీలు లేదు, ఆపేయాలి అంటే ఎలా? ఈ విధంగా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాటల తూటాలు వస్తున్నాయి. తెలంగాణా ప్రభుత్వ ధోరణి మొదటినుండి ఇదేవిధంగా ఉన్నది. ఉద్యోగస్తుల విషయంలో కూడా ఇదేవిధంగా ఉన్నది. అక్కడ, ఇక్కడ ఉన్నవాళ్ల లిస్టు తెప్పించుకుని చూడండి. ఐఏఎస్, ఐపిఎస్, కమీషనర్లు, పెద్ద పెద్ద పోస్టులలో ఇతర రాష్ట్రాలవారు ఉన్నారు. తెలుగురానివాళ్లు ఉన్నారు. వారందరినీ భరిస్తున్నారు కానీ, తెలుగువారిని భరించలేకపోతున్నారు. తోటి తెలుగువాడు, సీమాంధ్రవాళ్లు ఇక్కడ ఉండడానికి వీలు లేదని అంటున్నారు. పొరుగురాష్ట్రాలవారిని ఎంతో చక్కగా ఐజి, ఎస్.పి, కమీషనర్లు, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆర్‌డివోలుగా ఆమోదిస్తున్నారు కానీ, సాటి తెలుగువారిని

ఆమోదించడంలేదు. ఎందుకీ భేదభావం అని నేను అడుగుతున్నాను. తోటి తెలుగువాడిని అవమానపరచుకోవడం ఏమైనా బాగుందా? ఉద్యోగస్తులు ఇక్కడ ఉండడానికి వీలు లేదు అని అంటున్నారు. వాళ్లు ఎక్కడకి వెళ్లాలి, ఎప్పుడు వెళ్లాలి? ఏం చూపించారని వెళ్లాలి? దశాబ్దాల కాలం నుండి హైదరాబాదు చుట్టుపక్కల ఉన్నటువంటి వాళ్ల పిల్లలు 90వేలు, 40వేలు కాదు కాదు 30వేలమంది అని మాట్లాడుతున్నారు. అమెరికా, లండన్, మణిపాల్, ఇతర రాష్ట్రాలలో ఉన్న పిల్లల సంగతి ఏమిటి? వారిని ఆయా ప్రాంతాలలో ఎలా ఉండనిస్తున్నారు? మా పిల్లలకు మేమే ఫీజులు కట్టుకుంటాము, సీమాంధ్ర వాళ్ల పిల్లలకు మేము ఫీజులు కట్టము అంటే ఎలా? ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తాము? ఆ పిల్లల మనోభావాలు ఏ విధంగా ఉంటాయి? సమయం దగ్గరపడుతోంది, ఫీజులు కట్టాలి, పిల్లలు ఎంతో ఆందోళనలకు గురవుతున్నారు. స్కాలర్‌షిప్పులపై ఆధారపడి సకాలంలో ఫీజులు కట్టలేక అప్పులు చేసి లేదా బంగారం కుదవబెట్టుకుని ఫీజులు కట్టే పరిస్థితి నెలకొని ఉన్న పిల్లల పరిస్థితి ఏమిటి? ఒకపక్క కాలేజీలు, పాఠశాలలు తెరిచే సమయంలో ఈ విధమైన విభేదాలు నెలకొంటున్నాయి.

ఇద్దరు ముఖ్యమంత్రులు కొద్ది రోజుల తేడాలో ప్రమాణస్వీకారం చేశారు, వారు ఇంకా పూర్తిస్థాయిలో బాధ్యతలు స్వీకరించారో లేదో నీటి దగ్గర కూడా గొడవలు మొదలయ్యాయి. పిల్లల ఫీజు దగ్గర గొడవలు మొదలయ్యాయి. పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దని నేను కోరుతున్నాను. మనమందరం ఐకమత్యంగా ఉండి ఈ సమస్యలపై పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. ప్రజల మనోభావాలను గాయపరచకూడదు. అందరం కలిసి పిల్లలకు వారి స్కాలర్‌షిప్పులు వస్తాయనే భరోసా ఇవ్వవలసిన అవసరం ఉన్నది. తెలంగాణా ప్రభుత్వం అని అనాలంటే కూడా నాకు బాధగా ఉన్నది. కానీ, తప్పదు కాబట్టి మాట్లాడుతున్నాను. మన ఆనందాలు పంచుకోవడానికి, మన బాధలు వ్యక్తం చేసుకోవడానికి దేవాలయం లాంటి ఈ ప్రాంగణంలో మనం కూర్చుని మాట్లాడుకుంటున్నాము. అధ్యక్షా, ఇది హృదయస్పందన అనుకోండి, హృదయవేదన అనుకోండి. ఎంతోమంది బిడ్డలు ఫోన్ చేసి మాకు ఫీజు రీయింబర్సుమెంట్ రాదా అని అడుగుతుంటే లేదయ్యా మంత్రిగారు శ్రీ యనమల రామకృష్ణుడుగారు చెప్పారు కదా ఖచ్చితంగా కడతాము, ఖంగారు పడవలసిన అవసరం లేదని చెప్పాను. ఉద్యోగస్తుల సంగతి తీసుకుంటే వారు ఇక్కడ ఇళ్లు కట్టుకున్నారు ఇప్పుడు పొమ్మంటే ఎక్కడకి వెడతారు? సీమాంధ్రలోనేమో ఇక్కడ రాజధాని రాబోతోంది, అక్కడ రాజధాని రాబోతోంది అంటూ స్థలాల రేట్లు బాగా పెరిగిపోయాయి. ఇది రియల్‌ఎస్టేట్ లేదా భూస్వాముల సమస్య కాదు. వాళ్లు స్థలాలు రేట్లు పెంచుకుని బాగుపడవచ్చు. కానీ, మనకి అది ముఖ్యం కాదు. సామాన్యుడు సింగిల్ బెడ్‌రూం ఫ్లాట్ కొనాలన్నా కొనలేని పరిస్థితి ఉన్నది. మనం ఎటు పోతున్నాము. భూముల విలువ పెరిగిపోతోందని సంతోషించాలా? రాజధాని వస్తోందని సంతోషించాలా? ఇళ్ల అద్దెలు పెరుగుతున్నాయని, రియల్ ఎస్టేట్‌వాళ్లు బాగుపడుతున్నారని సంతోషించాలా? ఈనాడు చంద్రబాబు నాయుడుగారు తీసుకున్న పదవి ముళ్ల కిరీటంలాగా ఉన్నది. కానీ, తప్పదు. అంతకన్నా సమర్థుడు లేరు. ఆయన సమర్థుడన్న కారణంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. చేసిన వాగ్దానాలకు ఆయన కట్టుబడి ఉన్నారు. సరైన ప్రణాళికా విధానంతో కేంద్రప్రభుత్వంలోని మోడీగారితో, అక్కడ క్యాబినెట్‌తో సంప్రదించి కలిసిమెలసి ఆలోచన చేసి మంచి చేద్దామనే ఉద్దేశ్యంతోనే చంద్రబాబునాయుడుగారు ఈనాడు ధైర్యంగా ఉండగలుగుతున్నారు. ఆయన నిర్విరామంగా పనిచేయగలుగుతున్నారు.

అధ్యక్షా, ఎంతసేపూ పొగుడుకోవడమే కాదు, సమస్యలను కూడా ప్రస్తావించుకోవాలి. పేపర్లో చూస్తున్నాము. రైతుల ఋణాలు మాఫీ అన్నారు ఎలా తీరుస్తారు అని అంటున్నారు. ఎందుకు ఆలస్యమవుతోంది అని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన తరువాత దీనిపై ఒక కమిటీ వేసి అధికారులతోను, అనుభవం ఉన్న నిపుణులతోను చర్చించి ఢిల్లీకి వెళ్లి వచ్చేంతవరకూ కూడా ఆగకపోతే ఎలా అధ్యక్షా? అన్నం వండి పెట్టడానికైనా అన్నీ సమకూర్చుకోవాలి కదా! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అలాగే ఉన్నది. పొయ్యి కూడా లేదు. ఇటుకరాళ్లు పెట్టి, మట్టి కుండ పెట్టి వండుదామంటే అవి కూడా లేవు. బియ్యం తేవాలి అందులో రాళ్లు ఏరాలి, నీళ్లు పోయాలి అన్నం ఉడకాలి తరువాత ఆకు తీసుకువచ్చి అన్నం వడ్డించాలి. పంచభక్ష్యపరమాన్నాలు లేకపోయినా పచ్చడన్నమైనా పెట్టాలి కదా! పప్పు అయినా వేయాలి కదా! అన్నం వండి పెట్టడానికే ఇంత ఏర్పాటు చేసుకోవాలి అన్నప్పుడు, ఈ రోజు ఋణమాఫీ అన్నప్పుడు కొంత ప్రొసీజర్ ఉంటుంది కదా! మా ప్రభుత్వం మాట తప్పే ప్రభుత్వం కాదు. చంద్రబాబు నాయుడు గారు ఖచ్చితంగా ఋణమాఫీ చేస్తారని, ఇచ్చిన మాట నెరవేరుస్తారనే నమ్మకం రైతాంగానికి, ప్రజలకు ఉన్నది. అయితే, ఆయా ఋణాలను ఎంతవరకూ మనం చేయగలం, ఎంత బడ్జెట్ ఉంది, కేంద్రప్రభుత్వం ఎంతవరకూ సహకరిస్తుంది అనేది చూడాలి కదా! అంతేగానీ, కమిటీ వేస్తే తప్పా అధ్యక్షా? గతంలో వై.యస్. రాజశేఖర రెడ్డిగారు కేంద్రప్రభుత్వంతో మాట్లాడే కదా చేశారు. రైతాంగానికి చేసే ఋణమాఫీపై ఎటువంటి అనుమానం లేదు. గతంలో బిల్ గేట్స్ వచ్చినా, బిల్ క్లింటన్ వచ్చినా, అన్నాహజారే వచ్చినా ఇతర దేశాలనుండి అనేకమంది నాయకులు వచ్చినా అందరూ మెచ్చుకున్నారు. డ్వాక్రా మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఉత్పత్తిని పెంచడం జరిగింది. రివాల్వింగ్ ఫండ్ ఇచ్చారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించారు. అమెరికా, సింగపూర్, మలేషియాలో కూడా వారిచేత ఎగ్జిబిషన్స్ పెట్టించారు. వాళ్లకు బ్రతుకు తెరువు నేర్పించడం జరిగింది. మంచి చీరలు కూడా కట్టుకోలేని స్థితిలో ఉన్న మహిళలు పట్టుచీరలు కట్టుకున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు చేశారు, పిల్లలను చదివించుకున్నారు. మహిళలకు రాయితీలు ఇచ్చి, వాళ్లను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వాళ్లకు గల పాత బాకీలను తీర్చాలనే సంకల్పంతో ఈనాడు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అన్నదమ్ముల్లా విడిపోదామన్నారు, సమస్యలను పరిష్కారం చేసుకుందామన్నారు. కానీ, ఈనాడు మాటల తూటాలను ప్రయోగించుకోకుండా మనం ఆవేశకావేశాలను లోను కాకుండా మంచి విషయాలలో పోటీ పడదామని నేను మనవి చేస్తున్నాను. మా రాష్ట్రం కన్నా మీ రాష్ట్రం మెరుగుపడాలని అనుకుందాము. కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తామని చెబితే, మాకు కూడా కావాలని తెలంగాణా ప్రభుత్వం అడుగుతోంది. ఇక్కడ ఇవాళ పరిశ్రమలు, యూనివర్శిటీలు, విద్యాసంస్థలు, ఐటి రంగం, ఔటర్ రింగ్‌రోడ్డు వంటి ఎన్నో సౌకర్యాలు ఈ హైదరాబాదులో ఉన్నాయి. నిమ్స్ వంటి ఆసుపత్రి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా ఉందా? తిరుపతిలో స్విమ్స్ ఉంది కానీ, అక్కడ కూడా అరకొరగానే పరికరాలున్నాయి. ప్రభుత్వ సంస్థలే కాకుండా ప్రైవేటు సంస్థలు కూడా ఇక్కడ ఉన్నాయి. వాటికొరకు ఎన్నివేల కోట్ల రూపాయలు మనం పెట్టుబడి పెట్టాము, ఎన్ని ఎకరాల భూమిని ఇచ్చాము. కొన్ని చోట్ల అన్యాక్రాంతమయింది కాదనలేము. కానీ, మూడు ప్రాంతాలవారికి సంబంధించి హైదరాబాదులో పెట్టుబడి పెట్టాము. ఇన్‌కంట్యాక్స్, సేల్స్‌ట్యాక్స్ వంటి అనేక టాక్సులు కడుతున్నాము. రిజిస్ట్రేషన్ ఛార్జెస్, టెలిఫోన్ బిల్స్ ఇతరత్రా అనేక ఛార్జీలను మనం పే చేస్తున్నాము. గ్యాస్, డీజిల్, పెట్రోల్ వంటివి ఏవి పెరిగినా మనం కడుతున్నాము. ఈ డబ్బంతా ప్రభుత్వ ఖజానాకు వెడుతోంది. 50, 60 సంవత్సరాలనుండి ఉన్న మన ఉమ్మడి ఆస్తి తీసుకువచ్చి ఇక్కడ పెట్టాము. హైదరాబాదులో యూనివర్శిటీలు కడుతున్నప్పుడు మనం అభ్యంతరం పెట్టలేదు. ఎందుకంటే ఇది మన రాజధాని కాబట్టి.

హైదరాబాదులో హాస్పిటల్ సౌకర్యం ఉన్నది, పిల్లలు చదువుకోవడానికి అనువుగా ఉన్నది అని మా ప్రాంతం నుండి చాలమంది ఇక్కడ ఇళ్లు కట్టుకుని ఉంటున్నారు. పిల్లలు అమెరికాలో ఉంటే ఇక్కడనుండి ఫ్లైట్ ఎక్కే అవకాశం ఉంటుంది వారు వచ్చినా  సౌకర్యంగా ఉంటుందని హైదరాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం ఉందని చాలామంది ఇక్కడ ఉంటున్నారు. అంతేగానీ ఈ విధంగా వట్టిచేతులతో పంపిస్తారని మేము ఊహించలేదు.

11.00 to 11.15 AM

గౌరవ గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపర్చిన  విషయాలపై నేను గౌరవ సభ్యులకు మనవిచేసేదేమంటే,  గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలన చేసేదారిలో  మనం సహకరించి సీమాంధ్ర ప్రాంతానికి  మనం న్యాయం చేసుకునే విధంగా, కేంద్రం నుంచి హెచ్చు నిధులు వచ్చే విధంగా, ఇంకా కావాలంటే మరికొంత వ్యవధిని తీసుకునే విధంగా మనమంతా సహకరించాలి. ఆనాడు శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాదు నగరం గ్రేటర్ హైదరాబాదుగా ఏవిధంగా మారిందంటే,  ఐదు తెలంగాణ జిల్లాలను  హైదరాబాదులో కలిపి ఒక జిల్లాలో అంతర్జాతీయ విమానాశ్రయం, మూడు జిల్లాలను కలుపుతూ ఔటర్ రింగురోడ్డు, మూడు జిల్లాల్లో ఐ.టి.రంగాన్ని నెలకొల్పడం ద్వారా జరిగింది.  ఇప్పుడేదో  ముంపు గ్రామాల వల్ల గిరిజనులకు అన్యాయం జరిగిందని అంటున్నారు కానీ,  అదే గిరిజనులు, పేదవారి భూముల ధరలు బాగా పెరగడం జరిగింది. ఇది సీమాంధ్రులు, సీమాంధ్ర ముఖ్యమంత్రుల సహకారం వల్ల కాదా  అని నేను అడుగుతున్నాను.  ఆనాడు గిరిజనులకు, దళితులకు న్యాయం చేయలేదా? వారంతా లబ్ధి పొందలేదా?   దళితులు, ఆదివాసీలు, గిరిజనులు ఎవరూ నష్టపోకుండా తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని నేను  తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.  కానీ, జరిగిన నష్టాన్ని ఏ విధంగా పూడ్చాలనే విధంగా మనమంతా కలిసి ఆలోచించుకోవాలి.

విద్యుత్తు విషయంలో శ్రీ చంద్రబాబునాయుడు గారు చాలా స్పష్టతను ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్తు  విషయంలో  ఏమి చెప్పారంటే, “విద్యుదుత్పత్తి ఎక్కువగా చేసే సామర్థ్యం మాకుంది, విద్యుత్ మిగులు ఎంత ఉన్నా మొట్టమొదట తెలంగాణ రాష్ట్రానికే ప్రాధాన్యం ఇస్తామని” ఆయన చెప్పడం జరిగింది.  శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మూడు సంవత్సరాలపాటు వర్షాలు లేని సమయంలో రైతులకు 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయగలిగామంటే, ఆనాడు విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలనుంచి కొనుగోలు చేయడం జరిగింది. ఆంధ్రప్రాంతం నుంచి విద్యుత్ రాకపోతే  మీ అసెంబ్లీకి రాదు, మీ ఇళ్లకు రాదు అని వారు మాట్లాడడం ఎంతవరకూ సబబు?  అది మంచి పద్ధతి కాదు.  మనం పరస్పర సహకారంతో ముందుకు వెళుతూ రెండు రాష్ట్రాలను బాగుచేసుకోవలసిన అవసరం ఉంది.  రెండు రాష్ట్రాల్లో  ఉన్న మంత్రులూ, ప్రతిపక్షనాయకులూ కలిసి కూర్చుని పరస్పర సహకారం అందించుకోవలసిన అవసరం కూడా  ఉంది.

తెలంగాణ ప్రజలు, రైతాంగం కోసం  బాబ్లీ ప్రాజెక్టుకు శ్రీ చంద్రబాబునాయుడు గారు  వెళ్లి ధర్నా చేసి లాఠీ దెబ్బలు తిని అవమానం పొందడం జరిగింది. ఆయన ఆల్మట్టి ప్రాజెక్టుకోసం పోరాడడం జరిగింది. అంతేగాక, ఆయన  శ్రీరాంసాగర్  ప్రాజెక్టువద్ద నిరాహారదీక్ష చేశారు. తెలంగాణ రైతాంగం కోసం ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో నిరాహారదీక్ష చేసి ఆరు  రోజులపాటు అన్నం

తినకుండా ఆయన ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారు. మనమంతా కలిసి ఉన్నాం కనుక తెలంగాణ రాష్ట్రానికి ఇది కావాలని కేంద్రప్రభుత్వాన్ని మేము కూడా ఖచ్చితంగా అడుగుతాము. అటు తెలంగాణ, ఇటు సీమాంధ్ర ప్రజలకు కూడా న్యాయం జరగడం కోసం కూడా పోరాడతామని శ్రీ కె.చంద్రశేఖరరావు కూడా చెప్పడం జరిగింది. మాటలేకాక చేతల విషయంలో కూడా చూపిద్దాం. తెలంగాణ ప్రజల అభివృద్ధికోసం, పరిశ్రమలు, ప్రాజెక్టులు, నిధులు, విధులు మొదలైన అనేక విషయాల్లో శ్రీ చంద్రబాబునాయుడుగారు కూడా తప్పకుండా సహకరిస్తారు. అదే విధంగా, శ్రీ కె.చంద్రశేఖరరావు కూడా "మనం హైదరాబాదుతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకున్నాము, సీమాంధ్ర ప్రజలు కూడా హైదరాబాదు అభివృద్ధికి సహకరించారు, వారి వల్లనే ఆదాయం వస్తూ ఉంది, వారి మూలంగానే హైదరాబాదుకు పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, వచ్చాయి కాబట్టి పరస్పర సహకారంతో ముందుకు వెళదామనే" మానవతా దృక్పథంతో ఆలోచించి శ్రీ చంద్రబాబునాయుడుగారికి సహకరించాలని సభద్వారా తెలియజేస్తున్నాను. ఈ రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందే విధంగా ఇరువురు ముఖ్యమంత్రులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, గవర్నర్‌గారి ప్రసంగంలోని అంశాలను అందరూ అర్థం చేసుకుని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం దాతలందరూ విరివిగా విరాళాలివ్వాలని నేను తమరిద్వారా కోరుకుంటున్నాను. దానితోపాటు కేంద్రప్రభుత్వం కొత్తప్రభుత్వమైన సీమాంధ్ర ప్రభుత్వానికి సహకరించాలని, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం, ప్రకాశం మరియు ఇతర జిల్లాలను అభివృద్ధి చేయడం కోసం కమిటీలను నియమించి, శాసనపరిషత్ సభ్యులంతా కలిసి పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని నేను తమరిద్వారా కోరుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి మేమంతా ఖచ్చితంగా సహకరిస్తాము. ఎందుకంటే, మనమంతా తెలంగాణలోనే ఉన్నాము. ఇక్కడే పిల్లలు, మనవలు పుట్టారు, అందరూ చదువుకున్నారు. నాకు ఇక్కడ ఎటువంటి పెద్ద ఆస్తిపాస్తులు లేకపోయినా నా తోటివారి గురించి నేను ఆలోచిస్తున్నాను. మనమంతా విద్యార్థులు, ఉద్యోగులు, చిరు ఉద్యోగులు, సామాన్యులు, అతి సామాన్యుల గురించి ఆలోచించి, సీమాంధ్ర ప్రజలకు అన్యాయం జరగకుండా, అటు తెలంగాణ, ఇటు సీమాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, సభలో ఎలాపడితే అలా మాట్లాడే విధానానికి స్వస్తి పలికి, పరస్పర సహకారంతో రెండు రాష్ట్రాలు త్వరితగతిన అభివృద్ధి చెందడానికి అన్ని పార్టీలు, ప్రాంతాలు, కులాలు, మతాలకు అతీతంగా మనమంతా ఉండాలని గౌరవ గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, నేను ఎక్కువసేపు మాట్లాడినా సోదరులు, గౌరవ సభ్యులంతా ఎంతో ఓపికతో విన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, అందరూ పరస్పర సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుకోవడానికి కృషిచేయాలని కోరుకుంటూ నేను శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభలో ఉన్న కొత్త మంత్రులను ఈ సందర్భంగా పరిచయం చేస్తున్నాను. శ్రీమతి పి. సుజాత, స్త్రీ శిశు సంక్షేమశాఖ, శ్రీ ఎన్. చినరాజప్ప, ఉపముఖ్యమంత్రిగారు, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ, శ్రీ సిద్ధా రాఘవరావు, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మొట్టమొదటి ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చిన తమరికి మరియు గౌరవ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రం విడిపోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధిగా చాలా ప్రయత్నం చేశాం. కానీ రాష్ట్రం విడిపోయింది, కొత్త రాష్ట్రంలోకి వచ్చాం. దానిని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలనే విషయంపై గౌరవ సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డిగారు మరియు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు ఇంతకుముందే చెప్పారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి అభివృద్ధిపై చాలా మంచి విజన్ ఉంది, ఆయన ప్లాన్ చేస్తారు, మీరు సహకరించాలని వారు కోరారు. మేము కూడా తప్పకుండా సహకరిస్తాం. ప్రజలకు ఉపయోగపడేది, ఈప్రాంతాన్ని అభివృద్ధి పరచేది ఏదైనా ఉంటే రాజకీయాలకతీతంగా మేము తప్పకుండా సహకరిస్తామని సభాముఖంగా నేను హామీ ఇస్తున్నాను. రెండు రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగువారుగా మనందరం సుఖసంతోషాలతో, ఐక్యంగా ఉండాలని కోరుకునే వారిలో నేను మొదటివాడిని. ఆంధ్రప్రదేశ్‌కు అద్భుతమైన భవిష్యత్తు ఉంది, అందులో అనుమానం లేదు. కాబట్టి మంచి ప్రణాళికలను రూపొందించుకొని వాటిని సక్రమంగా అమలు చేసుకుంటే తప్పకుండా అభివృద్ధి చెంది, మన జీవన ప్రమాణాలను మెరుగుపరచుకునేటటువంటి అవకాశం ఉందనే దానిపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. దానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి, మంత్రులు మరియు ట్రెజరీ బెంచెస్ పైన ఉందనేది మరొకసారి తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను. ఈ ప్రాసెస్‌లో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే తప్పకుండా ఈ సభలోనే కాకుండా బయట కూడా వ్యతిరేకించడానికి మేము ఏమాత్రం వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అభివృద్ధి అనేది చాలా ఇంక్లూజివ్‌గా ఉండాలి. అందరి అభివృద్ధిని ఆకర్షించే విధంగా ప్రణాళికలను రూపొందించాలి. ఒక ప్రాంతానికి అనుకూలంగానో, ఒక ప్రాంతాన్ని నెగ్లెక్ట్ చేసే విధంగానో లేక కొన్ని సామాజిక వర్గాలను తృణీకరించే పద్ధతిలోనో ప్రణాళికలు ఉండకూడదు. అప్పుడే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేక భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నా, వారంతా కోరుకునే inclusive growth అనేది మనం సాధించగలుగుతాము.

As per the Constitution of India, under Part-III, we are having Fundamental Rights i.e. Equality, Fraternity and Liberty. Apart from that, under Part-IV, we are also having Directive Principles of State Policy. ఇవన్నీ ఈ రాష్ట్రంలో పూర్తిగా పరిఢవిల్లాలని దాని ఫలాలు ప్రతిఒక్కరూ అందుకునే రకంగా సరియైన వాతావరణం కల్పించాలని తమరిద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

I am always conscious of that and some times I am also associated with the policy. కానీ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, I thought, he is a changed man. పది సంవత్సరాల పాటు ఆయన ప్రతిపక్షంలో కూర్చున్నారు కానీ ఆయన మాటలు, కాంగ్రెస్‌పైన చేస్తున్న విమర్శలు లేదా పరిహాసాలు చూస్తుంటే ఒక విధమైన అహంకార పూరితమైన ధోరణి కనిపిస్తోంది. నేను ఆయనను విమర్శించాలని చెప్పడం లేదు. మావారి అబ్జర్వేషన్స్, ఫీలింగ్స్‌ను మాత్రమే నేను చెబుతున్నాను. మొన్ననే గుంటూరులో సమావేశం

జరిగింది. సాధారణంగా పది సంవత్సరాల తరవాత ఆశించని ఫలితాలు వచ్చినప్పుడు మనుషులు చాలా jubilationలో ఉంటారు. ఆ jubilationలో దానిని సెలబ్రేట్ చేసుకునే అవకాశం కూడా తీసుకుంటారు. దానిలో తప్పు కూడా ఏమీ లేదు. అందుకోసం నాలుగు రూపాయలు ఖర్చు కూడా పెట్టుకుంటారు. దానికి కూడా తప్పు లేదు. దానిని నేను తప్పు పట్టడం లేదు. సెలబ్రేషన్ చేసే సమయంలో కొంత మొత్తం ఖర్చవుతుంది. కానీ, అక్కడ ఏమన్నారంటే, ఇరవై సంవత్సరాలపాటు కాంగ్రెస్ పార్టీకి అడ్రస్ ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్రస్ లేకుండా చేసే శక్తి ఈ భారతదేశంలో ఎవరికైనా ఉందా అని నేను ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: (మైకు లేకుండా) ఈరోజు ప్రజలిచ్చారు కదా!

శ్రీ సి. రామచంద్రయ్య : ఉండండి, అప్పుడే ఎలా చెబుతా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఒక్క సీటు కూడా గెలువలేదు కదా!

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, వారు సభలో ఎప్పుడు మాట్లాడినా, I have not intervened at any point of time. I am also appealing to all the Hon'ble Members through the Chair that you should not intervene in between. I am not such a Member to hear such sort of baseless allegations. 1977వ సంవత్సరంలో జనతా పార్టీ ప్రభంజనం చూశాము. శ్రీ జయప్రకాశ్ నారాయణ, శ్రీ మురార్జీ దేశాయ్ లాంటి పెద్ద, పెద్ద నాయకులు అధికారంలోకి వచ్చారు. శ్రీమతి ఇంధిరా గాంధీగారు ఈ దేశాన్ని 20, 25 సంవత్సరాలపాటు పాలించారు. ఇక ఆమె చరిత్ర కూడా అయిపోయిందని అన్నారు. కేవలం నాలుగు సంవత్సరాల తర్వాత ఆమె మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఇంతెందుకు, మా పెద్దాయన శ్రీ ఎన్.టి. రామారావు గారు, ఆయనను ఒక డివైన్ పర్సనాలిటీగా కొలిచేటటువంటి ప్రజానీకం ఉన్నారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పుడు ఇరవై సంవత్సరాలపాటు మాకు అడ్డం లేదని నేనూ అప్పట్లో భావించాను. కానీ, 1989వ సంవత్సరంలో ఏమైంది? తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. కల్వకుర్తిలో శ్రీ ఎన్.టి. రామారావు గారు కూడా ఓడిపోయారు. అదేవిధంగా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 1995వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చారు. రాబోయే 20 సంవత్సరాలు నేనే అధికారంలో ఉంటానని ఆయన భావించి విజన్ 20-20 అనే ఒక ప్రణాళికను రూపొందించుకున్నారు. It is a very good intention. నేను తప్పుపట్టడం లేదు.

ఉ.11.15

ఇరవై సంవత్సరాలు నేను అధికారంలో ఉంటాను అని ఒక బృహత్తర ప్రణాళికను తయారు చేశారు. ఏమైనారు 2004లో? పది సంవత్సరాలు అధికారంలో లేకుండా పోయారు. రెండు సీట్లున్న భారతీయ జనాతా పార్టీ ఇవాళ ఖచ్చితమైన మెజారిటీతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 400 పైచిలుకు సీట్లు ఉండే కాంగ్రెస్ పార్టీ 40 సీట్లకు పడిపోయింది. నేను ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే.. అంత గర్వపడొద్దండి. ప్రజలను అంత గ్రాంటెడ్‌గా తీసుకోకండి. ఎవరు అధికారంలో ఉండాలో, ఎవరు ప్రతిపక్షంలో ఉండాలో, ఎవరు మనలను పరిపాలించాలి అనేది ప్రజలు నిర్ణయిస్తారు, ప్రజలే న్యాయనిర్ణేతలు, వాళ్లే చూసుకుంటారు. కాబట్టి వారిని గ్రాంటెడ్‌గా తీసుకుంటే, పాత ఫలితాలు ఎలా ఉంటే అదేవిధంగా కొత్త ఫలితాలూ ఉంటాయి. ఎంతో ఎదిగేకొద్దీ

వినమ్రంగా ఉండాలి. Let us follow the illustrations of Delhi. మోడీగారు ఏమన్నారు? నాకు మెజారిటీ వచ్చినా మీరు ఉంటేనే సంపూర్ణం అవుతుంది. I will carry my opposition with me. బృహత్తరమైన గమ్యం మనకు ఉంది, దాన్ని పూర్తి చేయడానికి మీ అందరి సహకారం అవసరం అన్నారు. అలాంటి స్ఫూర్తి ఉండాలని కోరుకుంటున్నాను. ఆ స్ఫూర్తి ఎప్పుడు వస్తుందంటే.. ఇటువంటి అపహాస్యం మాటలు మాట్లాడుతుంటే, భిన్నమైన స్ఫూర్తి వచ్చి వాతావరణం కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. It is not an easy task. పాపం ఆయనకు నిద్ర రాదు. నేను పూర్తిగా సహకరిస్తాను. ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్, ప్రాక్టికల్ డిఫికల్టీస్ అన్నీ నాకూ తెలుసు, కాబట్టి వినమ్రతంగా ఉంటే సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం, కానీ మమ్ములను అపహాస్యం, పరిసాహాసం చేస్తే we know how to answer.

అధ్యక్షా, గవర్నరు గారి ఉపన్యాసంలో, ఇదొక paradoxical situation. గవర్నరు గారు తెలంగాణాలో, ఆంధ్రాలోనూ గవర్నరే. గవర్నరు గారి ఉపన్యాసంలో అక్కడా, ఇక్కడా కొంత తేడాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తుల పంపకాల్లో అసమానతలున్నాయని చెప్పారు, తెలంగాణలో పంపిణీ సరిగా ఉందన్నారు. ఒకే గవర్నరు విభిన్నమైన అభిప్రాయాలు చెప్పారు. ఇంకా చాలా విషయాలున్నాయి, నేను అందులోకి వెళ్లదలచుకోలేదు. I pity him. కేబినెట్ తయారుచేసిన నివేదికనే ఆయన చదవాలి. ఇరు రాష్ట్రాలు వారికి అనుగుణంగా నివేదికను తయారు చేశారు. ఈ నివేదికలోని రెండవ పేరాలో సమైక్యాంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన నిర్ణయం, విభజించిన తీరు చాలా అసంతృప్తిని కలిగించేదిగా ఉందన్నారు. సార్ నేను ఒకటే అడుగుతున్నాను, ఈ విభజనకు ఎవరు జవాబుదారీ?

(ఆ సందర్భంలో కొంతమంది సభ్యులు కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు)
అన్ని పార్టీలూ జవాబుదారి. We are all responsible for it. మీరు ప్రజల్లోకి వేరే విధంగా తీసుకెళ్లి ఉండవచ్చు.)

(ఆ సందర్భంలో మాట్లాడబోతున్న అధికారపక్ష సభ్యులతో మీరు తరువాత మాట్లాడండని సూచించారు.)

Please, Hon'ble Members should not interfere in between. It is a fact, తెలంగాణ రాష్ట్రం కోసం 60 సంవత్సరాలుగా ఉద్యమం జరుగుతున్నా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు తెలంగాణ ఇవ్వలేదు? నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వంటి కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఇవ్వలేదు? ఎందుకు ఇప్పుడు తెలంగాణ ఇచ్చేటువంటి పరిస్థితి వచ్చింది? Because, there was a political consensus. ఒక్క సి.పి.ఐ.యం తప్ప అన్ని పార్టీలు ఒప్పుకున్నాయి, అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, it has taken a decision. ఆ నిర్ణయం తీసుకునే ముందు అన్ని పార్టీలు విన్నారు. మేము కూడా దీన్ని చాలా వ్యతిరేకించాం, అధికారపక్ష నాయకునిగా నేను ఈ సభలో ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానం చేసి బిల్లు పాస్ చేయవద్దని రాష్ట్రపతిగారికి పంపిన కార్యక్రమంలోనేను ప్రధాన పాత్ర పోషించాను. కానీ దానికి కారణం ఎవరు? మా పొలిట్ బ్యూరోలో ఒక తీర్మానం చేశాం, మీరు దీన్ని విభజిస్తే మాకు అభ్యంతరం లేదని లేఖ ఇచ్చిన గొప్ప వ్యక్తి ఎవరు? మీ నాయకుడు.

( ఆ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి లేచి మీరు అవాస్తవాలు చెప్పకండి, ప్రతి ఒక సభ్యుడు ఈ రాష్ట్ర విభజన వద్దని వంద రోజులు సభను నడవనీయకుండా ఆపిన సందర్భాలున్నాయి. ఇటువంటి విషయాలను ప్రక్కన పట్టి అందరూ ఒప్పుకుంటే ఇచ్చామనే మాట అవాస్తవమని ఆ మాటను ఉపసహరించుకోవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు.)

అధ్యక్షా మేము తీర్మాన ప్రతిని కూడా కోడ్ చేస్తాం.

(ఆ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మహమ్మద్ జానీ కల్పించుకొని సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి మాటలను తీవ్రంగా వ్యతిరేకించారు.)

సార్ నేను మాట్లాడే విషయాలు వారికి అభ్యంతరకరంగా ఉంటే తరువాత మాట్లాడమనండి, ఈ సమయంలో ఇలా కల్పించుకోవడం మంచిది కాదు. I am appealing to the Chair that whatever the time that was wasted by the Ruling Party Members, it should be compensated. Moreover, it is an advantage to me. I will be getting more time to express my views on the Floor of the august House. దయచేసి నాకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం కల్పించండి.

(సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి మాట్లాడుతూ, వాస్తవాలు మాట్లాడకుండా నిందలు మోపుతున్నారని అన్నారు, అందుకు సభ్యులు శ్రీ మహమ్మద్ జానీ కల్పించుకొని అవి వాస్తవం అని అన్నారు)

ఈ విధమైన ప్రొవొకేషన్‌లో ఇంకా ఎక్కువగా వస్తాయి. How he will be allowed to talk, when I am on my legs. నేను నిలబడినప్పుడు మీరు అతన్ని ఎలా మాట్లాడనిస్తారు?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ప్రతి పక్షనాయకుడు చెప్పినట్లు మేము ఆ పరిస్థితికి కారణమైతే, ఎన్నికల ఫలితాల్లో ప్రస్తుతం మాకు వచ్చిన సీట్లు వారికి, వారికి వచ్చిన సీట్లు మాకు వచ్చి ఉండేవి, దాన్ని గుర్తుపెట్టుకోవాలని చెపుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఇప్పుడు దాని అనాలసిస్‌ను ఇస్తాను, మీకు ఎక్కడ తగులుతుందో చూసుకోండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః ప్రస్తుత ఎన్నికలు కేవలం ఈ రాష్ట్ర విభజన ంఅంశం మీదనే జరిగాయి, చంద్ర బాబునాయుడు నిజమైన సమైక్యవాది గనుకనే ప్రజలు పట్టం కట్టారు. దాన్ని ప్రక్కన పెట్టి విభజనకు కేవలం చంద్రబాబునాయుడు గారని అనడాన్ని ఉపసహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI C. RAMACHANDRAIAH: If this is the situation I will withdraw Sir. If this the attitude, I will abstain myself. I never tolerate this type of attitudes.

MR. CHAIRMAN ః Please, continue Ramachandraiah garu.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇంతకన్నా పెద్ద సభల్లో మాట్లాడాము సార్, చెప్పినవి మీకు అభ్యంతరకరంగా ఉంటే మీరు అభ్యంతరం తెలపవచ్చు. చారిత్రకంగా జరిగినవి, రికార్డులలో ఉన్నవి.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష నాయకులు రామచంద్రయ్య గారంటే మాకందరికీ బాగా అభిమానం. నేను ఒక్క విషయం చెప్పాలి, చంద్రబాబునాయుడు గారు అహంకార ధోరణిలో మాట్లారని అన్నారు. చంద్రబాబునాయుడు గారంటే మాకంటే రామచంద్రయ్య గారికే అనుబంధం ఎక్కువ. ఇద్దరూ మంచి స్నేహితులు, చంద్రబాబునాయుడు గారి గురించి ఆయనకు బాగా తెలుసు. ఏ ఒక్కరోజు ఆయన అలా ప్రవర్తించలేదు, చాలా నెమ్మదిగా, అణకువగా ప్రవర్తిస్తూ వచ్చారే గానీ, ఎక్కడా అహంకార ధోరణిలో ఆయన ప్రవర్తించలేదు, అటువంటి ఆలోచన ఎట్టి పరిస్థితిలో కూడా ఆయనకు లేదు. కాబట్టి ఆయనేమైనా అపార్థం చేసుకుంటే దానిని ఉపసంహరించుకోవాలి. రెండవదిగా, ఈ రాష్ట్ర విభజన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆరు కోట్ల మంది ప్రజలు వ్యతిరేకించారు. సమ్మెలు, ఉద్యమాలు, నిరాహార దీక్షలు చేశారు. నేను కూడా పుట్టపర్తిలో అయిదు రోజులు నిరాహార దీక్ష చేశాను. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయలు కూడా వ్యతిరేకించారు. అందరూ వ్యతిరేకించినా ఈ విభజనకు ప్రధాన కారణం శ్రీమతి సోనియాగాంధీ గారేనని, ఆంధ్రప్రదేశ్‌లో చిన్న పిల్లాడి నుండి కాటికి పోయే వృద్ధుని వరకు కాంగ్రెస్ పార్టీ అని నమ్మడం వల్లే 130 సంవత్సరాల చరిత్ర గలికి ఉండి కూడా ఒక్క శాసన సభ సీటు లేకపోవడం గుర్తించాలి. (ఆ సందర్భంలో కొందరు అధికార పక్షం సభ్యులు తమ బల్లలు చరిచారు)

మిస్టర్ చైర్మన్ : రామచంద్రయ్య గారు..

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, వాళ్లు మాట్లాడటం పూర్తయితే నేను మాట్లాడతాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : మానాయకుడు లేఖ అన్ని ప్రాంతాలకు న్యాయం చేయమని ఇచ్చారు, అంతేగానీ ఏకపక్షంగా హైదరాబాదుతో కూడిన తెలంగాణ ఇవ్వమని చెప్పలేదు. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాల పాటు పరిపాలించారు, ఆయనకు అన్ని ప్రాంతాల ప్రజల మీద అభిమానం ఉంది. కాబట్టి ఏ ప్రాంతానికి అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని చెప్పారు. ఈ విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకోవాలి, ఇందులో తెలుగుదేశం పార్టీకి బాధ్యత లేదని నేను తెలియజేస్తున్నాను.

SRI C. RAMACHANDRAIAH: Where is the end for this? I will take strong objection Sir. Let all the Members from Treasury Benches talk then I will respond. What is this Sir? మేము కాళ్లపై నిబడి ఉన్నప్పుడు మాట్లాడుతున్నారు.

MR. CHAIRMAN : Please, continue Ramachandraiah garu. You have to control your emotions.

శ్రీ సి. రామచంద్రయ్య : మేము వాస్తవాలు చెపుతుంటే మీరెందుకు మాట్లాడుతున్నారు. Chairman Sir, if there is congenial atmosphere, then I will talk. Otherwise, I will leave the House. Let it be go on record that the Leader of Opposition abstained from the speech. విభజన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని అన్నారు. ఈ వాతావరణానికి

కారణమెవరు? తెలంగాణలో మా లేఖ ద్వారా తెలంగాణా వచ్చిందని క్లెయిమ్ చేస్తున్నారు. ఇక్కడ వీళ్లేమో వేరే విధంగా చెపుతున్నారు. చంద్రబాబునాయుడు గారు రెండు కళ్లు అంటున్నారు. నిజమే అందరికీ రెండు కళ్లుంటాయి. తెలంగాణలో మా వల్లే వచ్చిందని చెప్పుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాకు సంబంధం లేదు, ఇది కేవలం సోనియాగాంధీ గారి వల్లే వచ్చిందని చెపుతున్నారు. The decision has been taken by Smt. Sonia Gandhi and the then Hon'ble Prime Minister of this Country. The way the State has been bifurcated was not at all in a satisfactory manner. చంద్రబాబు నాయుడు గారి పాత్ర ఏమిటి? ఆయన ఏమి చేయాల్సింది, ఏమి చేయగలిగాడు? He never participated in Assembly for the division. ఒక్కరోజైనా సభకు రాలేదు. You abstained the meeting. మీరిచ్చిన లేఖలో ఒక్క వాక్యము కూడా సీమాంధ్రకు ప్రయోజనం చేకూర్చే విధంగా లేదు. మీరు లేఖను పరిశీలించండి. హోమ్ శాఖ బిల్లుపైన సూచనలిమ్మని అడిగితే, they have not responded. దీనిపై ఒక్క వాక్యము కూడా చెప్పకుండా పార్లమెంటులో పాల్గొనడమేంటో చెప్పండి. పగటివేషగాళ్ల లాగా కొరడాలతో బయట కొట్టుకోవడం, పేపర్లు చించడం తప్ప పార్లమెంటు సభ్యులు ప్రవర్తించే విధంగా ప్రవర్తించలేదు.

( ఆ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి లేచి మీ సభ్యులు కూడా పెప్పర్ స్ప్రేలు చేసిన విషయాన్ని ప్రస్తావించకుండా..... మా వారైనా అది తప్పే అని చెపుతానని ప్రతిపక్ష నేత శ్రీ సి. రామచంద్రయ్య సమాధనమిచ్చారు. శ్రీ సతీష్ లేచి ఇంకనూ మాట్లాడబోయారు)

I am again appealing to you. I am not yielding Sir. This type of attitude I wont tolerate. వాస్తవాలు వినే ధైర్యము ఉంటే వినండి లేకపోతే దయచేయండి.

Sri R. PADMA RAJU: (without mike) When the Leader of Opposition is on his legs, it is not proper to intervene like this. There should not be any interruptions in between.

ఉ.11.30

SRI C.RAMACHANDRAIAH: I can appreciate the feelings of Mr. Satish. Let this House pass a unanimous resolution to the Chief Minister that he should be inducted into Cabinet. Then he will keep calm.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : విభజన గురించి మాట్లాడేటప్పుడు, నూటికి నూరుపాళ్లు ఇది కాంగ్రెస్ తప్పిదము.

SRI C.RAMACHANDRAIAH: Is this House his personal fiefdom? ఎప్పుడంటే అప్పుడు లేచి మాట్లాడడమేమిటండీ? What is this?

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : న్యాయంగా, ధర్మంగా ఉన్న విషయాలు చెప్తే మాకు అభ్యంతరం లేదు. కానీ అవాస్తవాలను మాకు ఆపాదించే ప్రయత్నం చేస్తే దానిని తప్పకుండా అడ్డుకుంటాము.

SRI RUDRARAJU PADMARAJU: Chairman Sir, I request the Treasury Benches to express their opinion when their turn comes. It is unfair on the part of

the Ruling Party to obstruct or intervene when the Leader of the Opposition is on his legs.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: When the Leader of Opposition makes wild and baseless allegations against the Party, how we can keep quiet.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మా లీడర్ మాట్లాడుతుంటే మీకు ఎందుకు ఇబ్బంది?

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఏదంటే అది మాట్లాడతామంటే ఎందుకు మాట్లాడిస్తామండీ? విభజన గురించి మీరు మాట్లాడేటప్పుడు నూటికి నూరుపాళ్ళు ప్రజలందరూ కూడా చంద్రబాబునాయుడు కరెక్టు అని తీర్పు ఇచ్చారు.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : నేనేమైనా గవర్నర్‌నా మీరు రాసిస్తే ఇక్కడ చదవడానికి?

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారూ...

SRI C.RAMACHANDRAIAH: I am not a Governor. Just because we have been defeated, don't think that you can let us down. You can't do it.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : మమ్మల్ని సపోర్టు చేయమని అనడం లేదు. కానీ అవాస్తవాలు మాత్రం ఈ సభలో మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ సి.రామచంద్రయ్య : మీరు డిస్ప్యూట్ చేయండి తరువాత.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : డిస్ప్యూట్ చేయడమేంటి సార్. ఆ మేరకు ప్రజలు కూడా తీర్పునిచ్చారు. ప్రజలు తీర్పునిచ్చిన తరువాత మీరు మాట్లాడడమేమిటి?

శ్రీ యం.వి.యస్ శర్మ : ప్రజలు తీర్పునిచ్చిన తరువాత మాట్లాడవచ్చు సార్. మేమూ ప్రజలమే.

MR CHAIRMAN: (referring to Sri P. Venkat Rao) Please sit down, I will give you time. Now, I have given the mike to Sri Ramachandraiah garu.

శ్రీ సి.రామచంద్రయ్య : మాట్లాడడానికి అవకాశం లేనప్పుడు మైక్ ఇచ్చి ఏమి ప్రయోజనము? Sir you should control, otherwise we will abstain. Otherwise, let the Leader of the House be summoned to the House. ఇట్లా నేను మాట్లాడలేను సార్. I am sorry, I am a different person. ప్రతి స్టేజిలో, ప్రతి సెంటెన్స్‌లో అడ్డంకులేమిటి సార్. One should have the courage to accept the facts, that too historical facts, which have been recorded and they are there in the Ministry of Home Affairs. నేను చాలా డీసెంట్‌గా చర్చ చేస్తుంటే మీరు ఈ విధంగా ప్రవర్తిస్తుంటే మేము కూడా చాలా మాట్లాడాల్సి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారూ కూల్‌గా మాట్లాడండి. మీరు చాలా సీనియర్.

శ్రీ సి.రామచంద్రయ్య : ఏంటి సార్ ఇది. I have never seen this type of atmosphere.

SRI M.V.S. SARMA: You should regulate the Treasury Benches.

మిస్టర్ ఛైర్మన్ : నేను అందరికీ సమయమిస్తాను.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఏ విధమైన అసంతృప్తి అని అడుగుతున్నాను. మీరు ఏమి ఆశించారు? దీనిలో మీరు అసంతృప్తి చెందడానికి ఏమి లేదు. మీరేమి డిమాండ్ చేశారు? What is Chandrababu Naidu's contribution towards this? మీరు క్రిటిసైజ్ చేశారు దీనిలో. Sir, he should have the sagacity to accept Congress Party which was instrumental in bringing a package which is going to be the foundation for development of Andhra Pradesh. ఏదైతే డివిజన్ చేశారని తప్పులు పడుతున్నారో, దేనికైతే మేము పూర్తిగా కారణం కాదో, అన్ని రాజకీయ పార్టీలు దానికి కారణం. కానీ ప్రజల దగ్గరకు మీరు వెళ్ళి ఒక విషపు ప్రచారం చేశారు. ప్రజలు దానిని నమ్మేటట్లు చేశారు. దానిని డిస్‌మాంటిల్ చేయడానికి మాకు సమయం లేకుండా పోయింది. దానినే అడ్వాంటేజ్‌గా తీసుకున్నారు. ప్రజలిచ్చినటువంటి తీర్పును మేము ఒప్పుకుంటాము. ముఖ్యమంత్రిగారు ఈ విధంగా మాట్లాడారని నేను ఇంతకుముందే చెప్పాను. వాళ్ళకన్నా వీళ్ళు ఎక్కువగా మాట్లాడుతున్నారు. prorocation కాదా ఇది. నేను చంద్రబాబునాయుడు గారిని అడుగుతున్నాను. మీరు ఏమి డిమాండ్ చేశారు? ఏమి ఇవ్వలేదు?

శ్రీ వెంటక సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : విభజన వద్దని అడిగాము మేము.

శ్రీ సి.రామచంద్రయ్య : అది మనందరమూ అడిగాము. ఆంధ్ర ప్రభుత్వానికి చెందిన మంత్రులు కేంద్రప్రభుత్వానితో నెగోషియేట్ చేసి మొత్తము ఆ ప్యాకేజ్ తీసుకురావడం జరిగింది. Can Chandrababu Naidu bring steel plant to Kadapa even if he is CM for forty years? లేకపోతే ఒక యాభై సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే పోలవరం కంప్లీట్ చేయగలుగుతారా? చంద్రబాబునాయుడు చెప్తున్నారు పునాదుల నుంచి డెవలప్ చేయాలని. ఏమి సార్ ఆదిమవాసులమా మేము. బట్టలు తొడుక్కోవడంలేదా? తిండి తినడం లేదా? మాకేమీ ఇళ్ళు లేవా? Sir, Andhra Pradesh is a well developed area. ఒక్క హైదరాబాద్‌లో ఉండేటటువంటి వెసులుబాట్లు కానీ, ఫెసిలిటీస్ కానీ, రెవెన్యూ విషయంలో కానీ మనం deprive అయినాము కానీ in what way we are inferior to other people. అరవై లక్షల పై చిలుకు ఆయకట్టు ఉండేటటువంటి ప్రాంతం ఉంది. అదేమీ విభజనలో పోలేదే? ఇక్కడుంటేటువంటి హాస్పిటల్స్, విద్యా సంస్థలు పోలేదే? పోర్ట్స్ పోలేదే? ఎందుకు ప్రతిసారీ పునాదుల నుంచి డెవలప్ చేయాలని అంటున్నారు. యుద్ధం వచ్చినప్పుడు జపాన్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఉందని ఆ మధ్య ఒకసారి చెప్పారు. Is it a war ravaged State? నాకు అర్థం కావడంలేదు. అంటే రేపు మీరు డెవలప్ చెయ్యలేకపోతే, ఆ చెయ్యలేని దానికి ఇప్పుడే జస్టిఫికేషన్ కొరకు ఒక ప్లాట్‌ఫాం తయారుచేసుకుంటున్నారా మీరు. దేనికి ఈ స్లోగన్ పెడుతున్నారు? ఎందుకు ఈ భావజాలం? We are quite safe.

విభజనకు ముందు ఆంధ్రప్రదేశ్‌లో దారిద్ర్య రేఖకు దిగువన ఎంతమంది ఉన్నారో ఇప్పుడు కూడా అంతమందే ఉన్నారు. అలాగే దారిద్ర్యరేఖకు ఎగువన అప్పుడు ఎంతమంది ఉన్నారో అంతమందే ఇప్పుడూ ఉన్నారు. అప్పుడున్న పొటెన్షియాలిటీ అలాగే ఉంది. మనకు ఒక వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతముంది. అది అప్పుడూ ఉంది, ఇప్పుడూ ఉంది. లేనిదల్లా ఒక్క హైదరాబాద్. అయితే హైదరాబాద్ విషయంలో ఫిజికల్‌గా కాకున్నా సెంటిమెంటల్‌గా మనం కొద్దిగా దెబ్బతిన్నాము. ముందు నుంచి ఆ విధంగా బిల్డప్ చేశారు. పదిహేను వేల కోట్ల రూపాయల లోటు. అది కరెక్టే. It is being compensated by the Government of India. చట్టము చేశారు దీనిలో. Sir, any assurance from Government of India will be oral or may be a commitment from the House, but the credit for incorporating it in the enactment goes to Congress Party. కానీ వాటిని చట్టము చేసినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఆంధ్రప్రదేశ్‌లో ఇవన్నీ చేయడానికి కానీ, అభివృద్ధి చేయడానికి కానీ మేము సహకారం ఇస్తాము. అయితే అభివృద్ధికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్‌పార్టీ లేకుంటే అవన్నీ వచ్చేది కాదు. ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదాను పది సంవత్సరాలు పెంచమని అడిగిన ఒక గొప్ప నేత ఈ రాష్ట్రానికి జాతిపిత అయిపోతున్నాడు, దానిని క్లెయిం చేసుకుంటున్నాడు. ఎంత తెచ్చినా క్రెడిట్ లేకపోవడమేగాక, అభినందించేటటువంటి సంస్కృతి మనకు లేదు.

ఇక గవర్నర్ గారి ప్రసంగంలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో చేసిన నిబంధనలు తగినంతగా లేవు. అవకాశాల నష్టాన్ని సరిచేసేందుకు పరిహారాన్ని చూపలేదు. ఫలితంగా రాష్ట్రం తీవ్ర ప్రతికూల స్థితిలోకి వెళ్ళింది. ఫలితంగా రాష్ట్రం తీవ్ర ప్రతికూల స్థితిలోకి వెళ్ళింది. కొత్త రాష్ట్ర అభివృద్ధి కోసం ఆదాయ సముపార్జన, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, విద్యా సంస్థలు, ఆర్ & డి, శిక్షణా సౌకర్యాలు మరియు సామాజిక మౌలిక సదుపాయాలు అవసరాలకు తగ్గట్టుగా లేవు. విభజన ప్రక్రియలో కీలకమైన నూతన రాజధాని విషయాన్ని ఇంకా పరిష్కరించాల్సి ఉంది. దీనివల్ల నివారించదగు అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది" అన్నారు. నేను అదే చెప్పాను సార్ మళ్ళీ రిపీట్ చేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు ఆ దినం మాకు ఇది కావాలి అని అడగలేదు. విభజనను ఆపలేమని ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు. అటువంటప్పుడు మాకు ఇవి కావాలని అడిగేటటువంటి పరిస్థితి ఎందుకు తెచ్చుకోలేదు సార్. ఏమి ఆశించారు మీరు. ఈరోజు మేము ఇన్ని చట్టాలు చేశాము మేము. రేపు రాష్ట్రంలో రాబోయేటటువంటి అభివృద్ధికి ఒక పునాదిగా చేశాము మేము.

సీమాంధ్రకు కొత్త రాజధానికి సహాయం గురించి వస్తే, అక్కడ భూమి సరిపోకపోతే even Government of Andhra Pradesh is having the power to de-notify the forest land కొత్త విద్యా సంస్థలు, IIM, IIT, NIT, IASR, Central University, Petroleum University, Agricultural University, IIIT, Girijan University, AIMS తరహా సూపర్ స్పెషాలిటీ టీచింగ్ ఆసుపత్రి, జాతీయ విపత్తు నివారణా సంస్థ వంటివి నెలకొల్పాలన్నాము. తెలుగుదేశం పార్టీ ఇంతకన్నా ఇంకా ఏమి ఆశిస్తోంది? You have never dreamt of these things. మరి మీరు అభినందించకుండా తప్పులు పట్టడమేమిటి?

నదీజలాల పంపిణీ. Government of India is fully aware as to what are the problems that are going to be faced in water sector. మేము చెప్పాము యుద్ధాలు జరగబోతాయి నీళ్ళ గురించి అని. వాటర్ బోర్డ్స్ నెలకొల్పాలని చట్టములోనే ఉంది. మీరు

వర్కవుట్ చేయండి రెండు నెలలో. Since you have been enjoying the patronage of BJP at the Center, you work out a mechanism to establish Water Boards quickly. తొందరగా నెలకొల్పండి. డిస్ప్యూట్స్ లేకుండా చూద్దాం. నేను ఇంకొకటి ప్రపోజ్ చేస్తున్నాను. రెండు రాష్ట్రాలు అభివృద్ధి కావాలంటే నీళ్ళు, విద్యుత్తు, ఉద్యోగుల సర్వీసు వంటి కొన్ని సమస్యలున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. I request Chandrababu Naidu to make a recommendation to the Government of India to create Ombudsman like an institution with statutory powers to settle all these issues in the interest of the State. అంబుడ్స్‌మన్ సంస్థను ఒక దానిని క్రియేట్ చేసి దానికి చట్టబద్ధత ఇవ్వడంవల్ల సమస్యలను వాళ్ళకి రెఫర్ చేస్తే వాళ్ళు సాల్వ్ చేయడానికి అవకాశముంటుంది. ఆ విధంగా చేయడంవల్ల అడ్డంకులు లేకుండా అభివృద్ధిచేసుకునే పరిస్థితి ఉంటుంది.

పదేళ్ళపాటు పన్ను రాయితీలవల్ల మనం ఎంత అభివృద్ధి చేసుకోవచ్చునో. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాము. First time Government of India has undertaken to implement the project. I don't think even Bakranangal was constructed like that. దాంట్లో అంతర్రాష్ట్ర వాటర్ డిస్‌ప్యూట్స్ ఎన్ని ఉన్నాయి అనేది వాళ్ళు చూసుకుంటారు. More than this what you can expect. పోలవరం ప్రాజెక్టువల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో ఇప్పుడే సతీష్‌గారు చెప్పారు. మన రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు వల్ల 45 టి.యం.సిల నీరు, 800 మెగావాట్స్ పవర్ వస్తుంది. ఇండస్ట్రియల్ సిటీకి నీళ్ళు ఇవ్వడానికి అవకాశముంటుంది. దాదాపు 18 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 27 లక్షల ఎకరాల వరకు స్టెబిలైజేషన్ ఉంటుంది. ఎన్ని సంవత్సరాల నుంచో పెండింగ్‌లో ఉన్న ఇంతమంచి ప్రాజెక్టును దీని ద్వారా సాధించగలిగాము. ఆంధ్రప్రదేశ్‌ను డివైడ్ చేయకుండా నివారించలేకపోయాము కానీ దానికి ప్రత్యామ్నాయంగా ఎంత బెనిఫిట్ చేకూర్చగలమో దానికి కావలసిన ఫౌండేషన్ అంతా తీసుకొచ్చాము.

ఎకనామిక్ డెవలప్‌మెంట్‌కు చాలా అవకాశాలున్నాయి. దుగ్గరాజపట్నంలో భారీ ఓడరేవు, Green Field Oil Refinery, Petrochemical Refinery, Visakha-Chennai పారిశ్రామిక కారిడార్ తీసుకురావడంవల్ల ఎన్ని పరిశ్రమలైనా పెట్టే అవకాశం ఉంటుంది. విశాఖ, తిరుపతి, విజయవాడలో అంతర్జాతీయ విమానాశ్రయం, కొత్త రైల్వే జోన్, విశాఖ, విజయవాడ మరియు గుంటూరు, తెనాలి మెట్రో రైల్వే వస్తుంది. ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి అందచేయాలన్నాము. సభ్యులు సతీష్‌గారు అక్కడ మంచి ఇండస్ట్రీ పెట్టుకోవచ్చు. బుందేల్‌ఖండ్ మాదిరిగా మంచి ట్యాక్స్ బెనిఫిట్స్ వస్తుంది. ఒరిస్సాలోని బోరాపూర్, భావంగి, కలహండి లాంటి కరువుప్రాంతాలలో ఇచ్చేటటువంటి ప్యాకేజీని మనకు ప్రత్యేక తరహాలో ఇచ్చారు సార్. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ కేటగిరీ స్టేటస్ అయిదు సంవత్సరాలు ప్రకటిస్తే, పది సంవత్సరాలు కావాలన్నారు మొన్న. నేను కూడా అడుగుతున్నాను. స్పెషల్ స్టేటస్‌లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులో 90 శాతం గ్రాంట్, పది పర్సంట్ లోన్‌గా వస్తుంది. లేకుంటే 30 శాతం గ్రాంట్, 70 శాతం లోన్ ఉండేది. చూడండి ఎంత తేడా వస్తుందో. దాదాపు ఈ అయిదు సంవత్సరాలు నాకు తెలిసి 60, 70 వేల కోట్ల రూపాయలు మనకు లబ్ధి చేకూరుతుంది. మీరు దానిని పదిహేను సంవత్సరాలకు తీసుకురండి. మీకు ఇంత leverage, clout, patronage ఉంది. మీరు సాధించండి. ఏమీ లేకున్నా మేము తెచ్చాము. And you should have the sagacity to appreciate Sir. ఇంత పెద్ద ప్లాట్‌ఫాం తయారుచేశాము. మీరు ప్లాన్‌లు ఏమీ చేయాల్సిన అవసరంలేదు. మీ మేధస్సు ఉపయోగించాల్సిన అవసరం లేదు. మీకు బ్లూ ప్రింట్ ఇచ్చాము. దీన్ని మీరు ఇంప్లిమెంట్ చేయండి చాలు. రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. మా

దగ్గరి నుంచి పూర్తి సహకారముంటుంది. అంతేకానీ ఇది అసంతృప్తిగా ఉంది, బాగాలేదు అనడం ఏదో క్రిటిసైజ్ చేయడమే తప్ప ఇంకేమీ లేదు.

11.45

ఈ కాలంలో భూమి, నీరు, అటవీ వనరులు, భాగస్వామ్య నిర్వహణ విషయంలో గణనీయమైన మార్పులు చేయడం జరిగింది. మునుపటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాలు మరియు డ్వాక్రా గ్రూపులు ప్రపంచం గర్వించదగ్గవిగా నిలిచాయి. దీంట్లో కొంత అప్రిషియేషన్ ఉంది. కొంత విమర్శ కూడా ఉంది. వీటి ద్వారా సామాజిక సమీకరణాలు, సామాజిక సాధికారిత, సామర్థ్య నిర్మాణం, పేదరిక నిర్మూలన వంటివి విధానపరంగా కీలకంగా మారాయి. ఈ చర్యలు ఆర్థిక సంస్కరణల్లో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తెచ్చిపెట్టాయి. దేశ విదేశాల్లో అంచనాలు పెరగడానికి దారితీశాయి. అయితే, ప్రభుత్వం నుండి తగినంత మద్దతు లేకపోవడం వల్ల ఈ బృహత్తర ఉద్యమం 2004 నుండి వేగంగా క్షీణించడం ప్రారంభమయ్యింది. ఎంత గొప్ప స్కోర్ తెలుసా సార్ దీంట్లో? 2004 లో వీళ్ల పెర్ఫార్మెన్స్ ఏమిటి సార్? నాకు ఒక్కసారి మీరు పర్మిషన్ ఇస్తే, నేను కోట్ చేస్తాను సార్.

(అధికార పక్ష సభ్యులు కొందరు రాజ్యసభ ఫిగర్స్ చెబుతున్నారా? అని అన్నారు.)

లేదు... లేదు.. ఇక్కడి ఫిగర్సే ఇవి. రాజ్య సభ ఫిగర్స్ కాదు. అధ్యక్షా, ఏ పొద్దూ కూడా కాంగ్రెస్ పార్టీ రెవిన్యూ డెఫిసిట్‌లో లేదు. మన దగ్గర 1994-1995 నుండి 2014-2015 వరకు ఫిగర్స్ ఉన్నాయి. మొత్తం రెవిన్యూ డెఫిసిట్ అంతా తెలుగుదేశం పాలనలోనే ఉంది. 2004-2005 లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా దిగిపోయినప్పుడు 2,558 కోట్ల రూపాయలు డెఫిసిట్... I am subject to correction. కొందరు రూ. 20,000 కోట్లు అంటున్నారు. అప్పట్లో నాకు రూ.2,558 కోట్లు మాత్రమే అనిపించింది. అంటే రూ.2,558 కోట్ల రెవిన్యూ డెఫిసిట్‌తో కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారు. తదుపరి సంవత్సరమే కాంగ్రెస్ పార్టీ దాన్ని సర్ప్లస్ దశకు తీసుకువెళ్లింది. ఈ దినం ఎందుకు రెవిన్యూ డెఫిసిట్ వచ్చిందంటే, because we could not get the due share that we have been enjoying from Hyderabad. దానివల్ల మనకు రెవిన్యూ డెఫిసిట్ వచ్చింది గానీ లేదంటే administrative lapses, financial mismanagement వల్ల రాలేదు. కాబట్టి, మేమేదో చాలా ఇదిగా ఇచ్చామని ఈ సెంటెన్స్‌ల్లో చెప్పారు. 2004 నుండి వేగంగా క్షీణించడం ప్రారంభించిందని చెప్పారు. 2004 నుండి వేగంగా డెవలప్ అయ్యిందిది. దీన్ని కూడా డిస్ప్యూట్ చేస్తే ఎట్లా? కావాలంటే చూడండి ఈ వివరాలు మీకిస్తాను.

తరువాత అభివృద్ధిని గురించి చెప్పారు. Gross Domestic Product.. అంటే రాష్ట్రంలో ఉత్పత్తి గానీ, సర్వీసెస్ గానీ అంతా కలిపి Gross State Domestic Product (GSDP) అంటారు. అది 1984, 1994 లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి 5.38 శాతం గ్రోత్ రేట్ ఉంది. 1994 లో 5.72 శాతం ఉంది. 1994 లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. అప్పటికి 5.72 గ్రోత్ రేట్ ఉంది. ఈ పొద్దు 8.23 రేట్ వచ్చింది. గ్రోత్ రేట్ ఎంత ఎక్కువుందో చూడండి. .1 పర్సెంట్ గ్రోత్ రేట్ ఉంటే, it creates lot of employment. It gets hundreds of crores of rupees revenue to the Government. అటువంటిది 5.72 నుండి 8.32 కి తీసుకువెళ్లాము. మరి మీ గ్రోత్ రేట్ ఏమిటి సార్? ఇవన్నీ నేను చెప్పడం లేదు. ప్లానింగ్ కమీషన్ ఫిగర్లు, ఎకనామిక్ సర్వే ఆఫ్

ఇండియాలో చంద్రబాబు నాయుడి గారి టైంలో ఇష్యూ చేసిన డాక్యుమెంట్ ఇది. అగ్రికల్చర్, పరిశ్రమలకు సంబంధించి 1994 లో 2.3. గ్రోత్ రేట్ కాగా, 2004 లో 3.7, ఇప్పుడు 5.7 అగ్రికల్చరల్ గ్రోత్ రేట్ ఉంది. ఇండస్ట్రీస్ 6.5 నుండి 7.20 వరకు వచ్చింది. సర్వీసులు 7.09 నుండి 9.73 కి వచ్చింది. ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయకుండా పోయింది? మీరు ఏ విధంగా చేశారు? మీ పీరియడ్‌లో ఉన్నా గ్రోత్ రేట్ కన్నా ఫార్ అచీవెంగ్. సార్, అతనేమంటే ఏదైనా ఒకటి నూరు సార్లు చెబితే అబద్దాన్ని నిజమనుకుంటారనే పద్దతిలో చెప్పుకుంటూ పోతాడు. ముందు నుంచి ఆయనకు అదొక అలవాటు. అలాగే బలహీనత కూడా. కానీ, వాస్తవాలు వాస్తవాలే కదా? రికార్డ్సు కూడా అలాగే ఉన్నాయి. అందులో కూడా ఆయన అథెంటికేట్ చేసిన ఫిగర్స్ నేను చెబుతున్నాను. కాబట్టి, ఇవన్నీ చంద్రబాబు నాయుడు గారికి చెబుతున్నాను. ఎందుకంటే, ఇక్కడ కూడా చెప్పారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత భయంకరమైన విధ్వంసం నుండి కోలుకున్న జపాన్ అని.. అక్కడ 5 జనరేషన్ల వరకు పిల్లలు వికలాంగులుగా పుట్టేందుకు బాంబింగ్ జరిగింది. ఇదేమన్నా హిరోషిమా, నాగసాకినా సార్. ఏం జరిగిందిక్కడ? ఎందుకు ఇంత భయానకమైన పిక్చర్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు మీరు? మీరింకా ప్రజల్లో కాన్ఫిడెన్స్ ఇన్స్‌పైర్ చేయాలి. మీరందరితో కలిసి మేము అభివృద్ధి చేస్తామని చెప్పాలి. లీడర్‌షిప్ అంటే అది. సెంట్రల్ నుండి మీరు ఏం తెస్తారో తెండి. మేం కూడా మీకు సహకరిస్తాము, వెనక్కుపోము. రాష్ట్రాభివృద్దే ముఖ్యం.

అధ్యక్షా, నేను ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ప్రచారంలో గానీ, మ్యానిఫెస్టోలో గానీ పేర్కొన్న అంశాలపై చర్చకు వస్తున్నాను. First issue is Loan waiver. ఇంతకుముందు వాళ్లు పొలిటికల్ అనాలిసిస్ ఇచ్చారు. అది నేను చేయడం లేదు. It is true Sir, Congress ruled at the Center and State for 10 years. మా పెర్ఫార్మెన్ ప్రజలకు అనుకున్నంత తృప్తినివ్వలేదు. ప్రజల స్థాయి ఒకటుంటుంది. వాళ్లకు కొన్ని ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయి. పెర్ఫార్మెన్స్ ఒక స్థాయిలో ఉంటుంది. ఈ గ్యాప్ ఎలక్షన్లను డిసైడ్ చేస్తుంది. భారత దేశ పార్లమెంటరీ చరిత్రలో Governments are coming by default and Andhra in 2004 is no exception. మేం అధికారం నుండి వెళ్లిపోయామంటే, ప్రజలకు సంతృప్తికరమైన పరిపాలనను అందివ్వడంలో విఫలమయ్యాము. ఆ విషయాన్ని మేం ఒప్పుకుంటున్నాము. మీరు అనుకున్నట్టు మీది చాలా పెద్ద రికార్డు అనుకోకండి. మీ రికార్డులన్నీ ఇంతకుముందే చూపించాను. ఎంత కేపబిలిటీనో! నేను గుజరాత్ మోడల్‌కు పోవడం లేదు. అది బయటకు తీస్తే చాలా పెద్దగా ఉంది. దాని జోలికి నేను పోవడం లేదు. ఏ రకంగా మీరు ప్రజల గురించి చెప్పగలుగుతారో, దానిపైన ప్రజల మైండ్ కేంద్రీకృతమయ్యింది. ఎన్నికల్లో మమ్మల్ని పక్కన పెట్టింది వాస్తవం. The wide pervasive anti-incumbency Congress factor that has decided the election here. మీ మోడీ ఫ్యాక్టర్ ఉంటే, తమిళనాడులో ఎందుకు లేదు? వెస్ట్ బెంగాల్, ఒరిస్సాల్లో ఎందుకు లేదు? అక్కడ కూడా యాంటీ కాంగ్రెస్ ఉంది. కేంద్ర ప్రభుత్వ పరిపాలన ప్రజలను తృప్తికరంగా చేయలేకపోయింది.

సహజంగా ఎక్కువ కాలం అధికారంలో ఉంటే, చాలా కన్‌స్ట్రెయింట్స్ ఉంటాయి. చాలా ఎక్సెప్షనల్‌గా ఉంటే తప్ప మనం చెప్పలేము. అది మాకేదో వచ్చిందని, మేమే దానికి హీరోలమని మీరు జబ్బలు చరుచుకుంటే, నేను ఇందాకే కొన్ని ఫిగర్లిచ్చాను చూడండి. ఈ 1977, 1983 లో చెప్పినట్లు ఏమేమి ఎట్లా వున్నాయో, ఆ పద్దతిలో ఉంటాయి. కాబట్టి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండాలి. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో దయచేసి తప్పులు చేయొద్దని చెబుతున్నాను. సార్, చంద్రబాబు నాయుడు గారు ఆర్డినరీ పర్సన్ కాదు. ఆయన ఎకనామిక్స్‌లో ఎం.ఫిల్. చేశారు. మేం ఇద్దరం ఒకే కాలేజీలో

చదువుకున్నాము. ఎకనామిక్స్ ఆయనకు తెలియంది కాదు. వారితో చాలా సన్నిహితంగా డిస్కస్ చేశాను. అవన్నీ నేను ఇప్పుడు చెప్పదలుచుకోలేదు. కానీ, ఆయన మామూలు వ్యక్తిగా లేరు. ఎకనామిక్స్ అంతా చాలా క్షుణ్ణంగా చదివినాయన. ఎప్పుడూ డైలీ రెండు గంటల పాటు పేపర్లు చదువుతాడు. ఒక్కసారికే అవగాహన తెచ్చుకుంటాడు. అలాంటిది మీకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్స్ తెలియవా? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్‌స్ట్రైయింట్స్ తెలియవా? మరి ఏవిధంగా మీరు ప్రామిస్ చేశారు? ప్రామిస్ చెయ్యాలి, కాదనడం లేదు. కానీ, మీరు డెస్పరేట్‌గా ఉన్నారు. ఈ పొద్దు భారత దేశంలో మైనారిటీ కమ్యూనిటీ గజగజ వణికిపోయేటటువంటి వాతావరణానికి అనుకూలమైన ఒక పార్టీతో మీరు చేతులు కలిపారు. ఓకె. అది మీ పార్టీ ఇష్టం. మాకు సంబంధం లేదు. ఎంత డెస్పరేట్‌గా ఉన్నారంటే, మీరు ఏదో ఒక విధంగా అధికారంలోకి రావాలనే తపనతో మీరు ప్రామిస్ చేసినట్లు ఉందే తప్ప, ఏ విధంగా వాటిని అమలు చేయగలుగుతారన్నది చెప్పడం లేదు. ప్రజలను కూడా దయచేసి కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. మీరు ప్రైంమినిస్టర్‌ని కలిశారు. ఫైనాన్స్ మినిస్టర్‌ని కలిశారు. మరి ఏ విధంగా దీన్ని చేయబోతున్నారు? మాన్‌సూన్ సెట్‌ఇన్ అయ్యింది. బ్యాంకర్లు ఇన్‌స్ట్రక్షన్స్ కోసం ఎదురు చూస్తున్నారు. మీరు లోన్ వేవర్ ఇస్తారా, లోన్స్ రీషెడ్యూల్ చేయిస్తారా? రైతులు మీ కోసం వెయిట్ చేస్తున్నారు. మాన్‌సూన్ మన కోసం వెయిట్ చేయదు. దాన్ని కోర్టులో మాదిరిగా స్టే చేయలేము. లేదా మీరు క్రాప్ హాలిడే అన్నా డిక్లేర్ చేస్తారా? ఆ విషయం చెప్పండి.

ఈ విషయంలో కూడా చంద్రబాబు నాయుడు గారు అదృష్టవంతులు. మాన్‌సూన్ కూడా డిలే అవుతోంది. ఈ దినం మీరు కమిటీ వేశారు. ప్రజలు మీ నుంచి ఏం ఎక్స్‌పెక్ట్ చేశారు? ఈ దినం సాఫ్ట్‌వేర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటివన్నీ అభివృద్ధి చెందాయి. కంప్యూటర్ ముందు కూర్చుని ఒక రెండు నిమిషాలు సెర్చ్ చేస్తే, అన్ని రకాల లోన్లు కళ్లముందు కనిపిస్తాయి. గోల్డ్ లోన్ ఎంత, అగ్రికల్చర్ గోల్డ్ లోన్ ఎంత? లేదా టెర్మ్ లోన్ ఎంత? అగ్రికల్చర్ క్రాప్ లోన్ ఎంత? లక్షకు మించి ఎంతమంది ఉన్నారు? ఒకటిన్నర లక్షకు మించి ఎంతమంది ఉన్నారు? రెండు నిమిషాల్లో ఆయన కంప్యూటర్లో కొట్టేస్తాడు. అందులో ఆయన ఎక్స్‌పర్ట్ కూడాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః కంప్యూటర్లో వస్తుంది. మరీ మనీ చూసుకోవాలి కదా?

శ్రీ సి. రామచంద్రయ్యః అదే తల్లి చెబుతున్నాను. మీరు ప్రామిస్ చేసేటప్పుడు అది కనిపించలేదా అని అడుగుతున్నాను. అందులో వేరే మనిషి చెబితే ఫర్వాలేదు. ఈ దినం నేను చెబుతున్నాను. చంద్రబాబు నాయుడి గారికి మంచి అడ్వయిజర్లు, ఎక్స్‌పర్ట్స్ ఉంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 2008 లో రూ. 78,000 కోట్లు వేవర్ ఇచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు బాండ్లు ఇస్తామంటే ఆర్బీఐ ఒప్పుకోలేదు తెలుసా మీకు? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బాండ్లు ఎస్ఎల్ఆర్ రేషియోకి వస్తాయి. Its a tradable commodity. మళ్లీ ఆ బాండ్లను బ్యాంకులు అమ్ముకోవచ్చు. లిక్విడిటీ రెస్టోర్ అవుతుంది. అయినా వాళ్లు ఒప్పుకోలేదు. ఈ భారతదేశంలో ఒక గొప్ప రెగ్యులేషన్ వస్తే, గర్వపడేది ఆర్బీఐ. నేను పది సంవత్సరాలు పార్లమెంటులో ఉండి స్టడీ చేశాను. గర్వపడేటటువంటి ఇన్‌స్టిట్యూషన్ ఆర్బీఐ. Government of India can never direct RBI. ఆర్బీఐని డైరెక్ట్ చేయలేదు. మీరు బాండ్లు ఇస్తామన్నారు. దేనికి బాండ్లు? వాళ్లు ఒప్పుకోవడం లేదు. నేను ఇప్పుడే ఒపీనియన్ కూడా తెప్పించాను. వాళ్లు

ఒప్పుకోరు. ఎందుకు ఒప్పుకోరంటే – బ్యాంకుల్లో ఎస్ఎల్ఆర్ రేషియో, సీఎల్ఆర్ రేషియో అని రెండున్నాయి. ఆ ఎస్ఎల్ఆర్ డెఫినిషన్‌లో రాష్ట్రాలిచ్చే బాండ్లను తీసుకోరు. దానివల్ల వాళ్ల లిక్విడిటి దెబ్బతింటుంది. ఈ రోజున ఆర్ఆర్‌బిలు, కోపరేటివ్ బ్యాంక్స్ ఉన్నాయి. మీరు బాండ్లిస్తారు. మీరు బాండ్లిస్తే వాళ్లు తీసిపెట్టుకోవాలి. రైతులకు డబ్బిచ్చే దానికి అవకాశం ఎక్కడుందక్కడ? పరపతి ఇచ్చేందుకు వాళ్ల దగ్గర డబ్బెక్కడుంది? మీరెంత వరకు బాండ్లిస్తారో, అంతవరకు బ్యాంకర్ల లిక్విడిటీ తగ్గిపోతుంది. వాళ్ల యాక్టివిటీస్ తగ్గిపోతాయి. దాని కల్చర్, పేమెంట్స్ గురించి కొంత మంది భిన్నంగా మాట్లాడుతున్నారు. అది వేరు. Because it is a popular scheme we should support it. లక్షల మంది రైతులకు బెనిఫిట్ అవుతుంది. మీకివన్నీ ముందే తెలియదా? మీరు ఏ కాన్ఫిడెన్స్‌తో ఈ హామీలిచ్చారు? ఆ కాన్ఫిడెన్స్ ఏమిటో హౌస్‌తో షేర్ చేసుకోండి. ప్రజలకు అస్యూరెన్స్ ఇవ్వండి. మీరు సైన్ చేస్తున్నారంటే మేం ఏమనుకున్నాం? ఆర్డర్ ఇస్తున్నారనుకున్నాం. కానీ, కమిటీ వేస్తారనుకోలేదు. దేనికి ఈ కమిటీ? ఏ విధంగా రైతాంగాన్ని చంపాలనా?

సార్, 1969 లో మహాతల్లి (శ్రీమతి ఇందిరా గాంధీ)బ్యాంకులను నేషనలైజ్ చేసింది. దేనికి చేసింది? మొత్తం భారతదేశంలో ఉండే ఆర్థిక వ్యవస్థ కొంతమంది క్యాపిటలిస్టుల చేతుల్లో ఉంది. సన్న జనానికి లోన్లు రావడం లేదు. కాబట్టి, వీళ్లకి లోన్లు రావాలి, క్రెడిట్ రావాలని ఆమె నేషనలైజ్ చేసింది. అప్పటి నుండే గైడ్‌లైన్స్ పెట్టారు. 18 పర్సంట్ అగ్రికల్చర్‌కు ఇవ్వాలి, 60 పర్సంట్ ప్రయారిటీ సెక్టార్‌కు ఇవ్వాలని కండీషన్లు పెట్టారు. ఖచ్చితంగా బ్యాంకులు 18 శాతం అగ్రికల్చర్‌కు ఇవ్వాల్సిందే. అట్లాంటి వాతావరణం కల్పిస్తే, ఈ పొద్దు మీరు చేస్తున్న కార్యక్రమమేమిటి? రాత్రి డిస్కషన్‌లో 50 పర్సంట్.. Subject to correction. పేపర్లలో వచ్చింది. I am not privy to the decision nor accessible to the information.  50 పర్సంట్ గవర్నమెంట్ కడుతుంది, 50 పర్సంట్ రైతులు కట్టాలంట. రైతుల దగ్గర డబ్బులుంటే మీరు ఇవ్వాల్సిన అవసరమేముంది? రైతులకు కట్టే కెపాసిటీ ఉంటే మీరు ఇవ్వాల్సిన అవసరమేముంది? అంటే రైతులు అప్పులు తెచ్చుకుని కట్టాలనా?

మ. 12.00

రైతులు కట్టుకునే కెపాసిటీ ఉంటే  ఉంటే మీరు ఇవ్వవలసిన అవసరం ఏముంది? రెండవ విషయం – 50 శాతం కట్టాలంటే ప్రభుత్వం దగ్గర ఎక్కడ ఉంది? అనుభవంతో చెబుతున్నాను, మోడీగారు కూడా తన స్వంత వ్యక్తులకు ఇచ్చుకోలేరు. There are established Constitutional provisions for devolving the funds. అంటే ఎవరికీ ఇవ్వడానికి వీలుండదు అని నా అభిప్రాయం. గతంలో అప్పటి ప్రధాని శ్రీ వాజ్‌పేయిగారు ఉన్నప్పుడు మేము అనుభవించాము, ఆ పరిస్థితి నాకు తెలుసు. ఏమన్నా అంటే సర్‌ప్లస్ రైస్ ఉంది తీసుకువెళ్లండి అంటారు. కాబట్టి, ఇటువంటి ఆశలపై మాకు నమ్మకం లేదు. అధ్యక్షా, ప్రభుత్వం బాండ్స్ ఉన్నాయి అని అంటున్నది. వాటిని రిజర్వ్‌బ్యాంక్ ఒప్పుకోదు. రిజర్వ్‌బ్యాంక్ గైడ్‌లైన్స్ ఒప్పుకోవు. కేంద్రప్రభుత్వమే మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో 2008వ సంవత్సరంలో బ్యాంకులకు కట్టింది. I sympathize శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు ఎన్ని అగచాట్లు పడతారో?  కానీ, మేము మాత్రం డిమాండ్ చేసేదేమిటంటే ఈ సభ ద్వారా ప్రభుత్వం ఒక హామీ ఇవ్వాలి.  ఇంతకు ముందు ప్రజలకు ఉపయోగపడే పథకాలన్నీ తు.చ. తప్పకుండా అమలు చేస్తామనే హామీ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు పరిశీలిస్తామని అన్నారు, వాటిని పరిశీలించండి, అందులో లోటుపాట్లు ఉంటే

రెక్టిఫై చేయండి. ఇంకా ఏమైనా blue pages ఉంటే వాటిని రెక్టిఫై చేయండి. కానీ, scheme as such cannot be abolished. ఇవే కాకుండా, ఈ ప్రభుత్వం అదనంగా మరికొన్ని హామీలు కూడా చేశారు. అందులో పెన్షన్ రూ.200 నుంచి రూ.1,000లకు పెంచడం, కుటీరలక్ష్మి మొదలైన పథకాలన్నీ కూడా మంచి పథకాలే. వాటికి మేము అభినందిస్తున్నాము. ఈ పథకాలన్నీ అమలుచేస్తామని మీరు ఈ సభ ద్వారా హామీ ఇవ్వాలి. పై అంశాలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారి సమాధానంలో సభ్యులకు ఒక క్లారిటీ ఇవ్వాలి. లేకపోతే రైతాంగం సర్వనాశనమైపోతుంది. We are driving them to money lendors. వడ్డీవ్యాపరస్తుల దగ్గరకి వెళితే వాళ్ల clutches నుండి తిరిగి రావడం చాలా కష్టం. బ్యాంకు ఆడిటర్‌గా ఈ విషయం నాకు బాగా అనుభవం ఉంది. వారికి చాలా కష్టమవుతుంది. అక్కడ చాలా భయంకరమైన వాతావరణం ఉంటుంది.

అధ్యక్షా, గుంటూరు లో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు ఏర్పాటు చేసిన కార్యక్రమం చాలా బాగా జరగడమే కాకుండా, ఎక్కువగానే జన సమీకరణ కూడా చేశారు. నేను కూడా టీ.వీ.లలో చూశాను. ఆ సభలో ఆయన ఒక మాట అన్నారు, ఇంత మందిని తెచ్చినా, ఇన్ని చేసినా, ఎక్కువ ఖర్చు పెట్టానని ఇంకా నన్ను క్రిటిసైజ్ చేస్తున్నారని అన్నారు. అలా అన్న వాళ్ళని నేను తప్పు పడుతున్నాను. It is an event to celebrate. కార్యకర్తలలో ఉత్సాహం, అభిమానులలో ఉత్సాహం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకోవాలి. అయితే, అందుకు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు కారణం ఏం చెప్పారంటే ప్రజలలో అభద్రతాభావం ఉంది, దానిని పోగొట్టడానికి కేంద్రప్రభుత్వం నుంచి మంత్రులు, పెద్ద పెద్ద నాయకులందరినీ రప్పించడం జరిగిందని అన్నారు. సార్, అంత పెద్ద నాయకులు ప్రామిస్ చేస్తే, అసలు అభద్రతాభావం ప్రజలకు ఎందుకు వచ్చింది? Because, that is your political characteristics and you have the habit of role back your policies.

(సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి నుండి అంతరాయం)

అధ్యక్షా, నేనేమీ తప్పులు పట్టడం లేదు, 1994-95లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు మ్యానిఫెస్టోలో వ్రాసేటప్పుడు మొదటగా కిలో రెండు రూపాయలకు బియ్యం అనే అంశాన్ని పెట్టమన్నారు. రెండవది మద్యపాన నిషేధం. నెల్లూరులో బ్రహ్మాండమైన మహిళా ఉద్యమం జరిగింది. నేను అధికారంలోకి వస్తే టోటల్ ప్రొహిబిషన్ పెడతామని అక్కడ ఆయన ప్రకటించారు. ఈ రెండు flagship programmes. వీటిపైన 1994లో landslide victory. 1995లో అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2ల కిలో బియ్యం పథకాన్ని రూ.5లకి పెంచారు. ఇక ప్రొహిబిషన్‌ను దశలవారీగా నిర్వీర్యం చేశారు. అదేమని అడిగితే – ఐటి రంగంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రాత్రి, పగలు పనిచేస్తారు, వాళ్ళ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రెండు పెగ్గులు వేసుకుంటారు అని చెప్పారు. అందుకని హెల్త్ కార్డులు ప్రవేశపెట్టారు.

(అంతరాయం)

వీటిని మేము తప్పుబట్టడం లేదు, జరిగినవి చెపుతున్నాము. ఇవన్నీ మాకు తెలుసు. దాని తరువాత మెల్లగా ఏం ఆర్గ్యుమెంట్ పెట్టారంటే, ఇది stand alone State కాదు . ఈ రాష్ట్రానికి చుట్టుప్రక్కల ఉండే రాష్ట్రాల్లో ప్రొహిబిషన్ లేదు, స్మగ్లింగ్ ఎక్కువవుతున్నది, రాష్ట్రానికి ఆదాయం

రాకపోగా, రెండవది స్మగ్లర్స్ రాజకీయాలలోకి వచ్చి, రాజకీయాలను కలుషితం చేస్తున్నారన్న ఆర్గ్యుమెంట్లు పెట్టి, ప్రొహిబిషన్‌ను ఎత్తివేశారు. This is the role back.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY : No, No, మీరు నిజం చెప్పండి, అది వాస్తవమా, కాదా?

శ్రీ సి. రామచంద్రయ్య : నేను చెప్పేది వినండి. facts కొన్ని ఉన్నాయి. అంతమాత్రాన ప్రామిస్ చేసేటప్పుడు వాటి గురించి ఆలోచించలేమా? అధ్యక్షా, వాటిని నేను కాదనడం లేదు, అప్పుడు వాతావరణం అలా ఉన్నది. ఇప్పుడు కూడా ఆ వాతావరణం ఉంది. కానీ, ఇవన్నీ మీరు ప్రామిస్ చేసేటప్పుడు చూడాలి. ఈ అభద్రతాభావం ప్రజలలో ఎందుకు కలిగిందంటే, role back is your hallmark. That is your characteristic feature. అందువల్ల ప్రజలలో అభద్రతాభావం వచ్చింది. కేంద్రం నుండి నాయకులను తెచ్చి పక్కన కూర్చోపెట్టుకున్నంతమాత్రాన ప్రజలలో ఈ భావం రాదు సార్, వాగ్దానం చేసిన పథకాలను అమలుచేసినప్పుడు మాత్రమే ప్రజలలో నమ్మకం వస్తుంది, మన విశ్వసనీయత కూడా పెరుగుతుంది. కాబట్టి, ప్రభుత్వం వాటిని పూర్తిచేయాలి. At any cost you should implement it.

అధ్యక్షా, ప్రస్తుతం ప్రభుత్వం ముందు ఉన్న మరొక ముఖ్యమైన ఎజెండా selection of capital. It is not an exclusive privilege of the Ruling Party or the Government of India to decide the State Capital. మొత్తం అన్ని రాజకీయ పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని నిర్ణయించాల్సిన విషయం. దురదృష్టంకొద్దీ ముందుగానే pre-determined గా ఉన్నట్లు, ఫలితాలు వచ్చేశాయి. గుంటూరు, విజయవాడ మధ్యలోగల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వార్తలు వచ్చాయి. నేను ఒక ప్రాంతాన్ని గురించి, అటు, ఇటు చెప్పేవాడిని కాదు. Sir, Kurnool has already sacrificed. రాయలసీమ ఏ విధంగానూ అభివృద్ధి చెందడానికి అవకాశం లేదు. ఎందుకంటే, అక్కడ సాగునీరులేదు, పరిశ్రమలు ఎక్కువగా రావడానికి కూడా అవకాశం లేదు. విశాఖపట్టణం క్యారిడార్ దగ్గర వాళ్లూ, వీళ్లూ పోట్లాడుకుని తీసుకుపోతే, ఇక రాయలసీమ ఏం కావాలి? తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి లేకపోతే మాకు అది కూడా ఉండేది కాదు. అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇస్తే, నేను కొన్ని ప్రాంతాలను చదివి వినిపిస్తాను. కొన్ని ప్రాంతాలలో నైసర్గికంగా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. మేమేమీ మా ప్రాంతాలలో పోర్టు కట్టమని చెప్పడంలేదు. దానిని కట్టలేరు కూడా. సముద్రం ఒడ్డునే పోర్టు కట్టాల్సి ఉంటుంది. అధ్యక్షా, రాయలసీమలో రైల్వే హెడ్‌క్వార్టర్స్ పెట్టడానికి అవకాశంగానీ, స్థలాలు కానీ లేవా? సికింద్రాబాదు నుంచి విశాఖపట్నం వరకూ కంట్రోల్ చేయగలుగుతారు గానీ, గుంతకల్లు నుంచి విశాఖ వరకూ కంట్రోల్ చేయలేరా? మీ ద్వారా కేవలం చిన్న చిన్న ఉదాహరణలు మాత్రమే చెపుతున్నాను. మళ్ళీ ఇంకొక అంశానికి ఆజ్యం పోయవద్దని మీ ద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను అధ్యక్షా. తెలంగాణాకు ఆ విధంగానే చేయడం జరిగింది. ఈ విషయం నేను బయటకే చెప్పాను, ఆ విషయం అందరికీ తెలుసు. మెట్టప్రాంతాలను మాత్రం నిర్లక్ష్యం చేయకండి. ఇది మనకు కనెక్టివిటీ అన్నారు. ఈ కనెక్టివిటీ మనకు ఎలా వస్తుంది? శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడుగారు రాయలసీమ ప్రాంతానికి చెందినవారే. మాకు నమ్మకం ఉంది. కానీ, ఇవి ఆయన నాయకుడిగా చెప్పే విషయాలు కావు. ఎందుకంటే, నేను ఒక ప్రాంతానికి సంబంధించి మాట్లాడడం లేదు. ఇది చాలా సున్నితమైన అంశం.

(సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి వైపునుండి అంతరాయం)

నేను ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేసేదేమిటంటే, అధ్యక్షా, శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు గారు పాదయాత్ర చేసి .... I am not yielding. The atmosphere the interaction we want from the people of Rayalaseema and Prakasam Districts. The perceived notion in that area is not politically amenable to the ruling party. That is the reason why Rayalaseema and Prakasam Districts are being neglected. సార్, ఇది ఎలా ఉందంటే, ఉద్యోగం ఇవ్వకుండానే అనుభవం ఉండాలంటే, ఎట్లా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (మైక్ లేదు) అధ్యక్షా, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. నేను ఇందాకటి నుంచి మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు పెద్దవాళ్లు. మీరు మంత్రిగా చేశారు, అనుభవం ఉంది. దయచేసి కూర్చోండి. Please, sit down.

డా. ఎమ్. గేయానంద్ : (మైక్ లేదు) రాయలసీమ గురించి రామచంద్రయ్యగారు మాట్లాడుతున్నారు. దయచేసి వారిని మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారి గారు మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. ముందు శ్రీ సి. రామచంద్రయ్యగారిని పూర్తి చేయనివ్వండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ ఇస్తున్నాను. Don't try to soul the seeds of another separation. ఇంకో సెపరేషన్‌కు విత్తనం వేయకండి. ఒకసారి రాయలసీమలో ఎమోషనల్‌గా ఏదైనా ఇష్యూ వస్తే, దానిని ఎవరూ కంట్రోల్ చేయలేరు. నేనేమీ తప్పు మాట్లాడడం లేదు. దీనిని మీరు దృష్టిలో పెట్టుకోండి. మీరు తీసుకునే సమన్యాయం అనేది ఎలా ఉందంటే God has cursed us. దేవుడు శాపం పెడితే, పాలక వర్గాలు కూడా మాకు శాపం పెడితే ఎలా సార్? మీరు వారిని కంట్రోల్ చేయకపోతే ఎలా సార్?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మీరు మహిళలకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు.

MR. CHAIRMAN : Please, sit down.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన గ్రాండ్ ప్లాన్ ఏదైతే ఉందో, అందులో ఈ ప్రాంతాలకు తగిన గుర్తింపును ఇవ్వడం లేదనే అభిప్రాయాన్ని చెపుతున్నాం. ఇవి ఇంకా ఫైనలైజ్ కాలేదు. కాబట్టి, మీరు ఏమైనా ఇన్‌స్టిట్యూషన్స్ వంటివి పెట్టేటప్పుడు ముఖ్యంగా రాజధానిని నిర్ణయించేటప్పుడు you take the entire House and also all political parties into confidence. కాబట్టి, మీరు అనౌన్స్ చేయకపోయినా అది

ప్రజలలోకి వచ్చేసింది. రియల్టర్లు కూడా చెపుతున్నారు. చాలా కలుషితమైన వాతావరణం వస్తోంది......

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (వెల్ వద్దకు వచ్చి మాట్లాడసాగారు.) అధ్యక్షా, మావైపు నుండి కూడా ఆలోచించండి. ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడడానికి 10 సార్లు మైకు ఇచ్చారు... కేవలం మీరు one side మైకు ఇచ్చి మాట్లాడిస్తున్నారు. కేవలం మగవాళ్ళకే మాట్లాడడానికి అవకాశం ఇస్తారా, ఆడవాళ్ళంటే అంత చులకనా, మాకు అవకాశం ఇవ్వండి. మేము పదిసార్లు మాట్లాడాలని ప్రయత్నం చేస్తున్నా, ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదు. రాయలసీమ గురించే నేను కూడా మాట్లాడదలచుకున్నా.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారు త్వరగా పూర్తి చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శివరామకృష్ణన్ అనే కమిటీని వేసింది. అన్ని ప్రాంతాలను అధ్యయనం చేసి, ఏ ప్రాంతం అనుకూలంగా ఉంటుందో అక్కడ రాజధానిని ఏర్పాటు చేయడానికి ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సార్, ఆ కమిటీ నివేదిక ఇవ్వకముందే ఫలానాచోట క్యాపిటల్ పెడుతున్నామనేటటువంటి వార్త రావడం మంచిది కాదు. I find fault with the Committee. ఆ కమిటీ శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు గారు చెప్పేంతవరకూ రాయలసీమ ప్రాంతాన్ని విజిట్ చేయలేదు. There was no visit to Rayalaseema in his Agenda. ఆ కమిటీ దగ్గర నుంచి ఏ విధమైన impartial నివేదిక వస్తుంది? అధ్యక్షా, నేను ఎందుకు ప్రభుత్వాన్ని warn చేస్తున్నానంటే, ఆయన రాయలసీమ వ్యక్తే, ఆయన ఆ ప్రాంతానికి అన్యాయం చేస్తారని అనుకోవడం లేదు. ఎందుకంటే, ఆ ప్రాంతంలో ఉంటే వాతావరణం గురించి అందరికీ తెలిసిందే. ఎందుకంటే, అక్కడ నీళ్లు లేవు, పరిశ్రమలు లేవు కాబట్టి మీకు కనెక్టివిటీ లేదు, మీరు అట్లాగే ఉండండని ప్రతిసారీ చెపితే ఎలా? ఇప్పటికే ఒకసారి మోసపోయాం, ఇక మళ్ళా మోసపోవాలా? మేము ఎన్ని సార్లు మోసపోతాము. కాబట్టి, మా ప్రాంతానికి క్యాపిటల్ కావాలని మేము చెప్పడం లేదు.

12.15 PM

మేము కూడా గౌరవంగా బ్రతకడానికి మాకు తగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయండి. ఇనిస్టిట్యూషన్లను ప్రమోట్ చేయండి. సర్, ప్రభుత్వానికి మరొక విషయాన్ని తమరి ద్వారా నేను చెబుతున్నాను. It is exclusive privilege of the Hon'ble Chief Minister to select his Cabinet. దానిలో ఎటువంటి సందేహం లేదు. But, how can a Cabinet constitute without a minority candidate Sir. మనం ఏ మెస్సేజ్‌ను పంపుతున్నాము? ఒక మైనారిటీ మెంబర్ కూడా లేకుండా క్యాబినెట్‌ను ఏర్పాటు చేస్తున్నామంటే, is it a good message? Are we following the foot steps of others? ఈనాడు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: (లేచి నిలబడి) అధ్యక్షా, మహిళలకు అవకాశం ఇవ్వరా?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, వారు కాంగ్రెస్ పార్టీ గురించి చాలా తేలికగా మాట్లాడుతున్నారు. It is the Congress Party which has marshaled in the freedom movement. భారతదేశానికి 1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో ఎంతో అరాచక పరిస్థితులుండేవి. ఆనాడు సిమెంట్ లేదు, స్టీల్ లేదు, పేపర్ కూడా లేదు. పబ్లిక్ సెక్టార్‌ను పూర్తిగా ప్రమోట్ చేసి తన విజన్‌తో ఈ దేశాన్ని ఉన్నతస్థితికి తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ.

MR. CHAIRMAN : I have given enough time. Please, conclude.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఆనాడు జమిందారీ వ్యవస్థను, ఫ్యూడల్ వ్యవస్థను అబాలిష్ చేయడం జరిగింది. బ్యాంకులను నేషనలైజ్ చేయడం, సోషలిస్టు మెజర్స్‌ను తీసుకొని ఈదేశానికి ఒక దిశ దశకు నిర్దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చూపించడం జరిగింది. ఈ మధ్యనే సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఏపార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు విపక్షానికి అవినీతి గురించి మాట్లాడడానికి ఒక handle ఇస్తుందా? కానీ ఒక చట్టంద్వారా సమాచార హక్కు చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చింది. ఎవరైనా రూ. 30 లు రూపాయలు చలాన్ కడితే, కావలసిన సమాచారం మొత్తం తీసుకోవచ్చు. ఆ విధంగానే అనేక కుంభకోణాలు బయటపడ్డాయి. ఎవరైనా మీరు గతంలో ఆ విధంగా చేయగలిగారా? Right to Food, Right to Education లకు చట్టభ్రదతను కల్పించారు. ఇటువంటి revolutionary measures ను తీసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. రాత్రికి, రాత్రి మేము ఏదో పంపించేశామని ఎవరూ భుజాలు తడుముకోకండి. వారు అనుకునే విధంగా ఉండదు. వారు అమలు చేస్తామని హామీ ఇచ్చిన పథకాలన్నింటినీ అమలుపరచాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే, In India, there is no constitutional authority. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఎన్స్యూర్ చేసేటటువంటి రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ ఈ భారతదేశంలో లేదు. There is not Constitutional Authority established in this country till today, which can ensure the election promises. There the responsibility lies with the Opposition Party. అందువల్లనే మా బాధ్యతగా మేము ఇన్నిసార్లు అడుగుతున్నాము. వారి ప్రణాళికలను వారు సరిగా అమలు చేసినట్లయితే, మేమందరం కూడా వారికి తప్పకుండా సహకరిస్తాము. వారు దానిలో విఫలమై, do not try to scapegoat మేము దానిని tolerate చేయలేము. ఈనాడు వాటర్ బోర్డులను ఏర్పాటు చేయమనండి. వారికి అక్కడ leverage ఉంది. రెండు మాసాల్లో చేస్తామని అన్నారు. లేనట్లయితే, చాలా ప్రమాదకరంగా ఉంటుంది.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపైన కూడా రెవ్యూ జరుగుతోంది. ఆ కేసు విషయంలో మంచి అడ్వకేట్లను నియమించమనండి. నిన్ననే ఒక అడ్వకేట్ జనరల్‌ను నియమించారు, మహానుభావుడు ఎవరో ఆయన. ఆయన పేరు హైకోర్టులో ఎక్కడా నేను వినలేదు. ఈవిధంగానే గత ప్రభుత్వం చేయడం వల్ల బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేసులో దెబ్బతినడం జరిగింది. వారు ఆ కేసుకు 'నారీమన్' అనే ఒక అడ్వకేట్‌ను నియమించారు. ఆ కేసు విషయంలో మన అడ్వకేట్‌లు నోరు తెరవలేకపోయారు. ఆ కేసు మొత్తం ఫెయిలయింది. ఈనాడు కృష్ణాబేసిన్‌లో క్రాపింగ్ ప్యాటర్న్, క్రాపింగ్ సమయాన్ని కూడా మార్చేసే దౌర్భాగ్య పరిస్థితికి నేడు మనం

చేరుకుంటున్నాము. దయచేసి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేసు విషయంలో మంచి అడ్వకేట్‌లను నియమించి గట్టిగా వాదించే విధంగా చేయమనండి.

భారత ప్రజానీకం హృదయాల నుంచి, తెలుగు ప్రజల గుండెల నుంచి కాంగ్రెస్ పార్టీని తుడచి పెట్టడం అనేది ఎవరివల్లా కాదూ, కాదూ, కాదు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం అత్యంత ఆరాధనా భావంతో చూస్తున్న ప్రధాని మోడీయే ప్రతిపక్షాలు లేకుండా తన ప్రభుత్వం, తన పాలనే ఉండబోదని చెప్పారు. “ప్రతిపక్షాలు లేకుండా నా ప్రభుత్వం ఉండదు, కాంగ్రెస్ పార్టీతో తనకు వైరం లేదని, ప్రతిపక్ష సహకారం తనకు శిరోధార్యం” అని ఆయన చెప్పారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడులో అటువంటి సంస్కారం రావాలని, వినమ్రత, ఓటమిలో నిబ్బరం నుంచి నాయకుల లక్షణాలు వస్తాయి. పది సంవత్సరాలు విపక్షంలో ఆయన ఉన్నారు కాబట్టి ఆ నిబ్బరంతో ఆయన ఉండాలని నేను కోరుకుంటున్నాను.

మోసగాడి విషపు నవ్వుకు లొంగిపోయిన అమాయక కన్యలా, ఓటు వేటగాడి శుష్క వాగ్దాన బాణాలకు ఒరిగిపోయిన అందమైన పక్షిలా ఈరోజు నవ్యాంధ్ర ప్రదేశ్ ఉంది. ఈ సంఘటన గురించి తెలుసుకొని ప్రజలు ప్రశ్చాత్తాప పడే రోజు ఎంతో దూరంలో లేదు. అడుగడుగునా వారికి అండగా ఉండి ఫినిక్స్‌లా అతి త్వరలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుంది. నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు.

MR. CHAIRMAN: Now, the House is adjourned Tea Break for 15 Minutes

(Then the House adjourned at 12-20 p.m. )

మ.12.45

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.53 PM**
**(HON’BLE CHAIRMAN IN THE CHAIR)**

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మీరు మమ్ములను ఎప్పుడూ గౌరవిస్తారు. మీరంటే మాకు అపారమైన గౌరవముంది. నేను ఎప్పుడొచ్చినా మీ వద్దకు వచ్చి పాదాభివందనం చేస్తాను. నేను ఎన్‌టి రామారావుగారికి, మీకు ఇలా పాదాభివందనం చేసే వాళ్లు వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఒకరిద్దరికి తప్ప, ఇంకెవ్వరికీ అలా చేయను. నేను మీ మనస్సు నొప్పించి ఉంటే క్షమించండి, కానీ నేను ఒకటి మాత్రం అడుగుతున్నాను. రామచంద్రయ్య గారు మాట్లాడుతున్నప్పుడు ఆయన ఒక వరవడిలో వెళుతున్నప్పుడు, సతీష్‌గారు మధ్యలో మాట్లాడిన్నప్పుడు, ఆయన పదే పదే "మీరు మాట్లాడుతున్నప్పుడు మేము విన్నాం కదా, మీరెందుకు మధ్యలో మాట్లాడుతున్నారు" అని అన్నారు. నేను కూడా నిజమే కదా మధ్యలో మాట్లాడకూడదు అని నేను అనుకున్నా, కానీ మేము అంత అడ్డగోలుగా మాట్లాడలేదు. రామచంద్రయ్య గారు ప్రతిపక్ష నేత, వారు ప్రస్తుతం సభలో లేరు, వారుంటే బాగుండేది. వారు వచ్చిన తరువాతైనా నేను మాట్లాడింది తెలుస్తుందనుకుంటా. అధ్యక్షా, ప్రస్తుతం రామచంద్రయ్య గారు మామూలు సభ్యులు కారు. సీమాంధ్ర ప్రాంతానికి సంబంధించిన శాసన మండలి ప్రతిపక్ష నేతగా వారు మాట్లాడిన మాటలను ఒకసారి రికార్డులను తీసి పరిశీలించండి. మళ్లీ రాయలసీమలో ఉద్యమం వస్తుంది అని బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ

నాయకులు ఎలా మాట్లాడారో, వాటికి మనం ఎలా అభ్యంతరం తెలిపామో, అదే పదాలని వారు మరలా ఇక్కడ ఉపయోగించటం ధర్మమా? దాన్ని రికార్డుల నుండి తొలగించమని అడుగుదామని నేనింత పట్టుపట్టాను, నా మాట వినిపించుకోలేదు. వీరు అప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు, వారిని బలపరచిన మిత్రులు చిరంజీవి గారు కేంద్ర మంత్రిగా ఉన్నారు. రాష్ట్రాన్ని విభజిస్తే విభజించారు, మా రాజధాని ఎక్కడో చెప్పండి అని వాళ్ల ప్రభుత్వాన్ని గానీ, సోనియాగాంధీ గారిని గానీ ఎందుకు అడగలేదని అడుగుదామని అనుకున్నాను. ఎందుకు అడగలేదు? చెప్పండి అధ్యక్షా ఇది ధర్మమే గదా! ఇరువైపుల మంత్రులుగా ఉండి తెలంగాణ ఇచ్చిన తరువాత ఇక్కడ మరలా గొడవలు వస్తాయి, కాబట్టి రాజధాని ఎక్కడో చెప్పండని వారి అధిష్ఠానాన్ని ఎందుకు అడగలేదు, ఎందుకు నిర్ణయించలేదని అడుగుతున్నాను. అంటే తాంబూలం ఇచ్చాం, తన్నుకు చావండని చెప్పేదానికి, గుడ్డ కాల్చి చంద్రబాబునాయుడు గారి తలపై వేసి దాన్ని రాజేయడానికా? దయచేసి మీరు గమనించండి.

అధ్యక్షా, ఇంకొక విషయం చంద్రబాబునాయుడు గారికి అహంకారం అన్నారు, దీన్ని రికార్డులనుంచి తొలగించమని అడుగుదామనుకొన్నాను. నేను ఇప్పుడు అడుగుతున్నాను, "రాయలసీమ నుంచి ఉద్యమం వస్తుందని" అన్న పదాన్ని, "చంద్రబాబునాయుడు గారికి అహంకారం" అన్న పదాన్ని రికార్డులనుంచి తొలగించమని కోరుతున్నాను. వారు ప్రస్తుతం సభ్యులు కారు, ఒక ప్రతిపక్ష నేత కాబట్టి, ఈ విధంగా ఆయన ఒక ప్రాంతాన్ని భుజాన వేసుకోకూడదు. నేను ఇక్కడ ఉన్నాను, మీరు అధ్యక్ష స్థానంలో అక్కడ ఉన్నారు, సతీష్‌గారు, రామచంద్రయ్య గార్లు వారి వారి స్థానాల్లో ఉన్నారు. నేను రాయలసీమ వాసులు అని ఒక ప్రాంతం గురించి అనలేదు కానీ, మగ పక్షపాతి అని అన్నాను. మగ వారికే మీరు అవకాశం ఇస్తున్నారని అన్నానే తప్ప ప్రాంతాన్ని అనలేదు. ఎందుకంటే నాకు ప్రాంతీయ తత్వం లేదు. ఈ రోజు చంద్రబాబునాయుడు గారు కూడా రాజధాని ఎక్కడో ఇంతవరకు చెప్పలేదు. దానిపై ఒక కమిటీ వేశారు, అందరిని సంప్రదిస్తున్నారు, ఎక్కడ ఆర్థిక వనరులున్నాయి, ఏ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే విషయం ఆయనకు తెలుసు. అందరికి ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకుంటారని నేను భావిస్తున్నాను. ఈ సమయంలో ఊహాగానాలు చేసి, రాజధాని ప్రకటించినట్లుగా, రాయలసీమకు అన్యాయం చేసినట్లుగా మాట్లాడి, ఈ రోజు ఉద్యమం వస్తుంది అని బెదిరించడం బ్లాక్‌మెయిల్ కిందికి వస్తుంది. ప్రజానీకాన్ని రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదు. రాయలసీమ ప్రశాంతంగా ఉంది, కనుక ఆ మాటను రికార్డులనుంచి తొలగించాల్సిందిగా కోరుతున్నాను. ఇకనైనా రామచంద్రయ్య గారిని ప్రతిపక్షనేతగా మాట్లాడమనండి, ఒక ప్రాంత వ్యక్తిగా మాట్లాడొద్దని కోరుకుంటున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిన్నటి వరకు మాతోపాటు కూర్చొని, ప్రస్తుతం అటువైపు పాలక పక్షంలో ఉన్న వారికి అభినందనలు. ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అంశాలను గానీ, గవర్నరు గారి ప్రసంగంలోని పొందుపరిచిన అంశాలను గానీ చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో, ప్రతిపక్షాలను, ప్రజలను కూడా విశ్వాసంలోకి తీసుకొని ముందుకు పోవాలని మా పార్టీ తరపున నేను అభ్యర్థిస్తున్నాను. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోకి, గవర్నరు గారి ద్వారా మంత్రి మండలి చేసినటువంటి ఈ ప్రసంగానికి వైరుధ్యాలు కనపడుతున్నాయన్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి, సభ దృష్టికి తీసుకు

రాదలచుకున్నాను. ప్రస్తుతం నేను తెలుగుదేశం పార్టీ వారి ఎన్నికల మేనిఫెస్టో చదువుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఒక వినూత్నమైన అభివృద్ధి పథాన్ని మేనిఫెస్టో రూపంలో మీ ముందుంచుతున్నాం. ఇది తెలంగాణా వారికి, ఆంధ్రప్రదేశ్ వారికి ఇచ్చిన కామన్ ఎన్నికల మానిఫెస్టో అధ్యక్షా. దశ, దిశ చూపించే ఒక పవిత్ర పత్రం. నిపుణులతో చర్చించి, మాకున్న అపారమైన పరిపాలన అనుభవాన్ని జోడించి దీన్ని రూపొందించాం అని వారిచ్చిన మేనిఫెస్టోలో ఉంది.

మ.1.00

అయితే గవర్నర్‌గారి ప్రసంగంలో చూసినట్లయితే, మొట్టమొదటి పధ్నాలుగు పేజీలలో కొత్త ప్రభుత్వము, రాష్ట్ర విభజన వల్ల ఏర్పడినటువంటి ప్రమాదాలు, బాధలు, భారాలు అన్నీ కూడా అనూహ్యంగానూ, ఊహించనటువంటి పరిస్థితిలో ఉన్నామని పేర్కొనగా, దీని నుంచి బయటపడాలంటే కేంద్ర ప్రభుత్వం దయచూపాలనీ, ప్రజలు కూడా కఠినమైనటువంటి నిర్ణయాలకు సిద్ధపడి ఉండాలనీ, ప్రభుత్వానికి ప్రజలు సహకరించినప్పుడు మాత్రమే దీనిని అధిగమిస్తామని పేర్కొన్నారు. నా వద్ద ఎంతో సమాచారం ఉన్నప్పటికీ సమయాభావాన్నీ, ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాలనే మళ్ళీ రిపీట్ చేయకుండా నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. రాష్ట్ర విభజనకి వ్యతిరేకంగా, నిలకడగా పోరాడినటువంటి ఏకైక పార్టీ మా పార్టీ అనే ఒక వైఖరిలో చెప్తున్నాను. అయితే ఈ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభజనని పూర్తిగా వ్యతిరేకించిందా? లేక పాక్షికంగా సమర్థించిందా? ఎందుకంటే వాస్తవాలు చరిత్రలో ఉండాల్సినటువంటి విషయాలు. రాష్ట్ర విభజనని పూర్తిగా వ్యతిరేకించారు కాబట్టి ప్రజలు మా నెత్తిన కిరీటం పెట్టారని వాళ్ళు అభిప్రాయపడితే వాళ్ళు వాళ్ళనే మోసం చేసుకుంటున్నట్లుగా మేము భావిస్తున్నాము. సమ న్యాయం, రెండు కళ్ళు అని ఏవో పదాలు వాడారు. దాని అర్థమేమిటి? కేంద్రంలో హోం మంత్రిగారు పిలిచినప్పుడు కానీ, కమిటీ వేసినప్పుడు కానీ, కేంద్ర ప్రభుత్వం ముందు కానీ, రాజ్యసభలో కానీ, లోక్‌సభలో కానీ, అసెంబ్లీలో కానీ, మన సభలో కానీ రాష్ట్ర విభజన జరిగితే మాకు ఆంధ్రా, రాయలసీమ ప్రాంతానికి ఇవి కావాలీ అని అడిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చరిత్రలో చూపించలేకపోయారు. భారత కమ్యూనిస్ట్ పార్టీగా విభజన ఆపడం సాధ్యంకాదు. 2006 వరకు ఐక్యత కోసం ప్రాణాలొడ్డి పోరాడిన పార్టీ మాది.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, చంద్రశేఖర్‌గారు తెలంగాణాకు సంబంధించిన వ్యక్తా?

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : సార్, నేను మొత్తం ప్రపంచానికి సంబంధించిన వ్యక్తిని.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకరరావు : మీరు క్లారిఫై చేయండి ఎక్కడి నుంచి వచ్చారో?

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షులవారు చెప్తే మేం క్లారిఫై చేస్తాము. నాది ఫలానా జిల్లా, ఫలానా ప్రాంతమని క్లెయిం చేసుకునేటటువంటి అలవాటు లేదు. ప్రపంచమంతా మాదేనని భావిస్తాము. కానీ ప్రపంచం మమ్మల్ని యాక్సెప్ట్ చేయడంలేదు అది వేరే విషయం.

శ్రీమతి పమిడి శమంతకమణి : గౌరవ సభ్యులు మాట్లాడుతూ మేము కమ్యూనిస్ట్ పార్టీ నుంచి వచ్చాము ప్రపంచమంతా మాదే అన్నారు. ఈ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ అన్నది వేరైంది, తెలంగాణా అన్నది వేరైంది. ఇప్పుడు ప్రపంచమంతా నాదంటే ఇంకొక గంటకి అక్కడ కూర్చుని తెలంగాణా వాళ్ళ మాటలు మాట్లాడతారు. కాబట్టి క్లారిఫై చేయండి.

(అంతరాయం)

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : సార్, అసందర్భం, అనవసరమైనటువంటి విషయాలు మాట్లాడి సమయాన్ని వృధా చేసుకోవాలనే ఉద్దేశ్యం లేక గౌరవ మిత్రులు అడిగినటువంటి దానికి సమాధానం చెప్పలేదు. దానిని ఉల్లిపొట్టు తీసినట్లు తీయడమేదైతే ఉందో అది సరైంది కాదు. నేను పుట్టింది ప్రకాశం జిల్లాలోని అమ్మనబ్రోలు అనే గ్రామం. ఒంగోలులో చదువుకున్నాను, పెరిగాను. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణాలో పనిచేయమంది తెలంగాణాలో పనిచేశాను. ట్రేడ్ యూనియన్‌లో పనిచేయమంది చేశాను. ఆంధ్రప్రదేశ్ మొత్తం పనిచేశాను. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు నేను వన్ ఆఫ్ ది నేషనల్ సెక్రటరీస్‌ని. డివిజన్ చట్టం ప్రకారంగా ఇప్పుడు నేను ఆంధ్రప్రదేశ్‌లోకి రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా నేను నా విధులు నిర్వర్తిస్తున్నానని చెప్పి మీకు మనవి చేస్తున్నాను.

ఇక 13 పేజీలు అంకితమిచ్చినటువంటి ఈ గవర్నర్‌గారి ప్రసంగంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని 12 పాయింట్లు ఉన్నాయి. ఇవన్నీ కూడా వారు చెప్పిన ప్రకారంగా నిపుణులతో పరిశీలించి, ప్రజల అభిప్రాయం సేకరించి తన అనుభవాన్నంతా జోడించి, ప్రజలకు వాగ్ధానం చేసి వీటన్నింటినీ అమలుచేస్తామని చెప్పి తెలుగుదేశం పార్టీ ప్రజలదగ్గరకు వెళ్ళింది. ప్రజలు ఆదరించారు, ఓట్లు వేశారు. పార్టీ అధికారంలోకి వచ్చింది. సంతోషమే. వారు విజయవంతం కావాలనీ, వారు ఇచ్చినటువంటి హామీలన్నీ అమలు జరపాలని మనస్ఫూర్తిగా, మనసా వాచా కోరుకుంటున్నటువంటి క్రమంలో ప్రసంగం నిరాశ కలిగిస్తున్నది. ఈ ప్రసంగంలో మార్గదర్శకత్వం లేదు. మేము ఇచ్చిన వాగ్ధానాలు అమలుజరపకపోయినా కూడా మీరు మమ్మల్ని అర్ధంచేసుకోవాలనే ధోరణిలో, ప్రజలను భయపెట్టే ధోరణిలో కొనసాగడమనేది ఒక రాజకీయపార్టీకి కానీ, ఒక ప్రభుత్వానికి కానీ ప్రజలలో విశ్వసనీయతను క్షీణింపచేసే ప్రమాదం కనబడుతోందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకురావడమే నా ఉద్దేశ్యం.

ప్రధానంగా వ్యవసాయ రుణాలు మాఫీ అనే విషయంలో రెండు, మూడు అంశాలు నేను మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. వ్యవసాయ రుణాలు అన్నప్పుడు లాంగ్ టర్మ్ రుణాలు ఏంత ఉన్నాయి? పంట రుణాలు ఎంత ఉన్నాయి? బంగరంపై రుణాలు ఎంత ఉన్నాయి? తిరిగి చెల్లించాల్సిన మొత్తం అమౌంట్ ఎంత ఉంది? తెలియజేయాలి. దీనికి సంబంధించి ఆర్.బి.ఐ వాళ్ళు అభ్యంతరాలను వ్యక్తపరుస్తున్నారు. ఏ ఏ పరిస్థితులలో వీటిని మాఫీ చేయడానికి అవకాశం ఉందో వారు చెప్పారు. గతంలో దేవీలాల్ గారు ఉపప్రధానమంత్రిగా ఉన్నప్పుడు రు.70 వేల కోట్లు

రద్దు చేశారో వాటికి సంబంధించి అప్పుడున్నటువంటి విధి విధానాలేమిటి? ఇప్పుడున్న విధి విధానాలు మీకు ఏ విధంగా అడ్డం కాబోతున్నాయి. ఇప్పుడు వచ్చినటువంటి వాటిని ఏ విధంగా మేము పరిష్కరించబోతున్నామనే కచ్చితమైనటువంటి క్లారిటీ ఈ ప్రసంగంలో లేకపోవడంవల్ల లక్షలాదిమంది రైతులు ఎవరైతే ఆశగా ఎదురుచూస్తున్నారో వారికి ఆశాభంగం కలిగించేటటువంటి స్థితిలో ఈ ప్రసంగం ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

ఇదే సందర్భంగా నేనొక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. మొత్తం 13 జిల్లాలలో కలిపి 25 లక్షలమంది కౌలు రైతులున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 సంవత్సరంలో చేసినటువంటి చట్టం ప్రకారంగా కౌలుదార్లు కూడా లైసెన్స్‌లు ఇచ్చేసి బ్యాంకులో అప్పులు తీసుకోవడానికి అవసరమైన కార్డులు ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 30 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని చెప్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం 5 లక్షల మందికి మాత్రమే కార్డులిచ్చింది. లోన్ మాత్రం కేవలం ఒక లక్ష మందికి ఇచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో నాలుగు జిల్లాలలో యాభై శాతం మంది రైతులకు మాత్రమే లోన్లు ఇచ్చి, మిగిలిన 9 జిల్లాలలోని రైతులకు లోన్లు ఇవ్వలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో కౌలు రైతులు, మామూలు రైతులు, ల్యాండ్ లార్డ్స్ అనేటటువంటి వివరణ ఇవ్వలేదు. కౌలు రైతులయొక్క రుణాన్ని మాఫీ చేయడానికి ఉన్న రోడ్‌మ్యాప్ ఏమిటి? కార్డులు లేని కొంతమంది రైతులు బ్యాంకులో లోను తీసుకోలేదు. రైతుకు భూమి ఉన్నా వేరే వాళ్ళకి కౌలుకి ఇవ్వడం వల్ల కౌలు రైతు వ్యవసాయం చేసినా, రుణమాఫీ జరిగితే నిజంగా భూమిని దున్నుతున్నటువంటి వ్యక్తి ఎవరైతే ఉన్నారో వాళ్ళకి ఒక్క పైసా కూడా రావడంలేదు. కౌలు రైతులకి ప్రయోజనకర పద్ధతిలో ఏ విధమైన న్యాయం చేస్తారనే విషయాన్ని మరింత విస్తృత పరచవలసిన అవసరమున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

రుణమాఫీ ఏ విధంగా చేస్తారు? మేమంతా పరిశీలనం చేశాము, నిపుణులంతా చెప్పారు, అనుభవాన్నంతా రంగరించేశామని చెప్పారు. కానీ ఇప్పుడు ఒక కమిటీని అప్పాయింట్ చేశాము, ఆ కమిటీ పదిరోజులలోపల నివేదిక ఇస్తుంది అన్నారు. ఇప్పుడేమో ఆ కమిటీ మరికొంత సమయం కావాలంటోంది. ఆ తరువాత 45 రోజులకి మేము ఏదో ఒక కార్యక్రమం తీసుకొస్తామని చెప్తూ ఉన్నారు. అంటే దీనిని నీరుగార్చడానికి, రైతులకి మీరు చేసినటువంటి వాగ్దానం ప్రకారం మాఫీ కావలసినటువంటి రుణాలకు ఎక్కడో గాటు పెట్టడానికి, లోటు చేయడానికి, ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా ఈ ప్రసంగం సంకేతాలిస్తున్న నేపథ్యంలో దీనిని సరిచేసుకోవాలనీ, వాగ్దానభంగం కాకుండా చూసుకోవాలనీ, విశ్వసనీయతను కాపాడుకోవాల్సిన ప్రాథమికమైన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉన్నదనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే అన్ని విషయాలలోకి మరింత లోతుగా పోదలచుకోలేదు.

ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకాన్ని వారు వ్యవసాయానికి అనుసంధానించడానికి చేసే కార్యక్రమాలను ప్రారంభిస్తామని చెప్తున్నారు. "ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయంతో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఏకీకరణను చేయడానికి నా ప్రభుత్వం చర్యలను ప్రారంభిస్తుంది" అన్నారు. దీనిని మన రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు ఎవరైతే ఉన్నారో, ఎవరిగురించైతే మనం మొసలి కన్నీరు కారుస్తున్నామో, ఎవరినైతే దళితులని చెప్తున్నామో, ఎవరినైతే గిరిజనులని చెప్తున్నామో, ఎవరినైతే బీదవాళ్ళని చెప్తున్నామో, వాళ్ళ హక్కులకి

గండికొట్టేటటువంటి సూచనలు దీనిలో కనబడుతున్నాయి. వ్యవసాయ పనులు లేనటువంటి సందర్భంలో వందరోజులు పని కల్పిస్తూ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. వందరోజులు, రెండు వందల రోజులు చేయాలనేటటువంటి డిమాండును గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఇటువైపు ఉన్నప్పుడు, మేము అడిగినప్పుడు వారు సపోర్టు చేశారు. వ్యవసాయంలో ఎలాగూ మూడు నెలలు పని ఉంటుంది, వందరోజులు పూర్తయిపోతుంది. ఆ తరువాత పనిలేదు కాబట్టి ఈ చట్టం మీకు వర్తించదంటారు. మిగిలినటువంటి ఈ 265 రోజులు వారు ఏ విధంగా బ్రతకాలి? ఏమి తిని బ్రతకాలి? కాబట్టి వ్యవసాయంతో అనుసంధానించడం తీవ్ర అభివృద్ధికి నిరోధకమైనది, చట్టానికి వ్యతిరేకమైనది, ప్రజలకు వ్యతిరేకమైది. మరీ ముఖ్యంగా దళితులకు, వ్యవసాయ కులీలకు తీవ్ర ప్రమాదం కలిగించేటటువంటి ఈ సూచన ఏదైతే ఉన్నదో దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దీనిని వెంటనే మార్పు చేయాల్సిన అవసరమున్నదని ప్రభుత్వం గమనించాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం, ఇతరత్రా విషయాలపై జరిగిన అవినీతి, అక్రమాలపై ఒక కమిటీ వేస్తాము, విచారణ చేస్తామని చెప్పారు. మంచిదే కమిటీలు వేయండి. కానీ దురదృష్టమేమిటంటే మన రాష్ట్రంలో కానీ, మన దేశంలో కానీ కమిటీలు వేయడమే తప్ప, దోషుల్ని పట్టుకొని జైలుకు పంపడం కానీ, వాళ్ళ ఆస్తుల్ని జప్తు చేసుకుని ప్రజల పరం చేసిన ఉదాహరణలు కానీ లేవు. ఇది ప్రజల్ని శాంతింపచేయడానికో, లేకపోతే ఎవరినైనా బెదిరించడానికో ఉపయోగించుకోవడానికి ఒక ట్యాక్టిక్ మాదిరిగా ఉపయోగపడుతున్నది కానీ, ఏదైనా రేపు విచారణ జరుపుతామంటున్నారు కాబట్టి దానిని మేము ఆహ్వానిస్తున్నాము. అదే సందర్భంలో జలయజ్ఞం కోసం రు.70 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఆ ఖర్చు ఎక్కడ పెట్టారు? ఏ విధంగా జరిగింది? ఈ EPC విధానాల ప్రకారంగా దాని రేట్లు ఎప్పటికప్పుడు పెంచుకోవడం, EPC అనేది అనవసరమైన విషయమే అయినా EPC ద్వారా ఉంటేనే కమీషన్ వచ్చే అవకాశముంటుంది. అయితే EPC ద్వారా ఉంటేనే తొందరగా పనులైపోతాయని, ఈ రకంగా మోసపూరితమైనటువంటి కమీషన్లతో కూడుకున్నటువంటి పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకి దోచిపెట్టినటువంటి అంశాలు ఏవైతే ఉన్నాయో ఇది మళ్ళీ కొనసాగించాల్సిన అవసరంలేదు. దీనిలో ఏ విధమైనటువంటి సమూలమైన మార్పులు చేస్తారో వాటిని తెలియపరచాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.

పోలవరం విషయానికొస్తే, ప్రస్తుతం అక్కడున్న గిరిజన విద్యార్థులకు, గిరిజనులు కానటువంటి వారికి బస్సు పాసులు రెన్యువల్ చేయడంలేదు. అఫీషియల్‌గా వారు తెలంగాణా ప్రాంతంలో ఉన్నారు. ఆర్డినెన్స్ ప్రకారంగా వారు ఆంధ్రప్రాంతంలోకి వెళ్ళబోతున్నారు. వాళ్ళకి స్కూలులో అడ్మిషన్‌లు కానీ, ఫీజులో రీయంబర్స్‌మెంట్ కానీ, బస్సుపాసు ఎన్‌హేన్స్‌మెంట్ కానీ, ఇతర లబ్ధిపొందే విషయాలలో అక్కడి ప్రజలయొక్క పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాలలో జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వారికి సరియైనటువంటి ప్యాకేజీని కానీ, భూమికి భూమి ఇచ్చే పద్ధతి కానీ, ఇలా వారికి ఏ విధమైన భరోసా ఇస్తారో చూడకపోతే అక్కడ ఉద్యమ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున ఉద్యమం వచ్చే పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది వాళ్ళే చూసుకుంటారు, ఇది కేంద్రానికి సంబంధించిన వ్యవహారమని చెప్పి అనుకోవడం సరియైంది కాదు. పోలవరం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియాశీలకంగా జోక్యం చేసుకోవాలి.

01.15 pm

పోలవరం విషయానికి వస్తే.. ఈ రోజుకీ జరుగుతున్న ఘటనలు ఏమంటే – అక్కడున్నటువంటి గిరిజన విద్యార్థులకు గానీ, గిరిజనేతరులకు గానీ బస్సుపాసులు రెన్యువల్ చేయడం లేదు. వారంతా అధికారికంగా ఇప్పటికీ తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నారు. ఆర్డినెన్స్ ప్రకారం మాత్రం ఆంధ్రా ప్రాంతానికి రాబోతున్నారు. స్కూళ్లలో అడ్మిషన్లు గానీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో గానీ, బస్సుపాసుల ఎన్‌హాన్స్‌మెంట్, తదితర విషయాల్లో గానీ ఈ 7 మండలాల్లోని ప్రజల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాల్లో జోక్యం చేసుకుని, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, వారికి సరైనటువంటి ప్యాకేజీ ఏమిటి? భూమికి భూమి ఇచ్చేటటువంటి పద్ధతి ఏమిటి? వాళ్లకు ఏవిధమైన భరోసా ఇస్తారనేది చూడకుండా పోవడం వల్ల అక్కడొక పెద్ద ఉద్యమం వచ్చే ప్రమాదం కొనసాగుతోంది. ఉద్యమ ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అందుచేత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం " కేవలం కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది కాబట్టి, వాళ్లే చూసుకుంటారు. ఇది కేంద్రానికి సంబంధించిన వ్యవహారం" అని అనుకోవడం మాత్రం సరైంది కాదు. పోలవరం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియాశీలకంగా జోక్యం చేసుకోవాలి. ప్రజలతో కలిసి ప్రజల సహకారం, విశ్వాసంతో ఆ 7 మండలాల ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంతోషంగా కలిసిపోయేదానికి పునరావాసం కల్పించే క్రమంలో గానీ, భూమికి భూమినిచ్చే క్రమంలో గానీ, అక్కడి ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మరింత సంతోషకరంగా ఉంటాయనే విశ్వాసాన్ని వారిలో కలిగించే దిశలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు లేకపోవడం చాలా తీవ్రమైన విషయం. దీన్ని వెంటనే పరిశీలన చేసి, తగిన పద్ధతుల్లో ప్రయత్నాలు చేయాల్సిందిగా మనవి చేస్తున్నాను.

అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నటువంటి అత్యంత పాజిటివ్ పాయింట్ ఏమంటే, మనకి 972 కిలోమీటర్ల మేర కోస్తా ప్రాంతం విస్తరించి ఉంది. చిన్నా, పెద్ద ఓడరేవులున్నాయి. ఈ ఓడరేవుల విషయంలో గతంలో ఇదే కౌన్సిల్‌లోనూ, అసెంబ్లీలోనూ చర్చించినప్పుడు, ప్రకాశం జిల్లాకు సంబంధించిన రామాయపట్నం పోర్టు గురించి చర్చ జరిగింది. నెల్లూరు జిల్లాలోని దుగ్గరాజపట్నం పోర్టు కృష్ణపట్నం పోర్టుకు, మద్రాసుకు మధ్యలో ఉంది. రామాయపట్నం మాత్రం కొంచెం దూరంగా ఉంది. కాబట్టి, తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీల్లో దీన్ని కూడా కలపాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీల్లో రామయపట్నం పోర్టును కలపమన్నది ఎందుకంటే – ఇది రాయలసీమకు కూడా దగ్గరగా ఉన్న ప్రాంతం. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయలసీమకు ఆనుకుని, రాయలసీమతో కలిసి, రాయలసీమలోని సంస్కృతీ సాంప్రదాయాల పరంగా కొంతలో కొంత సారుప్యత కలిగిన జిల్లా ప్రకాశం జిల్లా. ఈ జిల్లాతో పాటుగా కొద్దో గొప్పో నెల్లూరు జిల్లా కూడా ఉంది. స్మార్ట్ సిటీలకి సంబంధించిన విషయానికి వస్తే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలను మినహాయిస్తే, ఈ ప్రకాశం జిల్లా అనేది 1972 లో ఏర్పాటైన జిల్లా. ఈ మొత్తం అభివృద్ధి క్రమం, ప్రాజెక్టుల విషయాలు ఏవైతే చెబుతున్నారో.. తిరుపతి విషయంలో మీరు చెప్పినా, చెప్పకపోయినా తిరుమల వెంకటేశ్వర స్వామి దయవల్ల అది మెగా సిటీనే.

ఇకపోతే విశాఖపట్నం. ఈ విశాఖపట్నం గురించి మనం చెప్పేదేం లేదు. డాల్ఫిన్ నోస్ పర్వతాలున్నాయి. సహజసిద్ధమైన పోర్టు ఉంది. దాని అభివృద్ధి ఆటోమ్యాటిక్‌గా జరుగుతున్నది. మొత్తం భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖపట్నం రెండవది. ఇప్పుడు మనం కొత్తగా డెవలప్ చేసేదేం లేదు. ' పెరుగుతున్నాడు, పెరుగుతున్నాడంటే – నేను

పెట్టిన తిండితోనే పెరుగుతున్నాడన్న' చందంగా చెప్పడం తప్పితే, విశాఖపట్నానికి సంబంధించినంత వరకు, దానికి self sustenance ఉంది. దానికి ప్రోగ్రెస్ ఉంది. దాని భౌగోళిక స్వరూపం ఆ తీరుగా ఉంది.

ఇక విజయవాడకు సంబంధించిన విషయానికి వస్తే.. విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి సర్కిల్.. దాని చుట్టూతా రింగురోడ్డు, దాని చుట్టూ మళ్లీ లోపల ఒక రింగు రోడ్డు, బయట ఒక రింగు రోడ్డు పెట్టి దీన్ని ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన ఒక ప్రత్యేక నగరంగా మేం చేస్తామని చెప్పడం ఏదైతే ఉందో, అది ఆహ్వానించదగిన విషయమే. అయితే, ఆచరించ దగిన విషయమా, కాదా అన్నదే ప్రధాన సమస్య. ఒకవేళ ఆచరించే విషయమే అయితే, మరి ఎన్ని సంవత్సరాల్లో అక్కడ రాజధాని పెడతారు? అధ్యక్షా, ఎట్లాగూ విజయవాడ ప్రాంతంలోకి రాజధాని రాబోతుంది కదా! కాబట్టి, నేను ఆ ప్రాంతంలో ఒక చిన్న ఇల్లు కిరాయికి తీసుకుందామనుకున్నా గానీ, లేదా కనీసం ఒక వంద గజాల స్థలం తీసుకుని షెడ్డు వేసుకుని ఉందామనుకున్నా కూడా గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి మొదలుకుని, తెనాలి మొదలుకుని ఈ నగరాల మధ్యలో ఎక్కడా కూడా నువ్వు వేలు పెట్టడానికి వీల్లేదని అంటున్నారు. అలాంటప్పుడు ఇంక కొనుక్కునే సమస్యే లేదు.

ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటే... ఒకవేళ ఏదన్నా పరిస్థితుల్లో 'ఇక్కడ క్యాపిటల్ లేదు' అని గనుక అంటే, అక్కడ అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఎందుకంటే, ఎకరం భూమి ధర గతంలో లక్షో, పది లక్షలో ఉంటే, ఇప్పుడు బాగా డబ్బులున్నవాళ్లు కోటి, రెండు కోట్లకు కొనిపెట్టి, అడ్వాన్సులిచ్చుకుని ఉన్నారు. ఒకవేళ రేపు చంద్రబాబు నాయుడు గారో, ఇంకెవరన్నా వచ్చి ఇక్కడ రాజధానికి కేంద్రం ఒప్పుకోవడం లేదనో, లేకపోతే ఇంకొకళ్లు ఒప్పుకోవడం లేదనో చెబితే, టపటపా 3 జిల్లాల్లో కనీసం 300 మంది మరణిస్తారు సార్.

(సభలో నవ్వులు...)

గ్యారంటీగా సార్... నాకు తెలిసినటువంటి వాళ్లే చాలా మంది ఉన్నారు. వాళ్లు ఒక చేతిలో సూట్‌కేసుల్లో డబ్బులు పెట్టుకుని, ఎకరాలకు ఎకరాలు కొనేసుకుని ఉన్నారు. ప్రభుత్వం రాజధాని ఇస్తుందని, ఏదో వస్తుందని చెబుతున్నారు. అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితేమంటే నిజంగానే విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి మధ్య క్యాపిటల్ వద్దనంటే వాళ్ల ఉసురు తీసుకుంటామేమోనన్న భయం కూడా ఉంది. కాబట్టి, నేను మనవి చేసేదేమంటే అశాస్త్రీయమైన పద్ధతుల్లో ఈ రాష్ట్ర విభజనకు సంబంధించిన ఏపీ పునర్విభజన చట్టం–2014 లో క్యాపిటల్ ఏర్పాటుకు సంబంధించి కొన్ని విధివిధానాలు ఏర్పాటు చేయడం జరిగింది. తదనుగుణంగా కేంద్రం శివరామకృష్ణన్ కమీషన్‌ని వేయడం జరిగింది. ఆ కమీషన్ మూడు నెలలపాటు రాష్ట్రంలో పర్యటించి మూడు నెలల్లో రిపోర్టు ఇస్తామని చెప్పారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత, అన్ని రాజకీయ పక్షాలతోపాటుగా, శాసన పరిషత్తు, శాసన సభల్లో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైనటువంటి ఒక ముఖ్యపట్టణాన్ని నిర్ణయించుకునే అధికారం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చామని ఆ బిల్లులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కానీ, ఈ మూడు నగరాల మధ్యలో బ్రహ్మాండమైన సుందర నగరం అనే వార్తలెవరిచ్చారు? గతంలో మాకు ముఖ్యపట్టణం, రాజధానిగా (కర్నూలు) ఉన్నదాన్ని హైదరాబాదుకు తీసుకువెళ్లి మమ్మల్ని అన్యాయం చేశారని

మొత్తుకుంటున్నటువంటి రాయలసీమ ప్రజానీకానికి మీరేం సమాధానం చెబుతారు? రాయలసీమ మనిషే గతంలో కూడా ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఇప్పుడు ముఖ్యమంత్రి కూడా రాయలసీమ వాసే. రాయలసీమ వాళ్లకు ఇదేం అలవాటో నాకు తెలియదు.

(ఈ సందర్భంలో కొందరు సభ్యులు – గౌరవ అధ్యక్షుల వారి వైపు చూపిస్తూ – ఇదిగో ఇక్కడ ఎదురుగా కూర్చున్నవారు కూడా రాయలసీమ వాసే కదా? అని అన్నారు.)

అందుకే సార్. మీతో చెబుతున్నాను. రాయలసీమకు సంబంధించిన వాళ్లు చాలా త్యాగపురుషులో లేక మరేం సంగతో నాకు తెలియదు. కాబట్టి, నేను మనవి చేయదల్చుకున్నదేమంటే – శాస్త్రీయంగా నిర్ణయించబడవలసినటువంటి అంశాలను రాజకీయంగా నిర్ణయించడం, రాజకీయంగా నిర్ణయించాల్సిన అంశాలను, శాస్త్రజ్ఞులకు వదిలిపెట్టడం వంటివి రాజకీయ నాయకులు చేస్తున్న దివాళాకోరు రాజకీయమని మనవి చేస్తున్నాను. శాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, తెలుగు ప్రజలకు ఏది ఉపయోగకరంగా ఉంటుందంటే అక్కడ ఉండటంలో ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. అందుకు కమిటీని కూడా వేయడం జరిగింది. కానీ, కమిటీ రిపోర్టు రాకముందే ముఖ్యపట్టణం నిర్ణయమైపోవడం కొంతమందికి జేబులు నింపేందుకు, కొంతమంది కార్పోరేట్ శక్తుల యొక్క ప్రయోజనాలను కాపాడేందుకు, ఇప్పుడున్న ప్రభుత్వం చేతులారా, కావాలని ఈ రకమైన ప్రయత్నం చేసున్నదని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలందరూ అనుకున్నటువంటి విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఏమైనప్పటికీ ఈ రాజధానికి సంబంధించిన విషయంలో, ప్రతి జిల్లా వాళ్లు మా జిల్లాకు రావాలి, మా జిల్లాకు రావాలి అని కోరుకోవడంలో తప్పు లేదు. కానీ, అందరి అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని, ఒక శాస్త్రీయమైన పద్ధతిలో వ్యవహారం చేసి, ప్రభుత్వమే రాజధానిని ప్రకటించాల్సిన చోట, ప్రభుత్వం ముందే లీకులిచ్చేసి, సూచనలిచ్చేసి, ప్రకటనలిచ్చేసి మొత్తం స్పెక్యులేటివ్ ఎఫైర్‌కి వెళ్లిపోయి, క్యాపిటల్ యొక్క నిర్ణయం జరగడం ఏదైతే ఉందో అది అత్యంత దుర్మార్గమైన విషయం. శాస్త్రీయంగా కమిటీ రిపోర్టు ఇస్తుంది. ఆ రిపోర్టుపై అన్ని రాజకీయ పార్టీలు కూర్చుని చర్చిద్దాం. జిల్లా నాయకులతో చర్చిద్దాం. అన్ని ప్రజా సంఘాలతో చర్చిద్దాం. రాజధాని ఎక్కడ పెడితే, రాష్ట్రానికి మరింత ఉపయోగం ఉంటుందో, దాన్ని ఆమోదించడానికి అడ్డంకులు ఉండాల్సిన అవసరం లేదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః మీ అభిప్రాయంలో మరి రాజధాని ఎక్కడ పెట్టమంటారు?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః ఎక్కడ పెట్టమని ఎందుకు అడుగుతాను. మా ఊర్లో పెట్టమంటాను. మరి మా ఊర్లో పెడతారా? అది సాధ్యమౌతుందా? మా ఊరు కాకుండా, పక్క ఊరికి వెళితే మా ఊరు వాడు ఊరుకోడు. ఈ ప్రాబ్లమ్స్ అన్నీ ఉన్నాయి. కాబట్టి, నా పాయింట్ ఏమిటంటే, శాస్త్రీయమైన పద్ధతుల్లో రాజధానిని నిర్ణయించడమనేది అవసరం. అశాస్త్రీయతతో రాజకీయాలను జోడించడం అనర్థదాయకం. ఇప్పుడిక ఆల్‌రెడీ జరిగిపోతున్న క్రమం ఇది. దాన్ని ఆపాల్సిన అవసరమున్నదనే విషయాన్ని మాత్రమే నేను మీకు విన్నవిస్తున్నాను.

ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే, గ్రోత్ రేట్‌ని పది శాతానికి తీసుకురావడం మా లక్ష్యమని వీళ్లు చెబుతున్నారు. మరి ఆ విధంగా తీసుకురావడం మంచిదే, సంతోషకరమైన విషయమే. గతంలో కూడా మనం పది శాతానికి దగ్గర్లోకి రావడం జరిగింది. దురదృష్టవశాత్తూ సగానికి పడిపోయాము. ఇప్పుడు జరుగుతున్న పరిస్థితి ఏమిటి? ఎన్నికలైపోయాక ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం ఎంత పెరిగింది? నా దగ్గర చాలా రిపోర్టులున్నాయి కానీ, అవన్నీ ఇప్పుడు చెప్పడానికి సమయం లేదు. కేవలం ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే, ఏప్రిల్‌లో 3.2 శాతం ఉంటే, మే నెలలో అది 6.1 శాతానికి పెరిగిపోయింది. వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో డబ్బును సరఫరా చేసే ఆలోచన చేసి, డబ్బులు కొట్టేయాలనే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం మీద పెట్టుబడిదారులు చేస్తున్నారు. అదే నిజంగా జరిగితే, అభివృద్ధి రేటు పది శాతాన్ని పక్కనబెడితే, ద్రవ్యోల్బణం రేటు పది శాతానికి పెరిగిపోయే ప్రమాదమున్నది. తద్వారా ప్రజల బ్రతుకు దుర్భరమయ్యే ప్రమాదమున్నది. ఈ ప్రభుత్వం ఆ విషయాన్ని గమనించాల్సిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను.

1.25 pm

అధ్యక్షా, ఖరీఫ్ సీజన్‌లో మనకు వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోండి, కరవు బాట పడకుండా జాగ్రత్తగా చూసుకోండని జూన్ 16 వ తేదీన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లెటర్ వ్రాసింది. మనకు రుతుపవనాలు వచ్చాయి కాని వర్షం రాలేదు. వర్షం రాని పరిస్థితులలో ఇప్పుడు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మనం దుక్కు దున్నుకొని పొలాన్ని తయారుచేసుకున్న పరిస్థితులలో రైతులకు లోన్లు ఏ విధంగా ఇస్తారో ఈ గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. పాత లోన్లను రైతులు తీర్చలేదు. ఎన్నికలకు ముందే చంద్రబాబునాయుడు గారు ఊరూరు తిరిగి అయ్యా మీరు లోన్లు తీర్చవద్దు, లోన్లు చెల్లిస్తే మరల మీకు నష్టం జరుగుతుంది, నేను అధికారంలోకి వస్తాను, మా ప్రభుత్వం వస్తుంది, మీ రుణాలను మాఫీ చేస్తానని చెప్పి వాగ్దానం చేశారు. చెల్లించాలనుకున్న వాళ్లు కూడా కట్టకుండా చేసి కూర్చున్నారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే .. పాత రుణాల మాఫీ జరగలేదు. కొత్తగా ఖరీఫ్‌కు సంబంధించి పంట రుణాలు కాని, ఇంకా ఏమైనా రుణాలు ఇవ్వాలంటే రైతుల దగ్గర బంగారం లేదు. అది ఇప్పటికే బ్యాంకుల దగ్గర కుదువ పెట్టి ఉంది. ఇప్పుడు ఖరీఫ్‌కు కావలసిన లోన్లకు సంబంధించిన ఏర్పాట్లు ఏమిటి? మేము ఆలోచిస్తున్నాము, కమిటీ వేస్తాం, 45 రోజుల్లో వాళ్ల నివేదిక ఇస్తారు, వాళ్ల రికమండేషన్లను బట్టి చూస్తామంటే అప్పటివరకు ఖరీఫ్ ఆగదు, నాట్లు ఆగవు, కాలం ఆగదు, రైతుల బాధలు తీరవు కాబట్టి ఖరీఫ్‌కు సంబంధించి లోన్లను ఇవ్వడానికి ఏమి ఏర్పాట్లు చేస్తారనే విషయాన్ని వివరంగా చెప్పాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇప్పుడు రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ రెండు రాష్ట్రాలకు సంబంధించిన ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వాలకు నాయకత్వం వహిస్తున్నటువంటి రాజకీయ పార్టీలు ఇంకా రాజకీయాలు ఆడుతున్నటువంటి నేపథ్యంలో తెలుగు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేటటువంటి కార్యక్రమం జరుగుతోంది. ఇంతకుముందు పెద్దలు మాట్లాడుతూ ఈ విషయాలను లైట్‌గా టచ్ చేశారు. కాని, నేను ఇది అత్యంత తీవ్రమైన విషయమని మనవి చేస్తున్నాను. పిపిఏలకు సంబంధించిన వైఖరిలో, కృష్ణా జలాలను వదలిపెట్టాల్సిన విషయంలో రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు ఏమిటి? చట్టం ప్రకారం జరుపుకోవాల్సిన కార్యక్రమాలను పత్రికల ద్వారా, స్టేట్‌మెంట్ల ద్వారా మాకు మీరు నష్టం కలుగజేస్తే మీకు పది పద్ధతులలో నష్టం

కలుగచేస్తామని, మీరు పది పద్ధతులలో నష్టం చేస్తే మేము వంద పద్ధతులలో నష్టం చేస్తామని రెండు శత్రు శిబిరాలలో కూర్చొని వాగ్బాణాలు వదులుకునే ఒక అన్యాయమైన పరిస్థితులు జరుగుతున్న క్రమంలో నేను తప్పనిసరిగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఇంతకుముందు రామచంద్రయ్య గారు మాట్లాడుతూ అంబుడ్స్‌మన్ అని అన్నారు. అంబుడ్స్‌మన్ కూడా అవసరం లేదు, కేంద్రప్రభుత్వమే అంబుడ్స్‌మన్. రాష్ట్ర పునర్విభజన చట్టం-2014లో నీటికి సంబంధించన విషయాలలో, విద్యుత్‌కు సంబంధించిన విషయాలలో, పిపిఏలకు సంబంధించిన విషయాలలో, డిస్కంలకు, జెన్కోకు సంబంధించిన విషయాలలో కచ్చితమైన, క్లియర్‌గా ఉదాహరణలు ఇచ్చిన నేపథ్యంలో మేము పిపిఏలను రద్దు చేసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనడం...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడమనేది మంచి పద్ధతి కాదు. పిపిఏలను రద్దు చేసే హక్కు మనకుంది. ఈ రాష్ట్రంలో కూర్చొని మీరు తెలంగాణ యాసతో మాట్లాడుతూ పిపిఏలను రద్దు చేయడం తప్పు అని మాట్లాడితే ఎలా? How you speak against the interests of the State.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సతీష్ రెడ్డి గారూ.. ముందు నన్ను కంప్లీట్ చేయనివ్వండి. తరువాత మీరు మాట్లాడుదురు కాని.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : చంద్రశేఖర రావు గారూ, మీరు ఈ సభలో కూర్చొని ఇలా మాట్లాడితే ఎలా? You have to withdraw those words. Those are against the interests of our State. We have every right to demand to withdrawal those words.

(Interruption)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, తెలుగు భాష మాట్లాడుకునేటటువంటి రెండు రాష్ట్రాల ప్రజల పరస్పర సహకారంతోటి, రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతోటి విద్యుత్‌కు సంబంధించి కాని, విద్యార్థుల ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌కు సంబంధించి కాని, విద్యకు సంబంధించి కాని కామన్ హెరిడిటరీ ఉన్నటువంటి అనేక అంశాలకు సంబంధించిన విషయంలో ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చొని సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి. పరిష్కారం కాని యెడల కేంద్ర ప్రభుత్వమో లేక అంబుడ్స్‌మన్ దగ్గరో సామరస్యంగా పరిష్కారం చేసుకొవాలనే వాతావరణానికి భిన్నంగా తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రభుత్వం పరస్పరం కత్తులు నూరుకుంటూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. దీనివల్ల తీవ్రమైన పరిణామాలు వస్తాయని చెప్పి నేను మరి, మరి హెచ్చరిస్తున్నాను. ఈ పరిస్థితి తీవ్రరూపం దాల్చకముందే తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సభ ద్వారా ప్రభుత్వానికి అత్యంత బాధతోటి తెలియజేస్తున్నాను. నేను ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిని కాబట్టి తెలంగాణ వాళ్లను తిట్టాలనా? తెలంగాణ వాడినైతే ఆంధ్ర ప్రాంతం వాళ్లను తిట్టాలనా? అలా తిట్టడమే దేశ భక్తి అయితే నేను మనవి చేయదలచుకున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో మనకు విద్యుత్ లేదు. అవి sanctity లేని అగ్రిమెంట్లు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, దేశ భక్తి, ప్రాంతీయ భక్తి అనేవి చాలా నష్టం కలిగిస్తాయని చలం గారు చెప్పారు. మనిషిని లోపల లోపలకు కుదించివేస్తాయని చెప్పినారు. కాబట్టి నేను మనవి చేయదలచుకున్నది ఏమిటంటే.. ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క ప్రయోజనాలను కాపాడడమంటే.. ఇతరులను నిందించడం, ఇతరుల మీద దాడి చేయడం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రావలసినటువంటి ప్రతి పైసా, ప్రతి చుక్క నీటి బొట్టు, ప్రతి యూనిట్ ఆఫ్ కరెంట్ తప్పనిసరిగా వచ్చి తీరవలసిందే. ఆ ప్రకారంగా చేయవలసిన కార్యక్రమాలన్నింటికి సంబంధించి ప్రభుత్వానికి మేము పూర్తిగా సంపూర్ణమైన మద్దతునిస్తాం. అంతమాత్రానా ఇతరుల మీద దాడి చేసే కార్యక్రమాన్ని కాని, ఇతరులనుండి వ్యతిరేకత తెచ్చుకునే పద్ధతులు కాని అవలంబించడం ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క ప్రయోజనాలకు మేలు చేయదనే విషయాన్ని మాత్రమే చెప్పుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాల కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కుల కోసం ముందుండి, అగ్రభాగాన ఉండి పోరాటం చేసే దానికి, ఆ పోరాటం చేసే సందర్భంలో ప్రభుత్వం కూడా ముందుకు వస్తే వారితో సహకరించడానికి మాకేమి అభ్యంతరం లేదు.

కాని జరుగుతున్న క్రమంలో ఒక్క విషయాన్ని నేను మనవి చేస్తాను. విజయవాడ–గుంటూరు మధ్యలో మీటింగ్ పెట్టి మంత్రులంతా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి గారు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌డిఏలో ఉన్నటువంటి ముఖ్యమంత్రులంతా వచ్చారు. బిజెపి అగ్రనాయకులు కూడా కొంతమంది వచ్చారు. చాలా మంచిగా చేశారు. టి.వీలలో చూశాం. అధ్యక్షా, ఎం.ఎల్.ఏలకు, ఎం.ఎల్.సీలకు ఆహ్వాన పత్రికలు పంపాల్సిన అవసరం లేదా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలందరమూ ఆరోజు గుంటూరు వచ్చాం. ఆ ఫంక్షన్‌కు హాజరు కావాలని వచ్చాం. డి.ఆర్.ఓ గారిని, కలెక్టర్ గారిని అడిగితే మీకు ప్రవేశం లేదని చెప్పారు. అప్పుడు మేము తలవంచుకొని ఇంటికి తిరిగి వచ్చాం. ఇది వాస్తవం.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు నేను మాట్లాడిన దానిలో కొన్ని పదాలను తొలగించాలని కోరారు. చాలా సంతోషం. కాని, దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? సాటి ఎం.ఎల్.ఏలు., ఎం.ఎల్.సీలను కనీసం.. మమ్ములను పిలవమని, మర్యాదలు చేయమని కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం అక్కడ పబ్లిక్‌లో చేస్తున్నాం. మీరు కూడా దానిని చూడమని కనీసం ఒక ఆహ్వాన పత్రికను కూడా ఇవ్వలేదంటే దానిని నిర్లక్ష్యమంటారా, అహంభావమంటారా?

(అంతరాయం)

నేను మనవి చేసేదేమిటంటే.. మాకు ఆ అర్హత లేదా లేక నిర్లక్ష్యమా లేక పొరపాటా? ఒక్క ఉదాహరణగానే నేను మనవి చేశాను. గౌరవ ప్రదంగా ఉండే అంశాలను మాట్లాడుకుని మమ్ములను మేము తక్కువ చేసుకునే దానికి ఇష్టం లేక మేము మాట్లాడుతున్నాం కాని ఇటువంటి విషయాలను చెప్పాలంటే అనేక ఉదంతాలను చెప్పవచ్చు.

అధ్యక్షా, రెండు రూపాయలకు సుజల స్రవంతి పథకం క్రింద ప్రైవేటు రంగంలో కార్పొరేట్ ...

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, మా కొలీగ్స్‌కు, నాకు కూడా ఇన్విటేషన్స్ రాలేదు. దీనిపై మీ ఇష్టం వచ్చిన మాట చెప్పండి. దీనిపై మీ ఒపినియన్ చెప్పండి. మాకు అభ్యంతరం లేదు. గతంలో మంత్రుల ఎవరైనా ప్రమాణ స్వీకారం చేస్తుంటే ఇన్విటేషన్లు వచ్చేవి. ఇప్పుడు రాలేదు. దీనికి కారణం ఏమిటి అనేది ఛైర్ నుండి ఒక్క మాట చెప్పండి చాలు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది ప్రభుత్వానికి, పార్టీకి line of demarcation. చాలా క్లియర్‌గా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం జరుగుతోంది. It is not a party affair. ఆయన ఇంటి విషయం కాదు ఇది. ఈరోజు రాజధాని విషయంలో కూడా అదే అప్రోచ్ పెడుతున్నారు. పార్టీ ఆఫీసు కాదు డిసైడ్ చేసేది. సొంత ఇల్లు కాదు డిసైడ్ చేసేది. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కావాలసిన రాజధానిని డిసైడ్ చేసేది. There is a method of doing it. Is it an official or private function? చెప్పమనండి. Is it official? If it is not official how the Chief Secretary has attended it?

1.35pm

The line of distinction ను క్లియర్‌గా పెట్టండి. దానిని తుడిచివేసే ప్రయత్నం చేయకండి. ప్రైవేట్ అఫైర్స్ ప్రైవేట్ అఫైర్స్‌లాగానే ఉండాలి, పబ్లిక్ అఫైర్స్ విషయానికి వస్తే పబ్లిక్ ఎఫైర్స్‌లాగానే ఉండాలి. We are all servants of the people. కాబట్టి మాకు ఇచ్చే గుర్తింపు మాకు ఉండాలి.

శ్రీ ఎన్. చినరాజప్ప : అధ్యక్షా, మొన్న జరిగిన ముఖ్యమంత్రిగారి ప్రమాణస్వీకారం ప్రభుత్వ పరంగానే జరిగింది. ప్రైవేటు కార్యక్రమం కాదు. శాసనపరిషత్తు సభ్యులకు తప్పకుండా ఇన్విటేషన్ రావాలి. గౌరవ సభ్యులకు ఇన్విటేషన్ రాకపోవడంపై మా తరఫున క్షమాపణ చెబుతున్నాము. రెండవ విషయం ఏమిటంటే – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని నిర్ణయించేశారని పదే పదే గౌరవ సభ్యులు చెబుతున్నారు. టి.వి.లలో, వార్తాపత్రికలలో వచ్చి ఉండచ్చు కానీ, ఇంకా ఏ ప్రాంతంలో రాజధాని ఉంటుందనేది నిర్ణయం కాలేదు. దానిని గమనించవలసిందిగా గౌరవ సభ్యులను తమద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఎందుకు dispute చేయలేదు? క్యాబినెట్ మీటింగ్‌కు ముందు ఆ అంశం వచ్చింది ఆ తరువాత కూడా వచ్చింది. ఫలానాచోట రాజధాని అని పేపర్లలో వచ్చింది. ప్రభుత్వ పరంగా దానిపై ఎందుకు disclaimer ఇవ్వలేదు?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : గౌరవ ముఖ్యమంత్రి ఆ ప్రాంతంలో ప్రమాణస్వీకారం చేశారు కాబట్టి ఆ విధంగా అన్నారేమో గానీ పేపర్లలో వచ్చిన ప్రతి అంశంపై ముఖ్యమంత్రిగారు స్పందించరు కదా! గౌరవ సభ్యులు కూడా ఈ విధంగా మాట్లాడితే ఎలా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఎన్నికల హామీలను నిబద్ధతతో నిర్వహించే క్రమంలో భాగంగా ఒక ప్రమాదకరమైనటువంటి ప్రాసెస్‌ని గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రవేశపెట్టడాన్ని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. "ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం క్రింద ప్రైవేటు రంగంలో

కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా రెండు రూపాయలకు 20 లీటర్ల మినరల్ నీటిని అందించడం" అనే అంశం మొత్తం త్రాగునీటి వ్యవస్థను ప్రైవేటీకరణ చేసే క్రమంలో భాగంగా దీనిని పరిగణించాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ప్రజల ప్రాథమిక హక్కు అయిన రక్షిత మంచినీటి సౌకర్యాన్ని ఒక వ్యాపార వస్తువుగా, ఉత్పత్తి, సరఫరా సరుకుగా చూస్తున్నారు. మా స్వంత గ్రామంలో రెండు ప్లాంట్లు ఉన్నాయి. అయిదు రూపాయలకు 12లీటర్ల మంచినీళ్ల క్యాన్ వస్తుంది. వాటిని తీసుకువచ్చి ఇంట్లో ఇవ్వడానికి రూ.5లు లేదా రూ.10లు ఛార్జి చేస్తున్నారు. రెండు క్యాన్లు వేయించుకుంటే రూ.20లు రోజుకు అవుతున్నది. మా గ్రామంలో రెండు కిలోమీటర్ల దగ్గర గుండ్లకమ్మ వాగు ఉన్నది. మా గ్రామానికి ఉత్తరాన రెండు చెరువులు ఉన్నాయి. మేమెప్పుడూ నీళ్లు కొనుక్కోలేదు. మెట్ట ప్రాంతం, వెనకబడిన ప్రాంతం ఉన్నది కానీ, మాకు నల్లాలు, పైపులు లేకపోయినా గ్రామ పంచాయతీ ఆఫీసులో వాటర్ ట్యాంకు కట్టించుకోవడం జరిగింది. గుండ్లకమ్మనుండి నీళ్లు ట్యాప్ ద్వారా రావడం జరిగింది. ఇప్పుడు ఆ నీళ్లు వచ్చినా త్రాగే పరిస్థితులు ఉండడం లేదు. విధిగా డబ్బులు పెట్టి కొనుక్కుని నీళ్లు త్రాగే పరిస్థితి ఏర్పడిపోయింది. కొనుక్కుని నీళ్లు త్రాగే విషయం సామాజిక బాధ్యత అని ఏదైతే చెబుతున్నారో అది అవాస్తవం. అత్యంత కనీస అవసరమైనటువంటి మంచినీళ్లను కూడా కార్పొరేట్ లాభాల గుప్పెట్లో పెట్టే ఈ ప్రయత్నాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. దీనికి ప్రత్యామ్నాయం ఆలోచించాలి. ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని నేను కోరుతున్నాను. ప్రజలకు ఖచ్చితంగా రక్షిత మంచినీటి వసతి కావాల్సిందే. అందుకు కావలసిన పరిస్థితులను అధ్యయనం చేయవలసిందే. కానీ, ఈ వ్యవహారమంతా ప్రైవేటువారికి అప్పజెప్పి చేసి వారి ద్వారా వ్యాపారం చేసే వ్యవస్థగా పరిణామం చెందడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ వయసు 58 సంవత్సరాలనుండి 60 సంవత్సరాలకు పెంచుతున్నామని ప్రకటించారు. ఏ ఎన్.జి.వో. సంఘం ఈ విధంగా చేయమని కోరారు? ఏ కార్మికులు వచ్చి అడిగారు? ఒక ఉద్యోగిగా, కార్మిక సంఘాల నాయకుడిగా ఉద్యోగుల పదవీవిరమణ పరిమితి 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకూ పెంచడం వల్ల ఆయా ఉద్యోగులకు జరిగే మేలు గురించి నేను అభ్యంతరం చెప్పడం లేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు లేవు. రాజీవ్ యువకిరణాలు అని చెప్పి బోడి గుండు కొట్టారు. ఇప్పుడు మేలు జరుగుతుందని ఆశించినవారికి నిరాశ కలిగించారు. ఇప్పుడున్న ఖాళీలనే నింపడం లేదు. ఇంకో రెండు సంవత్సరాలు ఖాళీ అయ్యే అవకాశమే లేదు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నటువంటి నిరుద్యోగులు ఎవరైతే ఉన్నారో, వయసు దాటిపోయినవారికి అవకాశాలను తగ్గిస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వం వారికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. అధ్యక్షా, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వయోపరిమితిని పెంచుతారా? అంటే 30 సంవత్సరాలనుండి 40 సంవత్సరాలకు చేస్తారా? లేదా అపాయింట్‌మెంట్‌కు రిటైర్‌మెంట్‌కు గ్యాప్ లేకుండా 60 సంవత్సరాలలో ఎప్పుడైనా ఉద్యోగం చేయవచ్చు అని చెబుతారా? అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యువజన పాలసీని తయారు చేస్తున్నారు. ముసలివాళ్లు అయ్యేంతవరకూ కూడా యువజన పాలసీ అంటే ఎలా సార్? బయొలాజికల్ అవసరాల ప్రకారం మనిషి ఉండాలి. 20 ఏళ్లకు పెళ్లి చేసుకోవాలి. లేదా 30వరకూ ఫరవాలేదు. కానీ, 40ఏళ్లకు పెళ్లి చేసుకుంటే ఎలా సార్? 40 ఏళ్లకు పెళ్లి చేసుకుని పిల్లల్ని కంటే సమాజం ఏ విధంగా ఉంటుంది? Life programme ను సైంటిఫిక్‌గా శాస్త్రీయంగా చేయవలసిన అవసరం ఉన్నది.

శ్రీమతి పమిడి శమంతకమణి : గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ గారు యువజన నాయకుడి కింద ఎన్ని సంవత్సరాలు అని అన్నారు. నాకున్న అనుభవం ప్రకారం రాహుల్‌గాంధీగారి వయసు 40పైన ఉన్నది. అయినా, ఆయన యువజన నేత అంటున్నారు. అటువంటప్పుడు ఏజ్ లిమిట్ ఏముంది?

శ్రీ రుద్రరాజు పద్మరాజు : కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సభలో లేనటువంటి వ్యక్తిమీద మాట్లాడడం సబబు కాదు అధ్యక్షా.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు : తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలలో 3వ అంశంలో యువతకు ఉద్యోగ, ఉపాధి ప్రాధాన్యం అని ఉన్నది. ఇంటికో ఉద్యోగం, మ్యాన్యుఫ్యాక్చరింగ్ .....

శ్రీ పాలడుగు వెంకట్రావు : నేషనల్ లీడర్ పేరు తీసుకుని వారికి, 40 సంవత్సరాలు ఉన్నాయి అని ఈ విధంగా మాట్లాడడం కరక్ట్ కాదు. అధ్యక్షా, దానిని మీరు condemn చేయడం లేదు.

MR. CHAIRMAN: I will see that those words are removed from the record. ఇంతకు ముందు కూడా ఇలాంటివే కొన్ని వచ్చాయి. వాటిని కూడా పరిశీలించి రికార్డులనుండి తొలగిస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య : గౌరవ సభ్యులు సభలో wit, humour తీసుకురావడం మంచిదే. It should not be against the National leaders.. దానివల్ల ఔన్నత్యం పెరుగుతుంది అనుకోవడం పొరపాటు. దానిని దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎవరైనా కూడా ఒక మనిషిని కించపరచేవిధంగా మాట్లాడకూడదు. I will go through the record and remove it. సబ్జెక్ట్ మాట్లాడాలి, సారాంశం బయటకు రావాలి అంతేకానీ, ఒకమనిషిని వెక్కిరించి కించపరిస్తే ఏం లాభం? మనం కిందకి వెడతాము.

1.45 PM

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఎన్నికల మేనిఫెస్టోలో వారు మొత్తం 12 పాయింట్లను ఇవ్వడం జరిగింది. పాయింట్ నెం.3 లో ఏమున్నదంటే, యువతకు ఉద్యోగ ప్రాధాన్యం, ఇంటికో ఉద్యోగం. కానీ, దానిని గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఇంటికో ఉద్యోగం పోయి ఇప్పుడు ఊరికొక ఉద్యోగం కూడా వచ్చే పరిస్థితి లేదు. అంతేగాక, మాన్యుఫాక్చరింగ్ సర్వీసెస్, ఐ.టి. రంగాలకు ప్రోత్సాహం. తెలంగాణ ప్రాంతం చుట్టూ ఐ.టి.ఐ.ఆర్. వచ్చింది. దాదాపు 2 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉంది. అక్కడి ప్రభుత్వం ఒక కమిటీని నియమించి దీనిని భవిష్యత్తులో సాధించుకోబోతోంది. దానికోసం కేంద్రం ద్వారా వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. చాలా సంతోషం. మనం ఏమిచేస్తున్నాము? ఈ పాయింట్ నెం.3 లో ఉన్న యువతకు ఇంటికో ఉద్యోగం, ఐ.టి. రంగానికి ప్రోత్సాహం గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక్క ముక్కకూడా ఎక్కడా చెప్పలేదు.

ఉద్యోగుల పదవీ విరమణ 60 సంవత్సరాలకు పెంచడమనేది ఆహ్వానించదగినదే అయినప్పటికీ, రెండు సంవత్సరాలు అదనంగా ఉద్యోగాలు చేసుకునేవారికి అది సంతోషకరమైన

వార్తేగానీ భవిష్యత్తులో ఉద్యోగాలు రాబోతున్నాయి, వస్తాయి అని ఎదురు చూసేవారికి మాత్రం సంతోషం కాదు. "ప్రస్తుతం రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, రాబోయే రెండు సంవత్సరాలలో మరో రెండు లక్షలమంది పదవీ విరమణ పొందుతారు, తద్వారా నాలుగైదు లక్షల వేకెన్సీలు వస్తాయి, నూతనంగా కొన్ని పోస్టులను క్రియేట్ చేసి ఇంటికి ఒక ఉద్యోగం అనేది సాధ్యమవుతుందని" అంచనా వేసుకుని ప్రజలుంటే పూర్తిగా వారి ఆశలపై నీళ్లు చల్లిన పరిస్థితి ఏర్పడింది.

మోసం అనేది ఎక్కడ ఉందనేది తమరి దృష్టికి నేను ఈ సందర్భంగా తీసుకువస్తున్నాను. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో, హామీ నెం.9 లో రెండు రూపాయలకు మినరల్ వాటర్ క్యాన్ అని చెప్పారు. కార్పోరేట్ ద్వారా నీటి సరఫరా అనే ముచ్చట గానీ శబ్దం గానీ ఆ మానిఫెస్టోలో లేదు. కానీ, గవర్నర్‌గారి ప్రసంగంలో కార్పోరేట్ సెక్టార్ వాణిజ్యం ద్వారా నీటిని అమ్ముతామని చెబుతున్నారు. నీటిని రూ. 2 లకు అమ్మడం, ప్రభుత్వ ఏజెన్సీలను పెట్టడం, పంచాయితీ వ్యవస్థను సానుకూలంగా చేయడం వేరు.

శ్రీ ఎన్.చినరాజప్ప: అధ్యక్షా, కార్పోరేట్ రంగం సహకారంతో ప్రభుత్వం పేదలకు నీటిని అందించాలనే ఆలోచనే కానీ కార్పోరేట్ వ్యవస్థకు అప్పజెప్పాలని కాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, సామాజిక బాధ్యత అని కొంతశాతం మేర లాభాల్లో కేటాయించాలని చెప్పిన దానిపై అక్కడ భాగస్వామ్యం అనే మాట రావడానికి అవకాశం లేదు. ఒకసారి కార్పోరేట్ సెక్టార్‌తో భాగస్వామ్యం అనే మాట వచ్చిందంటే, ఇక మన చరిత్ర అయిపోయినట్టే. కార్పొరేట్ యాజమాన్యమే పెత్తనం చెలాయిస్తుంది. దానిలో ప్రభుత్వం యొక్క బాధ్యత ఉండదు. ఇది ఎంతో కీలకమైనటువంటి అంశం. గాలి తరువాత అత్యంత ప్రాధాన్యమైన మంచినీటి విషయంలో ఎంతో క్యాజువల్‌గా కార్పొరేట్ సెక్టార్ యొక్క భాగస్వామ్యంతో, కార్పొరేట్ యొక్క నిధులతో అనేటువంటిది ఏదైతే ఉన్నదో ఇది ప్రమాద సంకేతమని చెప్పి తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇపుడిపుడే ప్రభుత్వం యొక్క మొదటి అడుగులు పడుతున్నటువంటి సందర్భంలో తప్పటడుగులు సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయాలని తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అత్యంత ప్రాధాన్యతను ఇవ్వవలసిన విద్యకు సంబంధించిన అంశాన్ని చాలా తేలికగా ఒక పేరాకు కుదించేసి అంతా చల్‌తీకా నామ్ గాడీ అన్నట్లుగా నడిపిస్తున్నారు. అందరికీ విద్య అని విద్యా హక్కు చట్టం ఉంది. ఆ విద్యా హక్కు చట్టం ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. మా గ్రామంలో మా ఇంటి ప్రక్కకు ఒక ప్రైవేటు పాఠశాల ఉంది. ఒక వితంతువు మనవరాళ్లు తల్లిదండ్రులు చనిపోయి, ఆమె వద్ద ఉంటే, ఆ వితంతువు ఇంటి ప్రక్కనున్నటువంటి ప్రైవేటు పాఠశాలకు వెళ్లి విద్యా హక్కు చట్టం క్రింద ఆయొక్క పిల్లలకి పాఠశాలలో సీటు ఇవ్వమని అక్కడున్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోరినప్పుడు ఆ ప్రయివేటు పాఠశాల యాజమాన్యం అడ్మిషన్లు ఇవ్వడానికి నిరాకరించారు.

విద్యకు సంబంధించిన అంశంలో విద్యా హక్కు చట్టాన్ని ఏ విధంగా అమలు చేస్తామనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. పదవ తరగతికి నూతన సిలబస్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

పదవ తరగతి సాంఘిక శాస్త్రానికి సంబంధించిన విషయంలో అన్నీ తప్పులతడకలే ఉన్నాయి. వాస్తవానికి స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారి గురించి, తెలుగుదేశం పార్టీ గురించి కూడా అందులో తప్పులే ఉన్నాయి. వారు ఇచ్చేటటువంటి పాఠ్యపుస్తకంలో, వారి ప్రభుత్వం మీద వారి నాయకుడి మీద ఇచ్చినటువంటి విషయాలను కూడా సరిచేసుకోకుండా జనంలోకి వదిలిపెడుతున్నారు. అందులో ఇంకా అనేక తప్పులున్నాయి. నేను ఆ పుస్తకాన్ని పూర్తిగా చదవలేదు. సి.బి.ఎస్.ఈ సిలబస్, రాష్ట్ర సిలబస్, ఆంగ్లమాధ్యమం, అవసరాలకు అనుగుణంగా మార్చేటువంటి క్రమం, ప్రభుత్వ పాఠశాలల లాంటివి చాలా ముఖ్యమైనవి, భవిష్యత్తుకు పునాది అయినటువంటి విద్యావ్యవస్థ మీద జరగవలసినటువంటి కసరత్తు సరిగా జరగడం లేదు. సభలోనే ఉపాధ్యాయ నియోజకవర్గ మిత్రులు, గ్రాడ్యుయేట్ నియోజకవర్గ మిత్రులున్నారు. అసలు ఇబ్బంది ఎక్కడ వస్తుందంటే, విద్యను అందరికీ అందజేయాల్సిన అవసరమున్నప్పటికీ, విద్యారంగం ద్వారా వేలు, లక్షలు, కోట్ల రూపాయలు ఇబ్బడి ముబ్బడిగా సంపాదించిన వారి చేతుల్లోకి విద్యావ్యవస్థ పాలనా పగ్గాలు క్రమేపి కొద్ది, కొద్దిగా చేరుతున్నటువంటి క్రమం ఏదైతే ఉన్నదో, it is posing a serious threat to the society. దీనిని భవిష్యత్ తరాలకు జరుగుతున్నటువంటి అన్యాయమైన విషయంగా నేను భావిస్తున్నాను.

అంగన్‌వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలకి, పాలిచ్చే మహిళలకి ఐ.ఎమ్.ఆర్., ఎమ్.ఎమ్.ఆర్.లను తగ్గించేందుకు మేము ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు. అంగన్‌వాడీ టీచర్లు చిన్న విషయాల గురించి సమ్మె చేస్తే, పట్టించుకున్న నాథుడే లేరు. వారి విషయంలో గర్భిణీ స్త్రీలకి, పాలిచ్చే మహిళలకి అన్యాయం జరుగుతుంది, పోషకాహారాలు దొరకడం లేదు, వారిని పట్టించుకోవాలని నేను స్వయంగా గవర్నరు గారిని కలిశాను. "No question of interference" అని చాలా తీవ్రంగా అన్నారు. మన ఆంధ్ర రాష్ట్రంలో అంగన్‌వాడి వర్కర్స్ మరియు టీచర్స్ సుమారు లక్షా ఇరవై వేల మంది ఉన్నారు. ఈ లక్షా ఇరవై వేల మందికి సంబంధించి విధులు, విధానాలు ఏవైతే ఉన్నాయో ఆ విధానాల్లో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా, కనీసం క్లాస్-4 ఉద్యోగులుగా కూడా గుర్తించేందుకు కావలసినటువంటి ఒక ప్రణాళికను ముందుకు తీసుకుపోయేందుకు సంబంధించి గవర్నరు గారి ప్రసంగంలో లేకపోవడం తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఐ.ఎమ్.ఆర్.ని, ఎం.ఎం.ఆర్.ని కంట్రోల్ చేయడం, పేద గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు ఇవ్వడం, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడం, ఆటపాటలను నేర్పించే మౌలిక వసతులను కల్పించాలని తమరిద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంగన్‌వాడీ టీచర్లంతా తెలుగుదేశం పార్టీమీద ఎంతో ఆశ పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని ఎంతో కక్షతో ఓడించారు. కానీ ఇది చూసిన తరవాత ఈకక్ష వారివైపు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, దీని నుండి బయటపడేందుకు ప్రభుత్వం కృషి చేయాలని నేను తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

విశాఖపట్నంలో వక్ఫ్‌బోర్డు ఆస్తులను కబ్జా చేయడం కూడా జరిగింది. దానికోసం గౌరవ సభ్యులు శ్రీ మహ్మద్ జానీగారు కూడా ఎంతో పోరాటం చేశారు. వాటికి సంబంధించి ఆ భూములను వెనుకకు తీసుకుంటామనే విషయం కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో లేదు. ల్యాండ్‌ను సర్వే చేస్తామని చెప్పారు. మనకు ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉంది. అసలు భూమి ఎంత ఉంది? భూమి కమతాలు ఎన్ని ఉన్నాయి? ప్రభుత్వ భూమి ఎంత ఉంది? అటవీ భూములు ఏమి ఉన్నాయి? కౌలు భూములు ఎన్ని ఉన్నాయనేది మొత్తం తీసి ల్యాండ్ రికార్డ్సుని అంతా సెట్‌రైట్ చేసేటువంటి బాధ్యత చూడకుండా దళితులకి, గిరిజనులకి రెండు ఎకరాలు,

మూడెకరాల భూమిని వారు ఎక్కడనుండి ఇస్తారు? ఎవరికైతే దున్నే వాడికి భూమి లేదో, ఆ దున్నే వాడికి భూమిని ఎలా ఐడెంటిఫై చేస్తారు? ఏ మండలానికి వెళ్లినా అన్నీ భూవివాదాలే. మండల రెవెన్యూ అధికారి వద్ద ఒక రికార్డు ఉంటే, రెవెన్యూ డివిజనల్ అధికారి వద్ద మరొక రికార్డు ఉంటుంది. పట్టాలు మరొకరి చేతుల్లో ఉంటాయి. అనేక భూములు వివాదాల్లో ఉన్నాయి. ఈ రకమైనటువంటి అయోమయంతో స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలకు పైగా అయినప్పటికీ పేదల నోట్లో మట్టి కొట్టేటటువంటి కార్యక్రమం జరుగుతోంది.

మ.1.55

ఎన్నో పోరాటాలకు, త్యాగాలకు, ఎన్నో కాల్పులకు, మరణాలకు కారణ భూతమైన ఈ భూమి సమస్య పరిష్కారం కాకుండా అభివృద్ధి అనే మాట అనేటువంటిది ఆకాశంలో ముంతలాంటిది అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. భూమికి సంబంధించి ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని మనవి చేస్తూ, చివరగా ఒక్క విషయాన్ని మనవి చేస్తున్నాను. అసంఘటిత రంగం గురించి, దాని కాంట్రిబ్యూషన్ గురించి వస్తూత్పత్తి రంగంలో కానీ, సర్వీసు రంగంలో కానీ జిడిపిలో 40 శాతం వాటా ఉందని, అనేక మంది కార్మికులు పని చేస్తున్నారని, దానికి ప్రాధాన్యత ఉందని గవర్నరు నివేదికలో పొందుపరిచారు. సంతోషం అధ్యక్షా, కానీ, మన ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు సంబంధించిన అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న వస్తూత్పత్తిలో పాల్గొంటునట్టి, సామర్థ్యం కలిగినటువంటి యువకుల సంఖ్య 2001 జనాభా లెక్కల ప్రకారం ఒక కోటి మంది ఉన్నారు. ప్రస్తుతం దాదాపు 14 సంవత్సరాలు పూర్తయింది కాబట్టి ఆ సంఖ్య కోటిన్నర అయి ఉండవచ్చు. 13 జిల్లాలో అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న ఇంతమంది యువకుల పరిస్థితి ఏమిటి? తెలంగాణ ప్రభుత్వం ఆటో లైసెన్సులు రద్దు చేశారు, రిజిస్ట్రేషన్ ఫీజులు రద్దు చేశారు, రెన్యువల్స్ రద్దు చేశారు. అందుకు మొత్తం గంపగుత్తగా ఏడున్నర లక్షల తెలంగాణ ఓట్లు టీఆర్ఎస్ తెచ్చుకున్నది. మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారితో పోటీ పడి రవాణా రంగంలోని అసంఘటిత రంగంలోని వారికి ఏమి చేస్తారు అని ఇక్కడ ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అత్యంత దురదృష్టకరమైన విషయం ఏమిటంటేం..

మిస్టర్ చైర్మన్ : ముగించండి.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : ముగిస్తాను అధ్యక్షా, ఇది నా సొంత గొడవ. మొత్తం 26 పేజిల నివేదికలో ఎక్కడ కార్మికుడని, కర్షకుడు, శ్రమజీవి అని మాటే కనపడలేదు. ఇటు ఆంగ్లములోనూ, అటు తెలుగులోనూ కనిపించలేదు. వర్కర్ అనే మాట కానీ, కార్మికుడు, వర్కింగ్ క్లాస్ అనే మాట కానీ, లేకపోతే ప్రభుత్వ రంగానికి సంబంధించి, ఉపాధి కల్పనకు సంబంధించి కానీ, కార్మికుడికి సంబంధించి ఏ శబ్దమూ లేకుండా మంత్రి మండలి తయారు చేసిన గవర్నరు గారి నివేదికను ఏమనుకోవాలి? ఈ కార్మిక వర్గం మీకు ఓట్లు వేయలేదా? ఈ కార్మిక వర్గం మీకు ఓట్లేస్తే మీరు అధికారంలోకి రాలేదా? ఈ కార్మిక వర్గం సహకారం మీకు అవసరం లేదా? కనీసం మర్యాద కోసమైనా గవర్నరు గారి ద్వారా పలక రించాల్సిన అవసరం లేదా? 41 శాతం వాటా కలిగిన అసంఘటిత రంగాన్ని చంకనెత్తుకొని కార్పొరేట్ రంగానికి అప్పగిస్తారా? వీళ్లకి మాత్రం కనీసం ఎంగిలి మెతుకులు కూడా విదిల్చడానికి సిద్ధపడరా? కనీసం ప్రసంగంలోనైనా వారికేమైనా చేస్తామని చెప్పడానికి నోరు రాలేదా? ఇది పాలక వర్గాల యొక్క స్వభావానికి ప్రతీకగా ఉంది. కనుక ఈ గవర్నరు గారి ప్రసంగాన్ని నేను ఏ మాత్రం ఆమోదించలేకపోతున్నాను, బలపరచ లేకపోతున్నాను.

దురదృష్టం ఏమిటంటే, పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి, ప్రజల యొక్క బాధలను తెలుసుకొని వారికి న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం మొట్టమొదటి సమావేశంలోనే ఈ రకమైన అన్య వర్గ ధోరణితో, కార్మిక వర్గ వ్యతిరేకతతో, కార్పొరేట్ అనుకూల శక్తులతో కలిసి పెట్టడం .. చివరగా ఒక విషయం మనవి చేస్తాను. బిజేపి అధ్యక్షత వహిస్తే విజయవాడలో వీరు సమావేశాలు జరిపారు. మమ్మల్ని పిలవలేదనే విషయం పక్కన పెడితే, మీరు పులితోక పట్టుకొని ప్రయాణిస్తున్నారు, ఈ పులి మిమ్మల్ని మింగటం ఖాయం. పులి మీద స్వారీ చేస్తున్నారు, పులి మీద నుంచి మీరు దిగలేరు, అది మిమ్మల్ని దించలేదు.  కాబట్టి చాలా ప్రమాదకరమైన సంకేతాలు, అనుభవాలు కూడా ఉన్నాయి. చంద్రబాబునాయుడు గారు వీటన్నిటినీ అనుభవించిన వ్యక్తే. కానీ ఒక సారి అనుభవాలు ఆచరణలోకి తీసుకు రావడంలో ఒక్కోసారి పొరపాట్లు జరుగుతాయి. నన్నపనేని రాజకుమారి గారు ఒక పాట పాడారు, యుగాలు గడచిపోయాయని, యుగాలే కాదు భవిష్యత్తే అంధకారమైపోతుందని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, ఎక్కువగా అడ్డంకులు పెట్టకుండా విన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న విషయం, గౌరవనీయులు శ్రీ చంద్ర శేఖర రావు గారు మాట్లాడుతూ, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ వివాదం గురించి మాట్లాడుతూ,  పిపిఏల గురించి మాట్లాడారు.  ఈ ప్రభుత్వం ఈఆర్సి అనుమతి లేని పిపి ఏలను మాత్రమే రద్దుచేయడానికి ప్రతిపాదించింది.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : ఏ ఒక్కదానికి అనుమతి లేదు, సార్ దీనిపై చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను. 2002 సంవత్సరం, ఆ తరువాత 2008 సంవత్సరమూ గడిచిపోయింది, ఆ తరువాత ఈఆర్సి ఏ ఒక్క పిపిఏకీ అనుమతి రాలేదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఇదేమిటండీ, ఏ సభలో ఉండి మాట్లాడుతున్నారు మీరు? ఈ రాష్ట్రం యొక్క ఇంట్రస్ట్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే ఎలా? మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి, ఇది మంచి సాంప్రదాయం కాదు.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : మీరు చర్చిద్దామంటే మేము సిద్ధంగా ఉన్నాం. డా. ఎం. గేయానంద్ మాట్లాడుతూ, చంద్రశేఖర్ గారు ఒక విషయం లేవనెత్తారు 2002 సంవత్సరం నుంచి ఏ ఒక్క పిపిఏకీ ఈఆర్సి నుంచి అనుమతి రాలేదని అంటున్నారు, దానికి సమాధానం చెప్పండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అది అవాస్తవం, ఈఆర్సి అనుమతి లేని పిపిఏకి శాంక్టిటీ ఉండదు, కనుక వాటిని రద్దు చేస్తున్నాం, వాటిని రద్దు చేయడం వల్ల  మన రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుంది. మన రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరేప్పుడు వీరెందుకు వ్యతిరేకంగా మాట్లాడాలి?

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : బాగుపడడంలేదు, నష్టపోతున్నారు.  మీ వైఖరితోడి జరిగే నష్టం..

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : నష్టపోరు తప్పకుండా లాభపడతారు. రాష్ట్ర ప్రయోజనాలుకు భంగపరచొద్దండి, అటువంటి వాటిని దయచేసి ఉపసంహరించుకోండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్ దానిపై ఒకరోజు చర్చను చేపట్టండి, ఈ విషయమై వివిధ రకాల అభిప్రాయాలున్నాయి. ఈ రోజు మీడియాలో ఒక ఆర్థిక నిపుణుడు దానిపై ఒక సంపుటిని వ్రాసారు, దీని వల్ల దీర్ఘ కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు లాభం చేకూరుస్తుంది వ్రాశారు.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow the 24th June, 2014 at 10.00 a.m.

(The House, then adjourned at 2.03 p.m. to meet again at 10.00 a.m. on Tuesday, the 24th June, 2014).

* * *